సంచలన వార్తా పత్రిక

లీడర్

SANCHALANA VAARTHA PATRIKA LEADER

Read / Share / Follow

www.leaderepaper.com

www.facebook.com /leaderramanamurthy/

మంగళవారం • 13 ఫిబ్రవరి 2018 । సంపుటి : 20 సంచిక : 197 । ఎడిటర్ : వి.వి.రమణమూర్తి । 8 పేజీలు । వెల : రూ. 2.00

Published from Visakhapatnam, Rajahmundry and Hyderabad

రోడ్డెక్కిన ఉపాధ్యాయులు



3లో

నిబంధనలతో అధికారులకు
కాసులపంట



- రూల్స్ సాకుతో డబ్బులు గుంజుతున్న జీవీఎంసీ
- చెయ్యి తడిపితే అడ్డగోలు అనుమతులు
- నిద్రలో నిఘా విభాగం
- చోద్యం చూస్తున్న ఉన్నతాధికారులు

విశాఖపట్నం, న్యూస్‌లీడర్ :

భవంతుల నిర్మాణానికి గల నిబంధనలు అధికారుల పాలిట వరంగా మారాయి. నిబంధనల అమలుపేరుతో అవినీతి అధికారులు నిర్మాణదారుల నుంచి గణనీయంగా లంచాలు గుంజుతున్నారు. శరవేగంగా అభివృద్ధి చెందుతున్న విశాఖ నగరంలో అపార్ట్‌మెంట్లు వేల సంఖ్యలో పుట్టుకొస్తున్నాయి. ఎటు చూసినా బహుళ అంతస్తుల భవనాలే దర్శనమిస్తున్నాయి. చిన్న బిల్డర్లు మొదలుకొని భారీ ప్రాజెక్టులు చేపట్టే బడా బిల్డర్లు వ్యాపారం చేస్తూ లాభాలను ఆర్జిస్తున్నారు. ప్రతి నిర్మాణానికి విశాఖ మహానగరపాలక సంస్థ (జీవీఎంసీ), తదితర ప్రభుత్వ విభాగాల నుంచి అనుమతులు పొందవలసి ఉంటుంది.

జీవీఎంసీదే పెద్ద చెయ్యి

భవన నిర్మాణానికి సంబంధించి జీవీఎంసీ అమలు చేస్తున్న నిబంధనల తీరు చూస్తే అసలు నిబంధనలు ఉన్నది అక్రమాలను అరికట్టడానికా లేక అధికారులు సొమ్ము చేసుకోవడానికా అనేది అర్థం కావడం లేదు. స్థలం సేకరించిన దగ్గరి నుంచి అడుగడుగునా జీవీఎంసీకి చెందిన వివిధ విభాగాల అధికారులతో పని ఉంటుంది. ఎల్ ఆర్ ఎస్, ప్లాన్ అప్రోవల్, ఆక్యుపెన్సీ సర్టిఫికెట్, మొదలైనవి జీవీఎంసీ నుంచి పొందడంలో పెద్ద ఎత్తున డబ్బు చేతులు మారుతూ ఉంటుంది. అనుమతులు పొందడానికి బిల్డర్లు పెద్ద మొత్తాలను అధికారులకు సమర్పించుకోవాలి. లేకపోతే అనుమతులు రావనేది బహిరంగ రహస్యం. బిల్డర్లు కూడా వీటికి అలవాటు పడ్డారని చెప్పక తప్పదు. బిల్డింగ్‌లో ఉన్న ఫ్లాట్ల సంఖ్య, నిర్మాణ ప్రాంతాన్ని బట్టి ధరల పట్టిక ఉంటుంది. అడిగినంత ఇవ్వకపోతే ఫైల్ కదలదు. ఇక బిల్డర్లు పనులు మానుకొని జీవీఎంసీ కార్యాలయాల చుట్టూ తిరగడంతోనే సరిపోతుంది. అనుభవం మీద ఇవన్నీ తెలుసుకున్న బిల్డర్లు ప్రతి పనికీ సంబంధిత అధికారులతో ఓ రేటు మాట్లాడుకొని ఆ మొత్తాన్ని చెల్లించి పనులు పూర్తయ్యేలా

మిగతా 2లో ▶


దమ్ముంటే చర్చకు రండి

- టీడీపీకి బీజేపీ సవాల్
- ముష్టి, బిక్షం వంటి పదాలను కట్టిపెడితే మంచిదని వ్యాఖ్య

విజయవాడ : టీడీపీ నేతలకు దమ్ముంటే ఏపీకి కేంద్రం చేసిన సాయం, విడుదల చేసిన నిధులపై బహిరంగ చర్చకు రావాలని బీజేపీ రాష్ట్ర ప్రధాన కార్యదర్శి జమ్ముల శ్యామ్ కిషోర్, బీజేపీ ఏపీ అధికార ప్రతినిధి శ్రీనివాస్ రాజు సవాలు విసిరారు. ఆంధ్రప్రదేశ్‌కి కేంద్రం ఏమిచ్చిందనే దానిపై బీజేపీ ఎంపీ కంభంపాటి హరిబాబు వాస్తవాలు వెల్లడించారన్నారు. అయినా టీడీపీ నేతలు రాద్ధాంతం చేస్తున్నారని మండిపడ్డారు. పోలవరం ప్రాజెక్టును సీఎం చంద్రబాబు నాయుడు కోరిక మేరకే కేంద్రం రాష్ట్రానికి అప్పగించిందని తెలిపారు. అడ్డగోలుగా రాష్ట్రాన్ని కాంగ్రెస్ పార్టీ

మిగతా 2లో ▶

ఉగ్ర తూటాలకు
జవాను బలి



ప్రాణాలు పణంగా పెట్టి కుటుంబాన్ని రక్షించుకున్నాడు

శ్రీనగర్‌లో సీఆర్పీఎఫ్ శిబిరంపై దాడికి యత్నం



జమ్ము : చేతుల్లో ఆయుధం లేకపోయినా ఏమాత్రం వెనుకడుగు వేయలేదు. ఉగ్రవాదులు బుల్లెట్ల వర్షం కురిపిస్తున్నా కొంచెం కూడా భయపడకుండా వారికి ఎదురెళ్లాడు. గుండెల్లో తూటాలు దిగుతున్నా తన ప్రాణాలకు లెక్కచేయకుండా కుటుంబసభ్యుల ప్రాణాలు కాపాడి చివరికి తాను ప్రాణాలు కోల్పోయాడు. ఆయనే సుంజ్వాన్ ఉగ్రదాడిలో అమరులైన సుబేదార్ మదన్ లాల్. జమ్ముకశ్మీర్‌లోని సుంజ్వాన్ ప్రాంతంలో ఆర్మీ శిబిరం, సైనికుల క్వార్టర్స్‌పై శనివారం జైషే మహ్మద్ ఉగ్రవాదులు దాడికి పాల్పడిన సంగతి తెలిసిందే. ఉగ్రవాదుల ఏరివేతకు ఇంకా ఆపరేషన్ కొనసాగుతూనే ఉంది. ఈ దాడిలో అయిదుగురు సైనికులు, ఓ సైనికుడి తండ్రి ప్రాణాలు కోల్పోగా.. నలుగురు ఉగ్రవాదులు హతమయ్యారు. సుమారు 11 మంది గాయాలపాలయ్యారు. 50ఏళ్ల సుబేదార్ మదన్ లాల్ సుంజ్వాన్ ఆర్మీ శిబిరంలోని జూనియర్ కమిషన్డ్ ఆఫీసర్‌గా పనిచేస్తున్నారు. ఆయన క్వార్టర్స్ వద్ద ఉగ్రవాదులు కాల్పులకు తెగబడ్డారు. ఆ సమయంలో మదన్ లాల్ వద్ద ఆయుధం లేదు. అయినప్పటికీ ఉగ్రవాదులను తన నివాస ప్రాంతంలోకి ప్రవేశించకుండా అడ్డుకుని కుటుంబసభ్యులను వెనుక ద్వారం గుండా బయటకు పంపించారు. ముష్కరులు ఆయనపై కాల్పులు జరుపుతున్నా ఏమాత్రం తలొగ్గకుండా తన కుటుంబసభ్యులందరినీ కాపాడారు. కానీ దురదృష్టవశాత్తు ఆయన ప్రాణాలొదిలారు. మదన్ లాల్ 20ఏళ్ల కుమార్తె

మిగతా 2లో ▶

ఆ మూడింటికీ
ఆధార్ అక్కర్లేదు

యూఐడీఏఐ స్పష్టీకరణ

AADHAAR UIDAI

ప్రత్యేక ప్రతినిధి :

ఆధార్ లేకపోతే ఇటీవల కనీస సౌకర్యాలు కూడా అందడం లేదు. దీంతో ప్రజలు నానా ఇబ్బందులు ఎదుర్కొంటున్నారు. కొంతమంది రేషన్ రాక, ఆకలి తట్టుకోలేక మృత్యువు బారిన కూడా పడుతున్నారు. అయితే ఆధార్ లేకపోయినా కనీస సేవలు కచ్చితంగా ఇవ్వాల్సిందేనని యూఐ డీఏఐ ఆదేశాలు జారీచేసింది. ఆరోగ్య సేవలు, స్కూల్ అడ్మిషన్లు, తక్కువ ధరలకు రేషన్ ఈ మూడు సర్వీసులను ఆధార్ లేకున్నా తప్పక ఇవ్వాల్సిం దేనని పేర్కొంది. ఆధార్ నెంబర్ లేదని, కనీస సేవలు తిరస్కరించవద్దని అధికారిక ప్రకటన విడుదల చేసింది. కొన్ని ప్రభుత్వ ఏజెన్సీలు ఆధార్ లేకపోవడంతో, లబ్ధిదారులకు సామాజిక సర్వీసులు అందించడం లేదు. అయితే నిజమైన లబ్ధిదారుడికి ఆధార్ లేదని ప్రయోజనాలను తిరస్కరించకూడదని ప్రభుత్వ ఏజెన్సీలకు 2017 అక్టోబర్ 24నే యూఐడీఏఐ నోటిఫికేషన్ జారీచేసింది. ఆధార్ లేదని, నిజమైన లబ్ధిదారున్ని ఆసుపత్రిలో చేర్చుకోలేదని మీడియా రిపోర్టులు వెలువడిన సంగతి తెలిసిందే. గుర్గావ్‌లో ప్రభుత్వ ఆసుపత్రి ఆధార్ లేదని ఓ నిండు గర్భిణిని అడ్మిట్ చేసుకోవడానికి నిరాకరించింది. దీంతో ఆమె గేటు వద్దే ప్రసవించింది. దీనిపై పెద్ద ఎత్తున్న నిరసనలు వ్యక్తమయ్యాయి. ఇదే విషయంపై మరోసారి యూఐడీఏఐ అన్ని రాష్ట్రాలు, కేంద్ర పాలిత ప్రాంతాల కార్యదర్శులకు లేఖ రాసింది. ఆధార్ లేకపోతే, బేసిక్ సర్వీసులు అందించడం తిరస్కరించవద్దని హెచ్చరించింది.

ఉపాధి బకాయిలు చెల్లించాలి

- అధికారులు వివక్షత చూపుతున్నారు
- కూలీలకు న్యాయం చేయాలి

మాజీ ఎమ్మెల్యే కరణం ధర్మశ్రీ



విశాఖపట్నం, న్యూస్‌లీడర్ :

చోడవరం నియోజకవర్గ పరిధి విజయరామరాజుపేట గ్రామానికి చెందిన సుమారు 25 మందికి ఉపాధి హామీ పనుల బకాయిలు చెల్లించాలని మాజీ ఎమ్మెల్యే కరణం ధర్మశ్రీ అధికారులను కోరారు. ఈ మేరకు సోమవారం జిల్లా

మిగతా 2లో ▶

రేట్ మై టాయిలెట్ వినియోగించండి

- అన్ని మరుగుదొడ్లలో టాబ్లెట్ పిసిలు
- మరుగుదొడ్డి పరిశుభ్రంగా లేకుంటే
- టోల్ ఫ్రీ నెంబరు : 1800 4250 0009/0891-2569335కు ఫోన్ చేయండి
- జీవీఎంసీ కమిషనర్ హరినారాయణ్

విశాఖపట్నం, న్యూస్‌లీడర్ :

ప్రజా–కమ్యూనిటీ మరుగుదొడ్లు వినియోగించిన అనంతరం రేట్ మై టాయిలెట్ ద్వారా స్పందన తెలియజేయాలని కమిషనర్ హరినారాయణన్ పేర్కొన్నారు. సోమవారం జీవీఎంసీకి ఎదురుగానున్న మరుగుదొడ్లను, ఆర్టీసీ కాంప్లెక్స్, టిఎస్ఆర్ కాంప్లెక్స్‌లలో

మిగతా 2లో ▶



జగమే మాయ!



ప్రతిపక్షం విమర్శించినా ఫర్వాలేదు.. మిత్రపక్షంగా వుండి ఇలా మన బతుకు బస్టాండ్ చేస్తే ఎలా.. ?

కొఠియా కొలిక్కి రాదా ?



- ఆంధ్రకు శాపంగా మారిన కలెక్టర్ దూకుడు
- ప్రజా ప్రతినిధులు పట్టించుకోక పార్లమెంట్‌కు చేరని సమస్యలు
- ఆంధ్ర ప్రభుత్వం పేరుతో ఉన్న కార్యాలయాల తొలగింపు

విజయనగరం, న్యూస్‌లీడర్ :

ఆంధ్రా–ఒడిశా సరిహద్దు ప్రాంతంలో ఉన్న కొఠియా గ్రూపు గ్రామాల సమస్య రాజ్యాంగ వివాదంగా మారింది. ఇందుకు విజయనగరం జిల్లా అధికారులు, పాలకులదే ఈ పాపమని చెప్పక తప్పదు. విజయనగరం జిల్లా కలెక్టర్ దుందుడుకు చర్య ఒడిశాకు వరంలా, ఆంధ్రాకు శాపంలా పరిణమించనుంది. కొఠియా గ్రూపు గ్రామాలపై సుప్రీంకోర్టు తీర్పు వెలువడి 11 సంవత్సరాలు గడిచినా ఇంత వరకూ జిల్లాకు చెందిన పాలకులుగానీ, ప్రజాప్రతినిధులు గానీ ఏ మాత్రం స్పందించలేదు సరికదా ప్రస్తుత జిల్లా కలెక్టర్ ఇటీవల కాలంలో వ్యవహరించిన తీరు పాతగాయాన్ని మరింత రేపినట్లు అయింది.

కొఠియా వివాదం ఈ నాటిది కాదు..

వాస్తవానికి కొఠియా గ్రూపు గ్రామాలు విజయనగరం జిల్లా సాలూరు మండలంలో ఉన్నాయి. సాలూరు నుంచి సుంకి మీదుగా జయపూర్‌కు వెళ్లే దారిలో ఒడిశా సరిహద్దు ప్రాంతంలో ఈ గ్రామాలు విస్తరించనున్నాయి. కొఠియా గ్రామం పేరున మొత్తం 27గ్రామాలు ఉండగా సుమారు ప్రస్తుతం ఓ 6వేల మంది వరకు జనాభా ఉంటారు. వీరంతా స్థానిక గిరిజన తెగకు చెందిన వారు. కాగా మొట్ట మొదటిసారిగా ఈ వివాదం 1968లో ఏర్పడింది. అదికూడా ఒడిశా ప్రభుత్వమే సుప్రీంకోర్టులో ఈ గ్రామాలు తమవేనంటూ కేసు వేసింది. (ఓఎస్ 10/68). పనిలో పనిగా ఆంధ్రా అధికారులు ఈ గ్రామాల్లోకి ప్రవేశించకుండా

మిగతా 2లో ▶

సంచలన వార్తాపత్రిక

లీడర్

క్లాసిఫైడ్స్

విశాఖపట్నం | మంగళవారం 13-2-2018

నిబంధనలతో అధికారులకు కాసులపంట

(మొదటిపేజీ తరువాయి)

చూసుకుంటారు. ఇటువంటి పనులను బిల్డర్లు సాధారణంగా మధ్యవర్తుల ద్వారా జరిపించుకుంటారు. భవంతి నిర్మితమవుతున్న స్థలం నిబంధనలకు అనుగుణంగా లేకపోతే నిర్ణీత వ్యవధిలోగా తిరస్కరించాలి.కానీ ఇక్కడ అలా కాదు. బిల్డర్ చాలా సార్లు తిరిగాక, ఫలానా లోపం కారణంగా అనుమతించడం కుదరదని సంబంధిత అధికారి చెబుతారు. కథ ఇక్కడే మొదలవుతుంది. వాస్తవానికి లోపాన్ని సవరించమని బిల్డర్‌కు సూచించాక, బిల్డర్ అవి పూర్తిచేసి మళ్ళీ ఫైల్ సమర్పిస్తే వాటిని ధృవీకరించుకొని తదుపరి అనుమతి ఇవ్వాలి. కాని ఇక్కడ జరిగేది వేరు. తొలుత అనుమతి నిరాకరించడం చట్ట ప్రకారమే జరుగుతుంది. అయితే తరువాత అనుమతి ఇవ్వడానికి మాత్రం ఏ రూల్స్ అడ్డురావు. నగరంలో నిర్మాణంలో ఉన్న, పూర్తయిన భవనాలను పరిశీలిస్తే చాలా వరకు అతిక్రమణలు కనిపిస్తాయి. చాలా చోట్ల నిబంధనలు ఉల్లంఘించినట్టు తెలుస్తుంది. మరి వీటికి అనుమతులు ఎలా వచ్చినట్టు? నిర్మాణంలో అక్రమాలు ఉంటే అధికారులు వీటికి అనుమతులు ఎందుకు ఇచ్చినట్టు? ఏ ప్రతిఫలం లేకుండానే అధికారులు అనుమతి ఇచ్చారని భావించాలా? వీటిలో ఒక్కదానికైనా మొదట జీవీఎంసీ అధికారులు మార్పులను సూచించి తిప్పి పంపించడం, బిల్డర్ ఆ మార్పులు చేశాక అనుమతి ఇవ్వడం వంటివి జరిగినట్టు దాఖలాలు ఉన్నాయా? వాస్తవానికి ఇక్కడ జరిగేవి వేరుగా ఉంటున్నాయి.

నిబంధనలే సాకుగా:

నిబంధనల్లో వివిధ సాంకేతిక అంశాలు ఉంటాయి. వీటిని సాధారణంగా నూరు శాతం పాటించడం అరుదు. దీంతో అధికారులకు డబ్బులు చేసుకునేందుకు మంచి అవకాశం దొరుకుతోంది. ప్రతి నిబంధనలకి కొంత వరకు మినహాయింపులు ఉంటాయి. వీటిని అధికారులు తమకు అనుకూలంగా ఉపయోగించుకుంటూ ఉంటారు. బిల్డర్లు తరచుగా అవసరాలు ఉండడంతో అధికారులను ప్రశ్నించే సాహసం చెయ్యరు. దీంతో ఎటువంటి ఆటంకం లేకుండా ఈ పద్ధతి కొనసాగుతోంది.

నిఘా విభాగం కీలకం:

అయితే దీనిని అదుపు చెయ్యవలసిన బాధ్యత జీవీఎంసీ నిఘా విభాగానికి ఉంది. ప్రతి నిర్మాణానికి సంబంధించి అనుమతులు మంజూరవుతున్న తీరుపై నిఘా ఉంచితే ఇందులోని అవకతవకలు సులువుగా బయటపడతాయి. ఒక ఫైల్ తొలుత ఎందుకు అనుమతి పొందలేదో, ఆ పిమ్మట ఎలా అనుమతి లభించిందో తెలుసుకుంటే ఏయే విభాగాలలో ఏయే అధికారుల వద్ద ఎంత మొత్తంలో డబ్బు చేతులు మారుతోందో కనుక్కోవడం పెద్ద కష్టం కాదు. కాని అలా జరగడం లేదనేది వాస్తవం. అందుకే అవినీతి నిరోధక విభాగం అధికారులు జీవీఎంసీ అధికారల మీద దాడులు చేసిన ప్రతి సారి కోట్ల రూపాయల్లో నల్లధనం బయటపడుతోంది. నిఘా విభాగం సరిగ్గా పనిచేస్తే అవినీతిని కొంతమేరకు నియంత్రించడం సాధ్యమవుతుందని పలువురు అంటున్నారు.

ఉగ్ర తూటాలకు జవాను బలి

(మొదటిపేజీ తరువాయి)

నేహకు కాలులో బుల్లెట్ తగిలింది. ఆయన మరో బంధువు కూడా స్వల్పంగా గాయపడ్డారు. కానీ ఎవ్వరికీ ప్రాణాపాయం లేదు.మదన్ లాల్ కుటుంబసభ్యులు తమ బంధువు వివాహం ఉండడంతో షాపింగ్ చేయడానికి సుంజ్వాన్ వచ్చి ఆయన క్వార్టర్స్‌కు వచ్చారు. ఆయన ఎంతో ధైర్యసాహసాలు ప్రదర్శించి ఉగ్రవాదులను లోపలికి రానీయకుండా అడ్డుకున్నారని, దీంతో ఇతర కుటుంబసభ్యులు ప్రాణాలతో బయటపడగలిగారని మదన్ లాల్ సోదరుడు తెలిపారు. ఉగ్రవాదులను అడ్డుకోకపోతే తమ కుటుంబసభ్యులంతా ఇప్పుడు ప్రాణాలతో ఉండేవారు కాదని అన్నారు. మదన్ లాల్ కుటుంబంలో చాలా మంది సైన్యంలో పనిచేశారు. ఆయన పెద్ద సోదరుడు కూడా మాజీ సైనికుడు. ఆయన కుమారుడు అంకుశ్ ఆర్మీలో కెప్టెన్. ఆయన మేనల్లుడు సందీప్ వైమానిక దళంలో పనిచేస్తున్నారు. ఏప్రిల్‌లో సందీప్ వివాహం ఉండగా కుటుంబసభ్యులు వేడుకలకు సిద్ధమవుతున్న నేపథ్యంలో ఇలాంటి విషాద ఘటన జరిగింది.

శ్రీనగర్‌లో.. జమ్ముకశ్మీర్‌లోని సుంజ్వాన్ ఉగ్రదాడి ఘటన మరవకముందే మరో ఉగ్రదాడి యత్నం జరిగింది. శ్రీనగర్‌లోని సీఆర్పీఎఫ్ జవాన్ల శిబిరంపై దాడి చేసేందుకు ముష్కరులు యత్నించారు. అయితే భద్రతాబలగాల కాల్పులతో ఉగ్రవాదులు అక్కడి నుంచి పారిపోయారు. సోమవారం తెల్లవారుజామున 4 గంటల ప్రాంతంలో కారానగర్‌లోని సీఆర్పీఎఫ్ శిబిరం వైపు ఇద్దరు సాయుధులు రావడం అక్కడ ఉన్న భద్రతాసిబ్బంది గమనించారు. ఆయుధాలతో ఉన్న ఇద్దరు యువకులు శిబిరాన్ని సమీపిస్తుండటంతో అప్రమత్తమైన సిబ్బంది వెంటనే వారిపై కాల్పులు జరిపారు. దీంతో వారు అక్కడి నుంచి పరారైనట్లు సీఆర్పీఎఫ్ అధికార ప్రతినిధి తెలిపారు. ఇటీవల ఉగ్రదాడి జరిగిన శ్రీ మహారాజ హరిసింగ్ ఆసుప్రతికి సమీపంలోనే ఈ శిబిరం ఉంది. దీంతో దాడి జరిగే అవకాశముందని భావించిన అక్కడి సిబ్బంది రాత్రింబవళ్లు అప్రమత్తంగా ఉంటున్నారు. కాగా.. రెండు రోజుల క్రితమే సుంజ్వాన్‌లోని ఆర్మీ శిబిరంపై ఉగ్రవాదులు దాడి చేసిన విషయం తెలిసిందే. ఈ ఘటనలో ఐదుగురు జవాన్లు సహా ఆరుగురు మృతిచెందారు. ఘటన తర్వాత నుంచి సుంజ్వాన్‌లో ఉగ్రవాదుల వేట కొనసాగుతూనే ఉంది.

ఉపాధి బకాయిలు చెల్లించాలి

(మొదటిపేజీ తరువాయి)

కలెక్టర్ కార్యాలయంలో నిర్వహించిన గ్రీవెన్స్ కార్యక్రమంలో బాధితులకు కలిసి జేసీ సృజనకు వినతిపత్రం అందజేశారు. అనంతరం ఆయన మీడియాతో మట్లాడుతూ గ్రామానికి చెందిన 25 మందికి గత ఏడాది జనవరి నుంచి జూలై వరకు ఉపాధి హామీ పనులకు సంబంధించి సుమారు ఆరు లక్షలకు పైగా బకాయిలు చెల్లించలేదన్నారు. మొత్తం గ్రూపులో 100 మంది ఉండగా అందులో 75 మందికి పనులకు సంబంధించి డబ్బులు చెల్లించారన్నారు. అయితే మిగిలిన వారికి రాజకీయ కారణాలతో డబ్బులు చెల్లించకుండా, సాంకేతిక కారణాలను కొంటె సాకుగా చూపుతున్నారన్నారు. గతంలో కూడా ఫిర్యాదు చేసినప్పటికీ ప్రయోజనం లేకపోయిందన్నారు. పనులు జరిగిన 15 రోజుల్లో మొత్తాన్ని చెల్లించాల్సి ఉన్నా ఇప్పటికీ ఇవ్వలేదన్నారు. అంతేకాకుండా కొత్త పనులు మరలా ప్రారంభించనున్నట్లు అధికారులు తెలిపారని, పాత బకాయిలు గురించి అడిగితే పనిలోకి తీసుకోమని అధికారులు బెదిరిస్తున్నారని ఆరోపించారు. పాత బకాయిలు చెల్లించన తరువాత కొత్తగా ఉపాధి హామీ పనులు ప్రారంభిచాలని ధర్మశ్రీ ఈ సందర్భంగా డిమాండ్ చేశారు. ఈ మేరకు జేసీ సృజనకి వినతిపత్రం అందజేశామని, 10 రోజుల్లోగా బకాయిలు చెల్లించే విధంగా చర్యలు తీసుకుంటామని ఆమె హామీ ఇచ్చారని తెలిపారు.

ఎన్‌ఆర్‌ఈజీఏ పనులు మంజూరు చేయాలి...

చోడవరం నియోజకవర్గం పరిధిలోని 35 గ్రామ పంచాయితీలకు సుమారు రూ.15.5 కోట్ల ఎన్‌ఆర్‌ఈజీఏ పనులను మంజూరు చేసేలా జిల్లా కలెక్టర్ తగు చర్యలు తీసుకోవాలని కరణం ధర్మశ్రీ డిమాండ్ చేశారు. ఈ మేరకు సర్పంచ్‌లతో కలిసి ఆయన సోమవారం జిల్లా కలెక్టర్ కార్యాలయంలో నిర్వహించిన గ్రీవెన్స్‌లో జేసీ సృజనకు ఫిర్యాదు చేశారు. ఎన్‌ఆర్‌ఈజీఏ సెక్షన్ 42 ప్రకారం జిల్లాలోని 15 నియోజకవర్గాల్లో గ్రామాల్లో రోడ్డు, కాలువలు, తదితర పనులకు సంబంధించి సుమారు రూ. 600 కోట్లు మంజూరు అయ్యాయని తెలిపారు. వాటికి సంబంధించిన పనులను మార్చి 31లోగా పూర్తిచేయాల్సి వుందన్నారు. వీటిని పూర్తిస్థాయిలో వినియోగించుకుంటే రాబోయే ఏడాదిలో 50 శాతం అధికంగా నిధులు మంజూరు అవుతాయని చెప్పారు. చోడవరం నియోజకవర్గంలోని 35 గ్రామ పంచాయితీలకు సుమారు 15.5 కోట్ల రూపాయల పనులను మంజూరు చేయాల్సి వుందన్నారు. అయితే ఈ పంచాయితీ సర్పంచ్‌లు వైఎస్సాఆర్ కాంగ్రెస్ పార్టీకి సానుభూతి పరులనే నెపంతో ఎటువంటి పనులు మంజూరు చేయలేదని ఆరోపించారు. రాజకీయ కారణాలతో గ్రామాల అభివృద్ధి కోసం నిధులు కేటాయించకపోవడం సరికాదన్నారు. ఎన్‌ఆర్‌ఈజీఏ నిధులకు సంబంధించి ఛైర్మన్ కలెక్టర్ వ్యవహరిస్తారని, ఈ విషయంపై ఇప్పటికే మూడు సార్లు ఆయనను అడిగామని తెలిపారు. అయినా ఇంతవరకు ఎటువంటి స్పందన లేదన్నారు. మరో పది రోజుల్లోగా పనులు మంజూరు చేయకపోతే న్యాయం పోరాటం చేయాల్సి వుంటుందని హెచ్చరించారు.

వరప్రసాద్‌నూ దగా చేస్తున్న గీతం

విశాఖపట్నం,న్యూస్‌లీడర్: గీతం ఆసుపత్రి వైద్యుల నిర్లక్ష్యం కారణంగా చెయ్యి కోల్పోయిన పలమశెట్టి శివ వరప్రసాద్ న్యాయం కోసం పోరాడడం తప్పితే అతడికి ఎలాటి న్యాయం జరగడం లేదు. రోడ్డు ప్రమాదానికి గురై దెబ్బలతో ఆస్పత్రికి వెళ్లిన అతడిని వైద్యులు పట్టించుకోకుండా పరిస్థితి విషయమించాక వేరే ఆస్పత్రికి వెళ్లిపోవాలని సూచించారు. కేజీహెచ్‌కు వెళ్లే అక్కడి వైద్యులు అవసరార్థం చేతిని తొలగించారు.దీనిపై అతడు వారం రోజుల క్రితం న్యాయం డిమాండ్ చేస్తూ గీతం ఆస్పత్రి ముందు ధర్నా చేశాడు. న్యాయం చేస్తామని ఎలాంటి హామీ లభించకపోవడంతో ఈ సోమవారం మరోమారు ఆస్పత్రి ముందు ధర్నా చేశారు. గీతం దగాకోరు తనానికి వ్యతిరేకంగా నినాదాలు చేశారు. రిషి మరణం విషయంలో ఎలాగూ గీతం ఆ కుటుంబానికి న్యాయం చేయలేదు. కనీసం వరప్రసాద్ విషయంలోనైనా కనికరిస్తుందో లేదో వేచి చూడాలి.

రేట్ మై టాయిలెట్ వినియోగించండి

(మొదటిపేజీ తరువాయి)

నెలకొల్పిన ప్రజా కమ్యూనిటీ టాయిలెట్లను పరిశీలించారు. ఈ సందర్భంగా మాట్లాడుతూ అన్ని మరుగుదొడ్లలలో రేట్ మై టాయిలెట్ ద్వారా స్పందన తెలియజేయాలని ప్రజలను కోరారు. పరిశుభ్రంగా వుంటే గ్రీన్ బటన్, ఫర్వాలేదనిపిస్తే ఎల్లో బటన్, బాగాలేకపోతే రెడ్ బటన్ నొక్కి స్పందన తెలియజేయాలని పేర్కొన్నారు. మరుగుదొడ్డి సక్రమంగా లేకపోయినా, పనిచేయకపోయినా జీవీఎంసీ టోల్ ఫ్రీ నెంబరు 1800 4250 0009/0891-2569335కు ఫోన్ చేయాలని తెలిపారు. నగర వాసులు స్వచ్ఛతకు, పరిసరాల పరిశుభ్రతకు ప్రాధాన్యతనివ్వాలని కోరారు. అందరు షాపు యజమానులు డస్ట్‌బిన్ తప్పనిసరిగా వినియోగించి, స్వచ్ఛతకు దోహదపడాలని అభిలషించారు. అదే విధంగా శానిటరీ సిబ్బంది రహదారిపై, బెర్మ్ ఎడ్జ్‌లలోని ఇసుకను, రోడ్లపై కాగితాలను పరిశుభ్రం చేయడం ద్వారా శతశాతం స్వచ్ఛతకు సహకరించాలని కోరారు. తొలుత కమ్యూనిటీ టాయిలెట్స్/పబ్లిక్ టాయిలెట్లను పరిశీలించి పలు సూచనలు చేసారు. అనంతరం పోర్టు స్టేడియం 'ఎ' గేటు వద్ద నిర్మాణంలో వున్న డ్రెయిన్‌ను పరిశీలించారు. స్థానికుల విజ్ఞప్తి మేరకు పరిశీలించి పూర్తి చేయాలని, ఇఇకి అప్పగించాలని జోనల్ కమిషనర్ నల్లనయ్యకు ఆదేశించారు. పర్యటనలో మూడో జోన్ జెడ్సీ చిట్టిబాబు, సిఎం అండ్ హెచ్‌ఓ డాక్టర్ ఎ.హేమంత్, ఇఇ గణేష్‌కుమార్, ఏఎంహెచ్‌ఓ డాక్టర్ డాక్టర్ సుధాకర్, ఏసీపీ సత్యనారాయణ, శానిటరీ ఇన్‌స్పెక్టర్లు శ్రీనివాస్, అప్పారావులు పాల్గొన్నారు.

దమ్ముంటే చర్చకు రండి

(మొదటిపేజీ తరువాయి)

విభజించిందంటూనే, టీడీపీ నేతలు వారితో కలిసి బంద్‌లో ఎలా పాల్గొంటారని శ్యామ్ కిషోర్ నిప్పులు చెరిగారు. విభజన చట్టంలో క్లారిటీ లేకపోయినా ఆంధ్రప్రదేశ్‌కి అన్ని ఇస్తున్నామని చెప్పారు. టీడీపీ నాయకులు మిత్రధర్మాన్ని పాటించకుండా బీజేపీపై విమర్శలు చేస్తున్నారని ధ్వజమెత్తారు. టీడీపీకి ఉన్న రాజకీయ అవసరాల కోసం బీజేపీపై విమర్శలు చేయడం సరికాదని హితవు పలికారు. టీడీపీ ఎంపీల హెచ్చరికలను పట్టించుకోమని స్పష్టం చేశారు. బడ్జెట్‌లో కేటాయిస్తేనే నిధులు వస్తాయనుకోవడం టీడీపీ నాయకుల అవివేకం అని మండిపడ్డారు. ముష్టి, బిక్షం వంటి పదాలను టీడీపీ నాయకులు కట్టిపెట్టాలని సూచించారు. రాజధానికి సంబంధించిన డీపీఆర్(డీటైల్డ్ ప్రాజెక్ట్ రిపోర్ట్) రాష్ట్రం నుంచి ఇంకా కేంద్రానికి అందలేదని శ్రీనివాస్ రాజు అన్నారు. రాష్ట్రానికి ఇచ్చిన రూ.లక్ష కోట్ల లెక్కలు టీడీపీ నాయకులు చెప్పడానికి తాము సిద్ధంగా ఉన్నామని, తమ అధ్యక్షుడు హరిబాబు చెప్పిన లెక్కలకు కట్టుబడి ఉన్నామని స్పష్టం చేశారు. హరిబాబు చెప్పిన లెక్కలపై టీడీపీ నాయకులు బహిరంగ చర్చకు సిద్ధమా అని సవాలు విసిరారు.

కొఠియా కొలిక్కి రాదా ?

(మొదటిపేజీ తరువాయి)

ఇంజంక్షన్ ఉత్తర్వులు జారీ చేయాలని అప్పట్లోనే ఒడిశా ప్రభుత్వం సుప్రీంకోర్టును కోరింది. ఇందుకు నిరాకరించిన సుప్రీంకోర్టు స్టేటస్‌కో (యథాస్థితి) ఉత్తర్వులను మాత్రమే జారీ చేసింది. అంటే అప్పటికే కొఠియా గ్రూపు గ్రామాలపై అటు ఆంధ్రా ఇటు ఒడిశా ప్రభుత్వాల పాలన ప్రభావం ఉంది. ఈ నేపథ్యంలో ఈ కేసుకు సంబంధించి విచారణ చేసేందుకు ఒడిశాలోని జయపూర్ జిల్లా జడ్జిని కమిషనర్‌గా సుప్రీంకోర్టు నియమించింది. ఈ ప్రక్రియ 1994లో జరిగింది. అప్పటివరకు కేసు విచారణ జరగలేదు. ఈ పరిస్థితుల్లో జయపూర్‌లో కమిషన్ ఎదుట ఆంధ్రా తరపున సాక్ష్యాలను విచారించడానికి, సంబంధిత పత్రాలను ప్రవేశపెట్టడానికి ప్రభుత్వన్యాయవాదిగా (జీపి) పనిచేస్తున్న ఎస్‌ఎస్‌ఎస్‌ఎస్ రాజును ప్రత్యేక కౌన్సెలర్‌గా ప్రభుత్వం నియమించింది. ఈ విషయంలో అప్పటి జిల్లా కలెక్టర్ పూనం మాలకొండయ్య చొరవ చెప్పుకోవాల్సిందే. 2001వరకు జయపూర్‌లో కేసు విచారణ జరిగింది. మొత్తం 85వాయిదాలు జరగగా ఆంధ్రా తరపున ఇరువురు సాక్షులు, ఎనిమిదివేల పత్రాలను ప్రవేశపెట్టారు. ఒడిశా తరపున నలుగురు సాక్షులు, 10వేల పత్రాలను ప్రవేశపెట్టారు. దీంతో కమిషన్ విచారణ పూర్తయింది. ఈ పత్రాలను అన్నింటిని ప్రత్యేక ట్రంకు పెట్టెల ద్వారా 2002లో ఢిల్లీకి ప్రత్యేకరైలులో సుప్రీంకోర్టుకు తరలించారు. వీటన్నింటిని పరిశీలించిన సుప్రీంకోర్టు ఇరు రాష్ట్రాల వాదనలను విన్న తరువాత 2006లో తుది తీర్పును వెలువరించింది. రాజ్యాంగంలోని 3వ ప్రకరణం ప్రకారం రాష్ట్రాల సరిహద్దుల మార్పు, కొత్త రాష్ట్రాల ఏర్పాటు, రాష్ట్రాల పేరు మార్పు అధికారం పార్లమెంటుకే ఉన్నందున కొఠియా గ్రూపు గ్రామాల వివాదాన్ని పార్లమెంటులోనే తేల్చుకోవాలని సుప్రీంకోర్టు స్పష్టం చేసింది. పార్లమెంటులో ఈ వివాదం కొలిక్కి వచ్చేంతవరకూ కొఠియా గ్రూపు గ్రామాలపై స్టేటస్‌కోను కొనసాగించాలని సుప్రీం తీర్పులో పేర్కొంది. దీని ప్రకారం ఇప్పటికి కూడా కొఠియా గ్రూపు గ్రామాలపై ఆంధ్రాకు కూడా సంపూర్ణ అధికారాలు ఉన్నాయన్నది సుస్పష్టం.

కలెక్టర్ దూకుడు..

ఈ పరిస్థితుల్లో తగుదునమ్మా అంటూ ప్రస్తుత జిల్లా కలెక్టర్ వివేక్ యాదవ్ కొఠియా గ్రూపు గ్రామాల్లో కలియతిరిగారు. దీంతో అగ్నికి ఆజ్యం తోడైంది. ఇప్పటివరకు కొఠియా గ్రూపు గ్రామాలను పట్టించుకోని జిల్లా యంత్రాంగం ఒక్కసారిగా ఆ గ్రామాల్లో పర్యటించడంతో అప్పటివరకు నిస్తేజంగా ఉన్న ఒడిశా అధికారులు అప్రమత్తమయ్యారు. ఒక్కొక్కరిగా కొఠియా గ్రూపు గ్రామాలు చేరుకున్నారు. అభివృద్ధి పనులకు శ్రీకారం చుట్టారు. మౌలిక సౌకర్యాల కల్పన చేశారు. ఆంధ్రా పేరున ఉన్న కార్యాలయాలను తొలగించారు. ఇంతజరిగినా జిల్లా యంత్రాంగానికి చీమకుట్టినట్టు లేదు. మరోవిశేషమేమిటంటే ఇంతజరుగుతున్నా ప్రస్తుత డిఆర్‌ఓగా పనిచేస్తున్న అప్పటి సాలూరు ఎమ్మార్వో రాజ్‌కుమార్ ఒకముక్క కూడా కలెక్టర్‌కు వివరించలేదు.

ఇకనైనా మేల్కోండి..

జిల్లాలో కేంద్రమంత్రి అశోక్‌గజపతిరాజు, రాష్ట్రమంత్రి సుజయకృష్ణరంగారావు ఉన్నారు. ప్రజాప్రతినిధులకు జిల్లా ఎమ్మెల్యేలు, ఎమ్మెల్సీలు సహకారం అందించి కొఠియా గ్రూపు గ్రామాల వివాదాన్ని పార్లమెంటులో వినిపిస్తేగానీ సమస్యకు పరిష్కారం కాదు. అంతవరకు ఆ గ్రామాలపై ఆంధ్రా ప్రభుత్వానికి సర్వహక్కులు ఉన్నాయి. ఒడిశా ప్రభుత్వం బొర్రా గుహలు విషయంలో సుప్రీంకోర్టులో కేసు దాఖలు చేసింది. 2010లో సుప్రీంకోర్టు ఈ కేసుపై తీర్పు ఇస్తూ బొర్రా గుహలు ఆంధ్రా రాష్ట్రానివేనని స్పష్టం చేసింది. కనీసం అప్పుడైనా పాలకులు, అధికారులు పార్లమెంటు దృష్టికి విషయాన్ని తీసుకువెళ్లివుంటే ఈ వివాదం ఇంతదాకా వచ్చేదికాదు.

సంచలన వార్తాపత్రిక
లీడర్ విశాఖపట్నం సిటీ

విశాఖపట్నం | మంగళవారం 13-2-2018

తి.తి.దేలో మహాశివరాత్రి వేడుకలు

దాబాగార్డెన్స్,న్యూస్‌లీడర్: తిరుమల తిరుపతి దేవస్థానం(తి.తి.దే) హిందూ ధర్మప్రచార పరిషత్ సంయుక్త ఆధ్వర్యంలో శివరాత్రి పర్వదినాన పలు శివాలయాల్లో ప్రత్యేక కార్యక్రమాలు నిర్వహిస్తున్నట్లు తి.తి.దే. పర్యవేక్షకులు వెంకటరమణ వెల్లడించారు. శివభక్తుల కోసం జిల్లా వ్యాప్తంగా వున్న నాలుగు డివిజన్లలో నాలుగు శివాలయాలు ఎంపిక చేసి అక్కడ శివపురాణం ప్రవచనం ఏర్పాటు చేసినట్లు పేర్కొన్నారు. ఎంవీపీ కాలనీ సెక్టర్ 9, అనకాపల్లి, నర్సీపట్నం, పాడేరు శివాలయాల్లో ఈ కార్యక్రమం జరుగుతుందని తెలిపారు.



అక్కయ్య పాలెం 80ఫీట్ రోడ్డులో



అశీలమెట్ట సాయికృపా అపార్టుమెంట్ సెల్లార్

జీవీఎంసీ ప్రజావాణిలో తగ్గిన ఫిర్యాదులు

విశాఖసిటీ,న్యూస్‌లీడర్: జీవీఎంసీ ప్రధాన కార్యాలయంలో నిర్వహించిన ప్రజావాణీ కి ఈసోమవారం 50 ఫిర్యాదులు, వినతులు అందాయి. నగరంలో ఆశీలుమెట్ట ప్రాంతంలో సంపతవినాయకగుడి ఎదురుగా వున్న సాయికృపా అపార్టుమెంటులో బిల్డర్ నిబంధనలకు వ్యతిరేకంగా సెల్లార్‌లో ఒక ఫ్లాటు నిర్మాణం చేసి అమ్మేశాడని ఫిర్యాదు చేశారు. గతంలో చాలాసార్లు అధికారుల దృష్టికి సమస్యను తీసుకెళ్ళామని అపారు మెంటు వాసులు వాపోతున్నారు. అపార్టుమెంటు ప్లాన్ ప్రకారం 8ఫ్లాట్లు మాత్రమే నిర్మాణం చేసి తర్వాత కాలంలో సెల్లార్ లో మరో ఫ్లాటు నిర్మాణం చేశాడని ఫిర్యాదులో పేర్కొన్నారు. సమస్యను వెంటనే పరిష్కరించమని జీవీఎంసీ కమీషనర్ హరినారాయణన్ సీసీపీకి ఆదేశించారు. రైల్వే రిజర్వేషన్ కౌంటరువద్ద 19షాపులలో చిన్న చిన్న వ్యాపా రాలు చేసుకుంటున్న 18మంది వర్తకులు రోడ్ వైండింగ్ పేరిట తమషాపులు తీసేశారని, రోడ్డు నిర్మాణానంతరం తిరిగి ఇచ్చేస్తామని అధికారులు నమ్మపలికి ఇప్పటికి ఇంకా షాపులు కేటాయించలేదని వినతిపత్రం అందించారు.

అక్కయ్యపాలెం 80అడుగుల రోడ్డులో గౌరీపరమేశ్వరుల కళ్యాణమండపం ఎదురుగా రోడ్డు మధ్యలో కాలువను కప్పేసి షాపింగ్ నిర్మాణం చేశారని స్థానికులు ఫిర్యాదుచేశారు. సర్వేనెంబరు 63లో ప్లానునెంబరు 4/98 లో వున్న అక్రమనిర్మాణాన్ని తొలగించాలని కోరారు. అధిక సం ఖ్యలో పాత ఫిర్యాదులే పునారావృతం కావడం గమనార్హం. ఏడీసీ జనరల్ జీవీఎస్ మూర్తి, ఏడీసీ (ప్రోజెక్టు) టి.సకలారెడ్డి, డిప్యూటీ కమిషనర్ ఆఫ్ రెవెన్యూ సోమన్నానారాయణ, ఎగ్జామినర్ ఆఫ్ అకౌంట్స్ మంగపతిరావు ఫిర్యాదులు తీసుకున్న వారిలో వున్నారు.

సర్వశిక్షా అభియాన్ కాంట్రాక్ట్ ఉద్యోగుల సమస్యలు పరిష్కరించాలి

ఏపీ క్లస్టర్ రిసోర్స్ పర్సన్స్ వెల్ఫేర్ అసోసియేషన్ రాజచంద్ర



శాంతిర్యాలీ చేస్తున్న కాంట్రాక్ట్ ఉద్యోగుల సంఘం నాయకులు

దాబాగార్డెన్స్,న్యూస్‌లీడర్: ఆంధ్రప్రదేశ్ సర్వ శిక్షా అభియాన్‌లో పనిచేస్తున్న కాంట్రాక్ట్ ఉద్యోగుల (అన్ని విభాగాల) డిమాండ్‌లను తక్షణమే పరిష్కరించాలని ఆంధ్రప్రదేశ్ క్లస్టర్ రిసోర్స్ పర్సన్స్ వెల్ఫేర్ అసోసియేషన్ రూతల రాజచంద్ర ప్రభుత్వాన్ని డిమాండ్ చేశారు. ఈ మేరకు సోమవారం సరస్వతి పార్కు నుండి జీవిఎంసీ గాంధీ విగ్రహం వరకు శాంతిర్యాలీ నిర్వహించారు. అనంతరం ఆయన మీడియాతో మాట్లాడుతూ సీఆర్‌పీలు, ఎంఐఎస్, డేటా ఎంట్రీ, పార్ట్ టైమ్ టీచర్స్, ఐఈఆర్‌టీ, కెజీబీవీలకు ఉద్యోగ భద్రత కల్పించి, సమాన పనికి సమాన వేతనం ఇవ్వాలన్నారు. కేటగిరి 3 నుండి కేటగిరి 1కు మార్చాలన్నారు. అలాగే ఈపీఎఫ్, ఈఎస్ఐ, పీపీబీలు అమలు చేయాలని వెల్లడించారు. విద్యార్థులకు మంచి నడవడికతో పాటు అనేక సేవలందిస్తున్న తమకి న్యాయం చేయాలని కోరారు. ప్రభుత్వం తమ డిమాండ్‌లను పరిష్కరించని యెడల పోరాటం తీవ్రతరం చేస్తామని హెచ్చరించారు. ఈ కార్యక్రమంలో ఏపీసీఆర్‌డబ్ల్యూఏ జిల్లా అధ్యక్షుడు డి. సరితా, ప్రధాన కార్యదర్శి బి. అచ్యుత్ కృష్ణ, ట్రెజరర్ ఏ. రవి, పి. గణపతి, యూనియన్ సభ్యుడు, మీడియా అడ్వైజర్ ఎల్. చైతన్య పాల్గొన్నారు.

ఉద్యోగ భద్రత కల్పించాలి

దాబాగార్డెన్స్,న్యూస్‌లీడర్: ఆర్ట్, వర్క్, వ్యాయామ ఉపాధ్యాయులకు ఉద్యోగ భద్రత కల్పించాలని విశాఖపట్నం జిల్లా ఆర్ట్, వర్క్ అండ్ ఫిజికల్ ఎడ్యూకేషన్ టీచర్స్ యూనియన్ కొ ఆర్డినేటర్ బి. రవిచంద్ర డిమాండ్ చేశారు. సోమవారం సరస్వతి పార్కు నుండి జీవిఎంసీ గాంధీ విగ్రహం వరకు ర్యాలీ నిర్వహించారు. ఈ సందర్భంగా ఆయన మీడియాతో మాట్లాడుతూ రాష్ట్ర వ్యాప్తంగా సర్వశిక్ష అభియాన్ ద్వారా 2012 నుండి అన్ని యాజమాన్య పాఠశాలలో సుమారు 6వేల మంది ఈ మూడు విభాగాల్లో పనిచేస్తున్నారని అన్నారు. తమని ఫుల్‌టైం ఉద్యోగులుగా గుర్తించి, సెకండరీ గ్రేడ్ ఉపాధ్యాయులతో సమానంగా వేతనాలు ఇవ్వాలని డిమాండ్ చేశారు. మహిళలకు వేతనంలో కూడిన ప్రసూతి శెలవులు మంజూరు చేయాలన్నారు. ఇపిఎఫ్, ఇఎస్ఐ సౌకర్యాలు కల్పించాలని, హెల్త్ కార్డ వర్తింపు చేయాలని కోరారు. పాఠశాలలో వంద మంది విద్యార్థుల కన్నా తక్కువ వుంటే పోస్టును రద్దు చేసే విధానం ఉపసంహరించుకోవాలన్నారు. పై డిమాండ్లపై ప్రభుత్వం స్పందించి స్పష్టమైన ప్రకటన చేయాలని ఆయన డిమాండ్ చేశారు. ఈ కార్యక్రమంలో కొ ఆర్డినేటర్స్ బి. శంకర్‌రావు, పి. శ్రీనువాస్‌రావు, కె. శ్రీనివాసరావు, కె. పద్మ తదితరులు పాల్గొన్నారు.



నినాదాలు చేస్తున్న ఆర్ట్, వర్క్, వ్యాయామ ఉపాధ్యాయులు

సీఐఐ సదస్సుకు ఏర్పాట్లు

❍ ప్రారంభోత్సవానికి ఉపరాష్ట్రపతి, సీఎం, కేంద్రమంత్రులు రాక ❍ 18దేశాల భాగస్వామ్యం ❍ 2000 మంది ప్రతినిధుల హాజరు ❍ మంత్రి గంటా శ్రీనివాసరావు



విలేకరుల సమావేశంలో మాట్లాడుతున్న మంత్రి గంటా

విశాఖసిటీ,న్యూస్‌లీడర్: నగరంలో ఈనెల 24తేదీనుంచి మూడురోజులపాటు జరగబోయే అంతర్జాతీయ పారిశ్రామి కవేత్తల బాగస్వామ్య సదస్సుకు ఏర్పాట్లు ముమ్మరం చేస్తున్నట్లు స్థానిక మంత్రి గంటా.శ్రీనివాసరావు తెలిపారు. సోమవారం సర్క్యూట హౌస్‌లో అధికారులతో సమీక్షా సమావేశం ఏర్పాటు చేశారు. అనంతరం మీడియాతో మాట్లాడుతూ ప్రారంభోత్సవానికి ఉపరాష్ట్రపతి వెంకయ్యనాయుడు, సిఎం చంద్రబాబునాయుడు, కేంద్రమంత్రులు సుజనా చౌదరి, అశోక్ గజపతిరాజు, సురేష్ ప్రభులతో పాటు రిలయన్స్ అధినేత ముఖేష్ అంభానీ హాజరవు తున్నారని అన్నారు. ఇప్పుడు జరగబోవు 3వ సీఐఐ సదస్సులో కొరియా, జపాన్, శ్రీలంక, బర్మా, బంగ్లాదేశ్ ,అరభ్ దేశాలు వంటి 18దేశాలకు చెందిన 2వేల మంది ప్రతినిధులు పాల్గొంటా రన్నారు. గత పెట్టుబడులకంటే ఒకటిన్నం శాతం అధికంగా పెట్టుబడులు వస్తాయని ఆశి స్తున్నామన్నారు. గత రెండు సదస్సులలో 876 ఒప్పందాలు జరిగా యని వాటిద్వారా 10లక్షల 97వేల 241 కోట్ల పెట్టుబడులు, 14లక్షల 96వేల 515 మందికి ఉద్యోగ, ఉపాది అవకాశాలు కు కృషిచేశామన్నారు. గత ఒప్పందాల్లో కొన్ని జీ1, మరికొన్ని ఆర్1 దశకు చేరుకున్నాయని, పూర్తిస్థాయిలో ఒప్పందాలన్ని అమలు జరిగేలా కృషి చేస్తున్నామన్నారు. సదస్సులో మూడో రోజైన 26తేదీన ముగింపు కార్యక్రమంలో అనంతపురం లో నిర్మాణంలో వున్న కొయెా మోటార్ కంపెనీ ప్రారంభోత్సవం జరుగుతోందన్నారు. ఈమీడియా సమావేశంలో జిల్లాకలెక్టర్ ప్రవీణ కుమార్ పాల్గొన్నారు.

పవన్ పర్యటనను అడ్డుకుంటాం

ఆదివాసి గిరిజన విద్యార్థి సంఘం అధ్యక్షులు మధుకుమార్

విశాఖపట్నం, న్యూస్‌లీడర్: తమని ఎస్టీల్లో కలపాలంటూ మత్స్యకారుల చేస్తున్న దీక్షకు సంఘీభావం తెలిపేందుకు ఈ నెల 21న శ్రీకాకుళంలో పర్యటించనున్న పవన్ కల్యాణ్‌ను అడ్డుకుంటామని ఆదివాసి విద్యార్థి సంఘం రాష్ట్ర అధ్యక్షుడు డాక్టర్ మధు హెచ్చరించారు. బోయి, వాల్మీకులను, మత్స్యకారులను ఎస్టీలో చేర్చవద్దంటూ సంఘం ఆధ్వర్యంలో సోమవారం ఏయూ మెయిన్‌గేట్ వద్ద ధర్నా నిర్వహించారు. ఈ సందర్భంగా మధు మాట్లాడుతూ మత్స్యకారులకు పవన్ కల్యాణ్ తెలిపడాన్ని తాము తీవ్రంగా ఖండిస్తున్నామన్నారు. పవన్ తన నిర్ణయాన్ని మార్చుకోవాలని, లేని పక్షంలో తగిన గుణపాఠం చెప్తామని హెచ్చరించారు. అదేవిధంగా బోయ, వాల్మీకులను ఎస్టీలో చేర్చాలని రాష్ట్ర ప్రభుత్వం చేసిన తీర్మానాన్ని తాము వ్యతిరేకిస్తున్నామన్నారు. బోయ, వాల్మీకులను ఎస్టి జాబితాలో చేర్చితే గిరిజనుల విద్యార్థుల భవిష్యత్తుకు ముప్పువాటిల్లుతుందని అన్నారు. ఇప్పటికే ఉన్న రిజర్వేషన్లను సక్రమంగా అమలుచేయట్లేదన్నారు. రాష్ట్ర ప్రభుత్వం కుట్ర పూరితంగానే రాయలసీమ ప్రాంతంలో బిసిలుగా ఉన్న బోయ, వాల్మీకులను ఎస్‌టి జాబితాలో చేర్చాలని అసెంబ్లీలో తీర్మానం చేసిందని అన్నారు. 70 ఏళ్లుగా గిరిజనులు కాని వారిని ప్రభుత్వం నేడు గిరిజన జాబితాలో ఎలా చేర్చుతుందని ప్రశ్నించారు. గిరిజన తెగల్లో మార్పులు చేయాల్సి వస్తే గిరిజన సలహా మండలి సమావేశం నిర్వహించాలని, ఆ తీర్మానాల ఆధారంగానే ప్రభుత్వం నిర్ణయం తీసుకోవాలని అన్నారు. లేని పక్షంలో రాష్ట్రవ్యాప్త ఉద్యమం చేపడతామని హెచ్చరించారు. అసెంబ్లీలో ప్రకటించిన తీర్మానాన్ని జనసేన అధినేత నేటికీ వ్యతిరేకించకపోవడం శోచనీయమన్నారు. టిడిపి, జనసేనలు అధికారం కోసం అర్రులు చాస్తూ గిరిజన సంక్షేమాన్ని గాలికొదిలేశాయన్నారు. విభజన చట్టంలోని హామీ ప్రకారం గిరిజన యూనివర్సిటీ ఏర్పాటులోనూ విఫలమయ్యారన్నారు. గిరిజనుల ఉన్నత విద్యకు ఉపయోగపడే యూనివర్సిటీకి స్థలం కేటాయించినా నిర్మాణం చేపట్టడం లేదని తెలిపారు. ఈ కార్యక్రమంలో గిరిజన మహిళా సంఘ నాయకురాలు కె.దేవి, శ్యామ్ సుందర్, హేమంత్, గిరిజన యుతవ తదితరులు పాల్గొన్నారు.



82వ త్రిమూర్తి శివజయంతి వేడుకలు



విశాఖపట్నం,న్యూస్‌లీడర్ ప్రజాపిత బ్రహ్మకుమారీస్ ఈశ్వరీయ విశ్వవిద్యాలయం హెచ్‌బీకాలనీ కార్యాలయంలో మంగళవారం 82వ త్రిమూర్తి శివజయంతి వేడుకలు, గీతాజయంతి ఉత్సవాలు అత్యంత ఘనంగా నిర్వహించనున్నట్లు విశ్వవిద్యాలయం ప్రతినిధి రమాదేవి తెలిపారు. సోమవారం డాబాగార్డెన్స్ వీజేఎఫ్ ప్రెస్‌క్లబ్‌లో ఏర్పాటుచేసిన పాత్రికేయుల సమావేశంలో రమాదేవి మాట్లాడుతూ పరమాత్ముడి పుట్టినరోజే మానవాళికి పండుగరోజుగా అభివర్ణించారు. మహాశివరాత్రి అంటేనే అభిషేక, ఉపవాస, జాగరణనల ఆధ్యాత్మిక రహస్యంగా పేర్కొన్నారు. శివపరమాత్మ ప్రసాదించిన జ్ఞానమృత బిందువులతో ఆత్మలో వున్న జన్మజన్మాంతారాల పాపమును ప్రక్షాళన చేసుకొని సర్వ ఆత్మలను పవిత్రీకరించుట, ఉపక్రమించటమే అభిషేకము గొప్పతనము అన్నారు. మంగళవారం ఉదయం 9 గంటల నుంచి హెచ్.బి. కాలనీ కార్యాలయంలో ఈశ్వరీయ శివజయంతి పతాకాన్ని ఆవిష్కరించటం జరుగుతుందన్నారు. ఈ కార్యక్రమంలో ప్రతిఒక్కరూ పాల్గొని పరమాత్ముని యొక్క దివ్యఆశీస్సులు పొందాలని రమాదేవి కోరారు. కార్యక్రమానికి అధ్యక్షత వహించిన వైజాగ్ జర్నలిస్టుల ఫోరమ్ అధ్యక్షుడు గంట్ల శ్రీనుబాబు మాట్లాడుతూ ప్రతిఏటా మహాశివరాత్రి పర్వదిన వేడుకలను ప్రజాపిత బ్రహ్మకుమారీస్ అత్యంత ఘనంగా నిర్వహించటం అభినందనీయమన్నారు. శివరాత్రిరోజు అభిషేకాలు నిర్వహించటంతో పాటు ఉపవాసము ఉండి జాగరణ చేస్తే భక్తులు కోరిన కోర్కెలు సిద్దిస్తాయన్నారు. ఈ కార్యక్రమాల్లో జర్నలిస్టులను భాగస్వామ్యులను చేయటం ఆనందంగా వుందని వీజేఎఫ్ కార్యదర్శి ఎస్. దుర్గారావు, ఉపాధ్యక్షులు ఆర్. నాగరాజు పట్నాయక్ ఆనందం వ్యక్తం చేశారు. ఈశ్వ రీయ విశ్వవిద్యాలయంకు నిరంతరం తమవంతు సహాయ సహకారాలు అం దిస్తామన్నారు. అనంతరం శివజయంతి ఉత్సవాల బ్రోచర్, గోడపత్రికలను వీరంతా కలసి ఆవిష్కరించారు. ఈ సందర్భంగా జర్నలిస్టులకు ఆహ్వాన పత్రికలు, మిఠాయిలు అందజేశారు.

మహాసభలో తీర్మానాలపై పోరాటం

సీపీఐ జిల్లా నూతన కార్యవర్గం ఎన్నిక
నాయకులు ఏజే స్టాలిన్



మాట్లాడుతున్న స్టాలిన్

దాబాగార్డెన్స్,న్యూస్‌లీడర్: ఇటీవల పాదేరులో జరిగిన సిపిఐ 23వ మహాసభల్లో జిల్లా నూతన కార్యవర్గాన్ని ఎన్నుకోవడం జరిగిందని సీపీఐ నాయకులు ఏజే స్టాలిన్ తెలియజేశారు. అల్లిపురం సీపీఐ కార్యాలయంలో సోమవారం నిర్వహించిన మీడియా సమావేశంలో ఆయన మాట్లాడుతూ పార్టీ ఎజెండాను 3 సంవత్సరాలు నడిపించేందుకు జిల్లా సమితి నూతన కార్యదర్శిగా బల్లెపల్లి వెంకటరమణ, సహాయ కార్యదర్శిలుగా జె.వి. ప్రభాకర్, పొట్టిక సత్యనారాయణతో పాటు 17 మంది సభ్యులు ఎన్నికయ్యారన్నారు. గిరిజన పాంతంలో జరిగిన ఈ సభలో పెట్టిన 20 తీర్మానాలపై పోరాటం చేయనున్నామని చెప్పారు. నూతన కార్యదర్శి వెంకటరమణ మాట్లాడుతూ ప్రవేశపెట్టిన తీర్మానాలు బాక్సైట్ తవ్వాకాలు అడ్డుకునేందుకు పోరాటం చేస్తామన్నారు. అలాగే గిరిజన యువతపై పోలిసులు చేస్తున్న ఇబ్బందులను ఎండగడతామన్నారు. జికె వీధిలో మావోయిస్టుల ఘాతాకానికి అమాయకు లైన పీజీ, డిగ్రీలు చేసిన విద్యార్థులను ముద్దాయిలుగా పోలిసులు చిత్రీకరించడం వలన వారు ప్రభుత్వ ఉద్యోగాలకు అనర్హులు అవుతున్నా రన్నా రు. దీనితో వారు తీవ్రవాదుల్లా మారే అవకాశాలు వున్నా యన్నారు. అలాగే 20 లక్షలు వున్నా జనాభాలో కాలుష్యవ విపరీతంగా పెరిగి పోతున్నాయని, దానిని ప్రభు త్వం నివారించే దిశగా పో రాటం చేస్తా మన్నారు. ప్రభుత్వాలు ఇచ్చిన హామీ లు, ఇసుక మాఫియా, అలాగే గిరిజన పాంతాల్లో వున్న 11 మండలాలో 114 గ్రామాలకు రహదారి లేకపోవడంతో వైద్యం సరైనా సమయంలో అందక చనిపోతున్నారని, ఇంకా అనేక ఇబ్బందులు ఎదుర్కొంటున్నారన్నారు. 97 జీవో ఉపసంహారణ, మంచినీరు సౌకర్యం తదితర అంశాలు తీర్మనాలు తీసుకుని పోరాటం చేయనున్నామని తెలియజేశారు. ఈ సమావేశంలో సహాయ కార్యదర్శి జె.వి. ప్రభాకర్, విమల, డీ. మార్కొం డేయు లు, కె. సత్యాంజనేయ, దొరబాబు, గురుబాబు, మరుపల్లి పైదిరాజు పాల్గొన్నారు.

ప్రత్యేక హోదా ప్రకటించాలి



గాంధీ విగ్రహం మాట్లాడుతున్న ఆదిబాబు

దాబాగార్డెన్స్,న్యూస్‌లీడర్: నష్టపోయిన ఆంధ్రప్రదేశ్‌కు ప్రత్యేక హోదాకు తక్షణమే ప్రకటించాలని సామాన్యప్రజా పార్టీ రాష్ట్ర అధ్యక్షుడు కర్రి ఆదిబాబు కేంద్రప్రభుత్వాన్ని డిమాండ్ చేశారు. జీవిఎంసీ గాంధీ విగ్రహాం దరి సోమవారం నిర్వహించిన మీడియా సమావేశంలో ఆయన మాట్లాడుతూ అత్యధిక ఆదాయం ఇస్తున్న వాల్తేర్ డివిజన్‌కు చివరి బడ్జెట్‌లో కూడా విశాఖకు రైల్వేజోన్ ప్రకటించకుండా అన్యాయం చేశారన్నారు. ఇప్పటికే టీడీపీ, బీజేపీలు మళ్ళపెట్టే డ్రామాలు ఆపాలని అన్నారు. రాష్ట్ర విభజన తర్వాత పూర్తిగా నష్టపోయిన ఆంధ్రప్రదేశ్‌కు విభజన చట్టంలో ఇచ్చిన హామీలన్నింటిని నేరవేర్చాలన్నారు. రాయితీలతో పాటు లోటు బడ్జెట్ 13వేల కోట్లను కేంద్రం అందజేయాలని డిమాండ్ చేశారు. సెక్షన్ 46 ప్రకారం వెనకబడిన జిల్లాలకు ప్రత్యేక ప్యాకేజీలు, పోలవరం నిధులు వెంటనే మంజూరు చేయాలని కోరారు. ఆంధ్రప్రదేశ్ ప్రజల మనోభావాలు దెబ్బతీస్తున్న కేంద్ర, రాష్ట్ర ప్రభుత్వాలకు వచ్చే ఎన్నికల్లో తగిన బుద్ధిచెప్పాలని ప్రజలను కోరారు. ఈ కార్యక్రమంలో రాష్ట్ర ప్రధాన కార్యదర్శి ఈ. చంద్రశేఖర్, అధికార ప్రతినిధి తురుగా గోపాలకృష్ణ, ఐటీ కన్వీనర్ ఎం. వెంకటరమణ, డీ. వెంకటరమణ, పి.జేజుబాబు, పి. శ్రీనివాస్ తదితరులు పాల్గొన్నారు.

బాలలు చట్టాలు తెలుసుకోవాలి

రాష్ట్ర బాలలహక్కుల కమిషన్ చైర్‌పర్సన్ హైమావతి



విశాఖసిటీ,న్యూస్‌లీడర్: నేటి బాలలంతా వారి హక్కులు, వాటి పరిరక్షణ కోసం ఖచ్చితంగా తెలుసుకోవాలని రాష్ట్ర బాలల హక్కుల కమిషన్ చైర్‌పర్సన్ గంటా. హైమావతి తెలిపారు. సోమవారం వైఎం సీఏలో చైల్డ్ రైట్స్ అండ్ యు సంస్థ ఆద్వ ర్యంలో ఏర్పాటు చేసిన అవగాహన కార్య క్రమానికి ముఖ్యఅతిధిగా విచ్చేశారు. ఈసందర్భంగా ఆమె మాట్లాడుతూ బాలల హక్కుల పరిరక్షణకోసం సిఆర్‌వై సంస్థ చేస్తున్న కృషి అభినందనీయమన్నారు. ప్రతిఒక్కరూ బాలల హక్కుల పరిరక్షణను సామాజిక భాద్యతగా తీసు కోవాలన్నారు. రాష్ట్ర వ్యాప్తంగా ఈసంస్థకు 227 భాలల సంఘానున్నాయని వీటిలో 11వేల మంది బాలలు వున్నా రన్నారు. గ్రామీణప్రాంతంలో పిల్లల మనోవికాసానికి, ఆత్మ స్థైర్యం నింపడానికి, వారి హక్కులు తెలుసుకోవడానికి, పిల్లల్లో నాయకత్వ లక్షణాలు పెంపొందించడానికి సంస్థ కృషి చేస్తుంద న్నారు. ఈకార్యక్రమానికి విజయ నగరం, చిత్తూరు, కృష్ణా, తూర్పు గోదావరి, శ్రీకాకుళం జిల్లాలనుంచి 40 మంది హాజరయ్యారన్నారు. ఈసంస్థ నిర్వహణకు 2 లక్షల మంది దాతలున్నారని తెలిపారు. భవిష్యత్తులో విశాఖజిల్లాలో బాలల సంఘం ఏర్పా టుకు చర్యలు తీసు కుంటు న్నామన్నారు.

చంద్రబాబు వైఖరి సరికాదు

విశాఖపట్నం, న్యూస్‌లీడర్: రాష్ట్రాభివృద్ధిపై టీడీపీ నేతలకు చిత్తశుద్ధి ఉంటే ముఖ్యమంత్రి చంద్రబాబుతో సహా, అంద రూ పదవులకు రాజీనామా చేసి పోరాడాలని వైకాపా రాష్ట్ర అధికార ప్రతినిధి కొయ్య ప్రసాద్ రెడ్డి అన్నారు. జగదాంబ దరి పార్టీ కార్యాలయంలో సోమవారం ఏర్పాటుచేసిన విలేకరుల సమావేశంలో ఆయన మాట్లాడుతూ గత నాలుగేళ్లుగా మిన్నకుండి, ఇప్పుడు కేంద్రంతో పోరాడుతున్నట్లు టీడీపీ నేతలు నటిస్తున్నారని ఆరోపించారు. ఇప్పుడు ఏం మాట్లాడు తారని ప్రశ్నించారు. కల్లబొల్లి మాటలు చెబితే ప్రజలు నమ్మే స్థితిలో లేరన్నారు.

రాష్ట్రాభివృద్ధికై, ప్రత్యేక హోదా కోసం వైకాపా రాజీలేని పోరాటం సాగిస్తోందని తెలిపారు. ఈ విలేకరుల సమావేశంలో పార్టీ రాష్ట్ర కార్యదర్శి రొంగలి జగన్నాథం, అదనపు కార్యదర్శి పక్కి దివాకర్, ఉత్తర నియోజకవర్గ సమన్వయకర్తలు సత్తి రామకృష్ణ రెడ్డి, నసవల చంద్రమౌళి, నగర మహిళా అధ్యక్షురాలు గరికిన గౌరి, తదితరులు పాల్గొన్నారు.

సంచలన వార్తాపత్రిక
లీడర్
ఎడిటోరియల్
విశాఖపట్నం
మంగళవారం 13-2-2018

పంచాంగం

శ్రీ హేవళంబి నామ సంవత్సరం, ఉత్తరాయణం, శిశిరఋతువు మాఘమాసం శుక్లపక్షం

బ.త్రయోదశి రా.10:36 వరకు
ఉత్తరాషాఢ (మర్నాడు సూ.ఉ.ముందు) తె.4:45 వరకు
వర్జ్యం ప.10:48 నుండి 12:37 వరకు
దు.ము: రా. 10-52 నుండి 11-47 వరకు
రా.కా: మ. 2-58 నుండి 4-33 వరకు

వాల్‌మార్ట్‌కు రాచమార్గం

వాల్‌మార్ట్ 'చొరబాటు'కు మన్మోహన్ సింగ్ ప్రధాన మంత్రిత్వంలోని కాంగ్రెస్ ప్రభుత్వం తలుపులు బార్లా తెరిచింది. చొచ్చుకొని రావడానికి వీలుగా నరేంద్ర మోదీ ప్రధాన మంత్రిత్వంలోని భారతీయ జనతాపార్టీ ప్రభుత్వం 'రాజ పథాన్ని' నిర్మిస్తోంది! 2012వ సంవత్సరానికి పూర్వం దొడ్డిదారుల గుండా మన 'చిల్లర వ్యాపార' రంగంలోకి చొరబడిన ఈ అమెరికా వారి 'బహుళ జాతీయ వాణిజ్య సంస్థ'- మల్టీ నేషనల్ కంపెనీ- ఆ తరువాత చట్టబద్ధమైన 'ప్రధాన ద్వారం' గుండానే దేశంలోకి చొరబడింది. చిల్లర వ్యాపార రంగంలో విదేశీయులు పెట్టుబడులను పెట్టడానికి మన్మోహన్ సింగ్ ప్రభుత్వం అనుమతి ఇవ్వడం ఇందుకు కారణం. అంతకుపూర్వం 'వాల్‌మార్ట్', ఫ్రాన్స్ వారి 'క్యారీఫోర్' వంటి సంస్థలు మన దేశంలోని సంస్థలతో సక్రమంగాను, అక్రమంగాను అనుసంధానం ఏర్పరచుకొని చిల్లర వ్యాపారాన్ని కొల్లగొట్టాయి. 2012 తరువాత 'వాల్‌మార్ట్' స్వయంగా దేశమంతటా పెద్ద పెద్ద చిల్లర దుకాణాలను తెరుస్తోంది. ఇప్పుడు భారతీయ 'కంపెనీ' సంస్థల్లో భారీగా పెట్టుబడులను పెట్టడం ద్వారా, భారతీయ సంస్థలనే కొనుగోలు చేయడం ద్వారా చిల్లర వ్యాపారాన్ని అదుపు చేయాలన్న వ్యూహాన్ని వాల్‌మార్ట్ అమలు జరుపుతోందట! ఫ్లిప్ కార్ట్' అనే భారతీయ 'కంపెనీ' సంస్థను స్వాధీనం చేసుకొనడానికి 'వాల్‌మార్ట్' పద్ధెనిమిది నెలలుగా చేస్తున్న ప్రయత్నాల గురించి ప్రస్తుతం ప్రచారమౌతోంది.ఫ్లిప్ కార్ట్' సంస్థలో ఇదివరకూ పెట్టుబడులను పెట్టిన సంస్థల 'వాటా'లన్నింటినీ అధిక మూల్యం చెల్లించి కొనుగోలు చేయడానికి 'వాల్ మార్ట్' యత్నిస్తోందట! ఈ కొనుగోలు ప్రక్రియ కారణంగా గత ఏడాది అరవై ఐదు వేల కోట్ల రూపాయల విలువైన ఫ్లిప్‌కార్ట్' వాటాలు, ఆస్తుల విలువ ఈ ఏడాది లక్షా ముప్పయి వేల కోట్ల రూపాయలకు చేరే అవకాశం ఉందట! ఇలాంటి 'కృత్రిమ' అభివృద్ధి దేశంలో ధరలను, ద్రవ్యోల్బణాన్ని పెంచడానికి దోహదం చేస్తుంది. 'వాల్ మార్ట్' విస్తరణ కేవలం ప్రతీక మాత్రమే. వివిధ సంపన్న దేశాల బహుళ జాతీయ సంస్థలు మన దేశంలోకి చొరబడిపోతున్నాయి. స్వదేశీయ సంస్థలు మూతపడుతున్నాయి. మన ఆర్థిక వ్యవస్థపై విదేశీయుల పట్టు బిగిసిపోతుండడం 'ప్రపంచీకరణ' ఫలితంగా ఏర్పడిన 'స్వేచ్ఛా వాణిజ్యం'- మార్కెట్ ఎకానమీ. భారతీయ జనతా పార్టీ 1990వ దశకంలో ప్రతిపక్షంలో ఉండిన సమయంలో 'ప్రపంచీకరణ'ను వ్యతిరేకించింది. 1998 తరువాత 2004 వరకూ అధికారం చెలాయించిన కాలంలో 'ప్రపంచీకరణ'ను వ్యవస్థీకరించింది. 2014 మే 26వ తేదీకి పూర్వం 'భాజపా' చిల్లర వ్యాపారంలో విదేశీయుల పెట్టుబడులను వ్యతిరేకించింది. గత మూడున్నరేళ్ల పాలనలో 'చిల్లర వ్యాపారం' నుంచి విదేశీయ సంస్థలను వెళ్లగొట్టడానికి 'భాజపా' ప్రభుత్వం చేసింది సున్న! 'ఏకవస్తు ముద్రల' సింగిల్ బ్రాండ్- చిల్లర వ్యాపారంలో విదేశీయులు వందశాతం పెట్టుబడులను పెట్టడానికి 2011లోనే మన్మోహన్ సింగ్ ప్రభుత్వం వీలు కల్పించింది. కానీ, ఇలా విదేశీయ సంస్థలు మన దేశంలో చిల్లర వ్యాపారంలో పెట్టుబడులను పెట్టడానికి ముందుగా మన ప్రభుత్వం నుంచి అనుమతి తీసుకోవలసి ఉండేది. ఈ అనుమతి అవసరం లేదని యథేచ్ఛగా ఆటోమేటిక్ రూట్- విదేశీయ సంస్థలు మన 'ఏకవస్తు ముద్రల' చిల్లర వ్యాపారంలోకి చొరబడి పోవచ్చునని గత జనవరిలో మోదీ ప్రభుత్వం నిర్ధారించింది. 'సంస్కరణ'లకు ఇది 'మచ్చుతునక' మాత్రమే.. విదేశాల నుంచి వివిధ రంగాలకు పెట్టుబడులు తరలివస్తుండడం వల్ల మన దేశంలోని జనానికి ఉపాధి ఉద్యోగ అవకాశాలు పెరుగుతున్నట్టు కేంద్ర, రాష్ట్ర ప్రభుత్వాలు ఊదరగొడుతున్నాయి. ఉత్పత్తులు పెరిగి ఎగుమతులు పెరిగి 'విదేశీయ వినిమయ ద్రవ్య' పరిమాణం పెరుగుతుందట, విదేశీయ వాణిజ్యంలో మనకు ఏర్పడిన లోటు క్రమంగా తగ్గి మిగులు ఏర్పడుతుందట! ఈ 'సిద్ధాంతం' ప్రపంచీకరణ మొదలైన తరువాత గత పాతికేళ్లలో ఆచరణలోకి రాకపోవడం విశ్వత వాస్తవం. గత పదిహేనేళ్లలో విదేశీయ వస్తువులు ప్రధానంగా చైనీయ ఉత్పత్తులు మన దేశంలోకి ఇబ్బడి ముబ్బడిగా తరలి వస్తుండడం ఈ కఠోర వాస్తవం. దీపాలు- లాంటెరన్స్- దీపం బుగ్గలు- బల్బులు- పొయ్యి వెలిగించుకొనే పరికరాలు- లైటర్స్- గాలిపటాల దారం, వినాయకుని ప్రతిమలు, లడ్డూలు.. ఇవన్నీ కూడ చైనా నుంచి మన ఇళ్లలోకి చేరిపోవడం ప్రపంచీకరణ. కొత్తగా ఎంతమంది 'బహుళ సంస్థల' ఉద్యోగాల్లో చేరుతున్నారు? 'బహుళ సంస్థల' చిల్లర వ్యాపారం వల్ల ఎంతమంది చిట్టి వ్యాపారులు తమ దుకాణాలను మూసుకుంటున్నారు? ప్రభుత్వాల వద్ద లెక్కలున్నాయా? విదేశీయ నిధులతో కాక స్వదేశీయ నిధులతో ప్రగతిని సాధిస్తామని 2014 లోక్‌సభ ఎన్నికల ప్రచారంలో 'భాజపా' వారు హోరెత్తించారు. ప్రభుత్వరంగ విమానయాన సంస్థ- ఎయిర్ ఇండియా-లో సగం వాటాలను విదేశీయ విమానయాన సంస్థలకు అమ్మేస్తారట! సంస్కరణలకు ఇదో మచ్చుతునక! ఉక్కు, సిమెంటు, ఇంధనం చమురు, ఇంధన వాయువు, విద్యుత్, బొగ్గు వంటి మౌలిక పారిశ్రామిక ఉత్పత్తులను పెంచడానికి వీలుగా ఈ మౌలిక రంగాల్లో మాత్రమే విదేశీయ పెట్టుబడులను అనుమతిస్తామని 1994-1996 సంవత్సరాల మధ్య అప్పటి ఆర్థిక మంత్రి మన్మోహన్ సింగ్ వాగ్దానం చేయడం చరిత్ర. కానీ అప్పటి నుంచి ఇప్పటి వరకూ ఈ మౌలిక రంగాలకు విదేశాల నుంచి లభించిన నిధుల విలువ ఎంత? ఇతరమైన అనవసర రంగాలకు లభించిన విదేశీయ సంస్థల పెట్టుబడుల విలువ ఎంత? మౌలిక రంగాలకు లభిస్తున్న పెట్టుబడుల కంటే ఇతర రంగాలకు లభిస్తున్న పెట్టుబడుల విలువ యాభయి రెట్లు అధికంగా ఉందన్నది ధ్రువపడని ప్రచారం!


రామతీర్థ
9849200385



గురువుల నుంచి జ్ఞానం - ప్రజల నుంచి పాఠాలు

ఒక చిన్న ఊళ్ళో, ఏ స్తోమతలేని తక్కువ ఆదాయపు కుటుంబంలో నేను పెరిగాను, చుట్టుపక్కల ప్రజల వేదన, అవస్థలూ గమనిస్తూ, అప్పట్లో నాకు సమాజాన్ని నడిపించేవీ, వేరు చేసి విడగొట్టేవీ అయిన రాజకీయాలు గానీ, సామాజిక ఆర్థిక శక్తులు కానీ ఏమీ తెలీవు. లక్షలాది మంది తరుణ వయస్కులకు మల్లే, దారిద్ర్య రేఖకు కొద్దిగా ఎగువ బతుకుతూన్న నాకు సహజంగానే సాంఘిక విషయాల పై అభూత కల్పనలు అంటే ఎక్కువ ఆకర్షణగా ఉండేది.

సరిగా స్ఫుటంగా, స్పష్టంగా లేని మా పూర్వీకుల రేఖా మాత్ర వివరాల వల్ల నేను పెద్దగా చరిత్ర బరువు బరువులను మోయలేదు. నా కలలు కనేందుకు, నా చిన్న గూళ్ళు కట్టుకోవడానికి నాకు ఆటవిడుపు ఉండేది. అదే అలా క్రమేపీ ఒక దిట్టమైన నిర్మాణంగా దానంత అదే వృద్ధి చెందింది. మొదట్లో నాకు తమాషా గొలిపే భ్రమలుండేవి, జీవితం పట్లా, అలాగే కవిత్వంలో తొలి పాపాయి నడకల వేళలో. అలా ఒక దశాబ్దం పట్టింది నాకు జీవితపు స్ఫూర్తి కి వ్యతిరేకంగా చేస్తున్నదే. అప్పట్లో మా అమ్మను అడుగుతుండే వాడిని, "అమ్మా ! ఎందుకు ఎంతో శాంతి ప్రేమికులైన మన దేవతలు ఇలా ఎన్నో ఆయుధాలు ధరించి ఉంటార"ని. మా నాన్న నన్ను ఎప్పుడూ ఈ ప్రశ్న విషయమై క్షమించలేదు. కవిగా, మనిషిగా నాకూ ఒక మతం ఉంది అలా నేను దాన్ని పిలవగలిస్తే. అది స్వేచ్ఛ. పక్షులు ఆకాశానికి చెందినట్టుగా, చేపలు నీటికి చెందినట్టుగా, గొర్రెలు నేలకు చెందినట్టుగా, కవిగా, నేను ప్రజలకు, భారత దేశ ప్రజలకు, నా దేశ జనులకు చెందిన వాడ్ని. ఈ దేశాన్ని ప్రేమించే స్వేచ్ఛ నాకుండాలని నేను గట్టిగా భావిస్తాను. అసలు నీవు చెప్పే కళ కనుక ఏదో ఒక నైతిక నాడిని తాకలేక పోతే, అదసలు జీవితాలను మార్చగల, ప్రభావితం చేయగల శక్తి గల కళ కానే కాదు. ఆ మేరకు నా కవిత్వం నీట మునిగిపోతున్న మానవుడికి ఒక ఆలంబన తాడుగా, అలా విపత్కర స్థితిలో ఉన్న దేశానికి ఆసరాగా ఉపయోగపడాలన్నదే నా విశ్వాసం.

మనుషులు వేల ఏళ్లుగా ప్రవక్తలు బోధించిన సన్మార్గం, సువార్త, దివ్యాదేశ మంజరి ఇలా ఎన్ని ఉన్నప్పటికీ, ఒకరు ఇతరులను కత్తులకు, కక్షలకు ఎర చేసుకోవడం జరుగుతూ వస్తున్నదే. ప్రస్ఫుటమూ, ఉజ్వలమూ అయిన భారతీయ చింతనామృత అంశ " "అనిశంస" ఏ గంగలో, ఏ సింధులో కొండలు తిరిగి తారసిల్లుకుండు గాక.

బాధ్యులు మౌనంగా ఉంటే, ఉపదేశ ఉద్దేశ అధిపత్యాలు వాటి ఘోష బిగ్గరగా, విభజించే భాషలో వినిపిస్తున్నాయి.

ఎంతగానో చెప్పబడే ఏడు పదుల ఏళ్ల స్వాతంత్ర్యం తరువాత ఇంకా ఎందరో కోట్లాదిగా, వారు శతాబ్దాలుగా పడుతున్న బాధలే పడుతున్నారు. ఈ జాతి దురవస్థ మనలో సృజనాత్మక, మేధాపరమైన స్పందనలు కల్గించ లేకపోతే, మన సమష్టి సామాజిక చింతనలోనే ఏదో తీవ్ర లోపం ఉన్నట్టుగా నాకు తోస్తుంది. వ్యవస్థ చక్కగా ఉన్నది, ఏ సవరింపు అవసరం లేదు అన్నది చాలా అభ్యంతరకరమైన ఆలోచన అని నాకు అనిపిస్తుంది.

ప్రమాద ఘంటిక, అదే అలారం బెల్ బిగ్గరగానే మోగుతున్నది అందరికీ వినిపించేలా. సరైన చింతనా బాధ్యత గల శ్రేణులు వారి సౌఖ్య పరిధుల్లోంచి ముందుకొచ్చి, కాళ్ల కింద నేల చేస్తున్న శబ్దాలను అనుభూతి చెందాల్సిన సమయం ఇది. డాక్టర్ బాబాసాహెబ్ అంబేద్కర్ మనకు అందచేసిన ప్రజాస్వామ్య పవిత్ర సంపుటి భారత రాజ్యాంగం. అదేమీ, వట్టి మాటల

సామాన్య ప్రాథమిక గణితం అర్థం కావడానికి. నా కథ, నీటిలో మెల్లని కలకలాలు పెను కెరటాలుగా మారిన కథ. ఈ అవకాశాన్ని ఉపయోగించుకుంటూ, నా ముందర ఉబుకుతున్న చిన్న సముద్రాలతో కొన్ని ఆలోచనలు పంచుకుందామన్నదే నా తలపు.



నా గురించి కొద్దిగా మీకు తెలపాలంటే, మా పూర్వీకులు పలనాడు నుంచి వచ్చారు. పలనాడు అంటే, ఆంధ్రప్రదేశ్ లో తెలుగు నాట రాజ్యాధికారాల కోసం, దాయాదుల మధ్య మహాభారత గాథ వంటిది జరిగిన ప్రాంతం. అంతా రాతిగొట్టు బంజరు నేల కృష్ణా నది లోతట్టు తీరాన ఉన్న ప్రాంతం. నేను పుట్టినప్పుడు ఆ చిన్న టౌన్ మంత్రసాని నెమ్మదిగా మెత్తటి ఒళ్ళంతా ఉన్న పురిటి నెత్తుటి తడి తుడిచి, కనులు అరమూతలుగా ఉన్న నన్ను మా అమ్మకి అందిస్తూ, చెప్పిందా మా అమ్మకి చెవిలో, " చూడమ్మా - ఒక కవి పుట్టాడు నీ కడుపున" అని. నలభై ఏళ్ల కిందట నేను ఈ కవిత్వం రాయడం అనే ఒక తలబరువుల శ్రమతో ప్రేమలో పడినది మొదలు అసలు తెరిపి లేకుండా ఉన్నది. అలాగే విరామమూ, విశ్రాంతి కూడా లేవు. మనసు కనుక నిరంతరం ఆందోళనా దోలనంలో లేకుంటే నువ్ అసలు కవివే కావు అనిపిస్తుంది నాకు ఇన్నాళ్ల కవిత్వ ప్రయాణంలో పది పుస్తకాలు ప్రచురణ చేశాక. పాఠశాల, కాలేజీ చదువులప్పుడు నాకు దిట్టమైన గురువులు సంస్కృత చంధస్సు నేర్పారు, నేను నేర్చిన ఆ పాఠాలన్నీ ఒక ఎత్తు కాగా నిజమైన చదువు నాకు సమాజంతో నా అంతశ్చర్య, ప్రజల్తో కలుస్తూ నేర్వడం వల్ల వచ్చింది. భూమి మొత్తంలో రాజకీయ స్వభావం లేనిది ఏదీ ఉండదు, అది పురాణాలైనా, పవిత్ర గ్రంథాలైనా అని నేను తెలుసుకున్నాను. దేవుడంటూ ఉంటే కనుక విష్ణు, అల్లాహ్ క్రీస్తు, బుద్ధ, వారి పేరు ఏదైనా సరే భగవంతుడి పేరు మీద హింస నిజానికి భగవంతుడి మునిగి పోయిందో మరి? 'ఎవరు నాటారో, వారు తినాల్సిందే' అన్నారు పద్దెనిమిదో శతాబ్దపు సూఫీ తత్వవేత్త షా ఇనాయత్. ఇది ఫ్రెంచ్ విప్లవానికి ముందరే ఈయన పలికిన వివేక వాణి. ఇది చెప్పేందుకే మనలో చాలా మంది కవిత్వం, కథలూ వగైరా రాస్తూ, కలలు కంటూ ఉంటాము, ఎంతలా ప్రపంచం ఇవేమీ తనకసలు పట్టనట్టు ఉన్నప్పటికీ. నేను దిటవు దీరిన మనసు గల వాడ్ని కాకపోవచ్చును, అలాగే నేను పెద్దగా అహంకరించి ఆర్భాటాలు చేసి ఉండక పోవచ్చును, కొందరు నా మిత్రుల వలె నేను సభల్లో ఉద్ధృత ప్రసంగాలు చేసే దక్షత గలిగి ఉండకపోవచ్చును, కానీ నేను మానవ సముద్ధరణ పట్ల, ఆ విషయమై పేద ప్రజలకు గల అవకాశాలు, హక్కుల పట్లా పూర్తి నిబద్ధుడ్ని. ఇంకా మనం మన మనసుల్ని మోసపుచ్చుతూ, అంతరాత్మలను తోసి పుచ్చుతూ, జీవనానంతర అభూత కల్పనల్లో తలమునుకలవుతూ, స్వీయ వ్యామోహ వ్యవహారాలో గనుక పడి ఉండి పోయామా, నిరంతర ప్రశ్న ఆధారిత వాదోపవాద సంప్రదాయ భారతీయ సాంప్రదాయ గవేషణ కు దూరమై, మన తరువాతి తరాలకు ఒక అదిమ డైనోసార్ యుగాల జూరాసిక్ పురాతన కాలానికి దారి చూపిన వాళ్ళమవుతాము. జైన కాలపు అవిశ్వాసులకి జీవించే హక్కు లేదంటూ ఎలా ఆ మధ్య యుగాల్లో బలిగొన్నారో అటువంటి కాలానికి మళ్లిన వాళ్ళం అవుతాము. అర్థాకలితో నిదురించే ఈ దేశానికి పీడకలలుగా సైతం ఊచకోత విద్వేషా




దాబుసరి అలంకార ప్రాయ రచన కాదు. మనం రచయితలుగా అక్షరం పై విశ్వాసం గల వారం అందరమూ, ఈ దేశ పేద ప్రజానీకంతో కలిసి కోరుతున్నదల్లా, రాజ్యాంగ స్ఫూర్తిని నిలబెట్టమని. ఒక బాధ్యతాయుత పౌరునిగా, కర్తవ్య నిష్ఠ గల కవిగా, లక్ష్యాలుగా ఏర్పరుచుతున్నావల్లా , ఎవరైతే ఈ దేశచరిత్ర నిర్మించారో, ఆ ప్రజల చరిత్ర మాత్రమే దిక్కు దిక్కులా దివ్య గీతాలై వినిపించేలా కవులు తమ కలాలు, గళాల ద్వారా దేశ వ్యాప్త బృంద గానం చేయాలని, చక్రవర్తుల, జహాపనాల రక్త సిక్త చరిత్రలు కాదని జన ప్రయోజన శంఖారావం చేయాలని. కవులు, రచయితలుగా, మనం కూడా ఈ భవిష్యత్ సహనశీల మహా నాగరిక సమాజ సౌధ నిర్మాణంలో ఒక ఇటుకగా, మన కళాత్మక శక్తియుక్తులను "మేము సైతం" అంటూ సమర్పణ చేయాలని. అలా చేయడం ద్వారా, రేపటి పౌరులకు, కనీస జీవన వసతులు, ఆధారాలు, వనరులు, విద్య, ఆరోగ్యం, ఉపాధి, తగు ఉడుపులు, తినేందుకు తిండి, పని చేసేందుకు కండ ఉండే సమాజంగా వారు నిలబడ్డానికి, అన్నిటికన్నా ప్రాణప్రదమైనదిగా వారు ఆలోచించే, మాట్లాడే స్వేచ్ఛను కాపాడు కోగలగడానికి, తగు సాంఘిక వాతావరణాన్ని మనం కల్పించాలి. జీవన స్వేచ్ఛ అంటే ఇదీ నా తలపోత. భారత దేశం అంటే ఇదీ నా భావన. మీ అందరికీ ధన్యవాదాలు.



(12.02.2018న ఢిల్లీలో సాహిత్య అకాడెమీ అవార్డ్ స్వీకార ప్రసంగ అంశాలు)
-దేవిప్రియ (ఆంగ్ల రచనకు రామతీర్థ అనువాదం)

బుద్ధుడు సందేశాలు

సత్యం మహా మహిమాన్వితమైనది



నేను రాజును కావాలనేది నా మొదటి కోరిక, అది నెరవేరింది. నేను పరిపాలించేటప్పుడు పరిపూర్ణ జ్ఞాని అయిన బుద్ధుడు భూమి మీద అవతరించాలని, నా రాజ్యాన్ని సందర్శించాలని వాంఛించాను. నా రెండవ కోర్కె కూడా నెరవేరింది. ఆయనను సన్మానించాలనే నా మూడవ కోర్కె కూడా తీరింది. మహా జ్ఞాని అయిన బుద్ధుడు నాకు తన సిద్ధాంతాన్ని ఉపదేశించాలనుకొన్నాను. అదీ ఇప్పుడు నెరవేరింది. అన్నింటికంటె పెద్ద కోర్కె ఐదోది. బుద్ధుడు బోధించిన సిద్ధాంతాన్ని నేను గ్రహించాలనుకొన్నాను. అదీ సిద్ధించింది. "మహాప్రభూ! తథాగతుడు ప్రవచించిన సత్యం మహా మహిమాన్వితమైనది. మా స్వామి బుద్ధుడు తలక్రిందులైన దాన్ని తిన్నగా నిలబెట్టాడు. దాగివున్న దానిని వెలికి తీశాడు. తప్పుదారి పట్టిన వానికి సరియైన దారి చూపించాడు. చీకటిలో దీపం వెలిగించి కళ్ళున్న వాళ్లకు అన్నీ కనబడేటట్లు చేశాడు. నేను బుద్ధుని శరణు గోరుతున్నాను. ధర్మాన్ని ఆశ్రయించుతున్నాను. సంఘమే నాకు శరణ్యం." బింబిసారుడు అలా మూడు ప్రమాణాలు చేసి బౌద్ధుడయ్యాడు. తథాగతుడు తన వివేక విజ్ఞానాలను ఉపయోగించి అమితమైన తన ఆధ్యాత్మిక శక్తిని ప్రదర్శించాడు. అక్కడికి వచ్చిన వారందరి మనస్సులను జయించి, ఐక్యపరిచాడు.

దిన ఫలాలు

మంగళవారం -13-2-2018

మేషం: జాయింట్ వెంచర్లు, ఉమ్మడి వ్యాపారాలు సజావుగా సాగుతాయి. ఉద్యోగస్తులకు ఒత్తిడి, పనిభారం అధికంగా ఉంటుంది. ఊహించని ఖర్చులు ఎదురవుతాయి.

వృషభం: రావలసిన ధనం అందకపోవటంతో ఒకింత నిరుత్సాహం తప్పదు. ఒక వ్యవహారం నిమిత్తం ప్రముఖులను కలుసుకుంటారు.

మిథునం: మీ ఆలోచనలు పలు విధాలుగా ఉంటాయి. స్టేషనరీ, ప్రింటింగ్ రంగాల వారికి అనుకూలత. ఉద్యోగస్తులకు అధికారులతో సమన్వయం లోపిస్తుంది.

కర్కాటకం: తలపెట్టిన పనులు వాయిదా వేస్తారు. బంధువుల రాకపోకలుంటాయి. ఆర్థిక లావాదేవీలు సమర్థంగా నిర్వహిస్తారు. మీ యత్నాలకు కుటుంబీకులు సహాయ, సహకారాలు అందిస్తారు.

సింహం: దంపతుల మధ్య కలహం తలెత్తుతుంది. మీపై సన్నిహితుల మాటల ప్రభావం అధికంగా ఉంటుంది. మీ సంతానం వైఖరి చికాకు కలిగిస్తుంది.

కన్య: గృహోపకరణాలు అమర్చుకుంటారు. బ్యాంకింగ్ వ్యవహారాలలో మెలకువ వహించండి. నూతన ఉద్యోగ యత్నాలు ఫలిస్తాయి. పారిశ్రామిక రంగాల వారికి ప్రోత్సాహకరం.

తుల: ఉపాధ్యాయులకు విద్యార్థుల వల్ల సమస్యలు తలెత్తే ఆస్కారం ఉంది. జాగ్రత్త వహించండి. చిన్నారులకు బహుమతులు అందిస్తారు.

వృశ్చికం: కొబ్బరి, పండ్ల, పూల వ్యాపారులకు లాభదాయకం. వృత్తుల వారికి నిరుత్సాహం తప్పదు. ప్రణాళికాబద్ధంగా వ్యవహరించి అనుకున్నది సాధిస్తారు.

ధనస్సు: కోర్టు వ్యవహారాలు వాయిదా పడే సూచనలున్నాయి. భాగస్వామ్య వ్యాపారాల విషయంలో ఏకాగ్రత, పెద్దల సలహా పాటించటం క్షేమదాయకం.

మకరం: స్త్రీల కళాత్మకతకు, నైపుణ్యతకు మంచి గుర్తింపు, ప్రోత్సాహం లభిస్తాయి. చెల్లింపులు, షాపింగ్ వ్యవహారాలలో మెలకువ వహించండి.

కుంభం: హామీలు, మధ్యవర్తిత్వాలకు దూరంగా ఉండటం క్షేమదాయకం. కష్ట సమయంలో సన్నిహితులకు అండగా నిలుస్తారు. నిర్మాణ పనులు, మరమ్మత్తులలో ఏకాగ్రత వహించండి.

మీనం: మీ దైనందిన కార్యక్రమాలు సజావుగా సాగుతాయి. ప్రముఖులతో సంప్రదింపులు జరపుతారు. దైవ కార్యాలలో చురుకుగా వ్యవహరిస్తారు.

ఆరోగ్యం



మన శరీరానికి పోషకాలను అందించే ముఖ్య ఆహార పదార్థాల్లో పెసలు కూడా ఒకటి. పప్పు ధాన్యాల జాతికి చెందిన పెసలలో విటమిన్లు, మినరల్స్, ప్రోటీన్స్ అధికంగా ఉంటాయి. దీంతోపాటు ఫైబర్ వీటిలో అధికంగా ఉంటుంది. పెసలను

మొలకెత్తిన పెసలను తింటే కలిగే లాభాలివే

మొలకెత్తిన గింజల రూపంలో నిత్యం తీసుకుంటే అవి మన ఆరోగ్యానికి ఎంతో మేలు చేస్తాయని చెబుతున్నారు న్యూట్రిషనిస్టులు. ఈ క్రమంలో మొలకెత్తిన పెసలను రోజూ తీసుకోవడం వల్ల కలిగే లాభాలను గురించి ఇప్పుడు తెలుసుకుందాం. మొలకెత్తిన పెసలలో అధికంగా ఉండే డైటరీ ఫైబర్ బరువు తగ్గించేందుకు, కొవ్వును కరిగిం చేందుకు, చెడు కొలెస్ట్రాల్‌ను నిర్మూలించేందుకు ఎంతగానో ఉపయోగపడుతుంది. వీటిని కొద్దిగా తీసుకున్నా కడుపు నిండిన భావన కలుగుతుంది. దీంతోపాటు ఎక్కువ సేపు ఉన్నా ఆకలి వేయదు. ఇది బరువు తగ్గేందుకు దోహదపడుతుంది. అంతేకాకుండా మలబద్ధకం కూడా తొలగిపోతుంది. వాపులు, నొప్పులను తగ్గించే యాంటీ ఇన్‌ఫ్లామేటరీ గుణాలు వీటిలో అధికంగా ఉన్నాయి. అదేవిధంగా విటమిన్ ఎ, బి, సి, డి, ఇ, కెలు, థయామిన్, రైబోఫ్లేవిన్, ఫోలిక్ యాసిడ్, ని యాసిన్, విటమిన్ బి6, ఫాంటోథెనిక్ యాసిడ్‌లు వీటిలో ఎక్కువగానే ఉన్నాయి. ఇవి శరీర పెరుగుదలకు, కణజాలాల నిర్మాణానికి ఉపయోగపడతాయి.

చరిత్రలో ఫిబ్రవరి 13

1913 : సుప్రసిద్ధ పండితుడు గట్టి లక్ష్మీనరసింహ శాస్త్రి జననం (మ.1997).

1911 : నవీన ఉర్దూ కవి ఫైజ్ అహ్మద్ ఫైజ్ జననం (మ.1984).

1914 : సీనియర్ కమ్యూనిస్టు నాయకుడు మాదాల నారాయణస్వామి జననం (మ.2013).

1930 : ఆర్యసమాజ్ కు చెందిన ప్రముఖ నాయకుడు నూతి శంకరరావు జననం.

1931: న్యూఢిల్లీ భారతదేశ రాజధానిగా నిర్ణయించబడినది.

1971 : మొట్టమొదటి తెలుగు సినిమా కథానాయకి సురభి కమలాబాయి మరణం (జ.1907).

1974 : బ్రిటీష్ గాయకుడు-గేయరచయిత రాబీ విలియమ్స్ జననం.

1879 : స్వాతంత్ర సమరయోధురాలు మరియు కవయిత్రి సరోజినీ నాయుడు జననం (మ.1949).



ఈ దేశం బానిస తనం నుంచీ, నియంతృత్వ సంకెళ్ల నుంచీ విముక్తి పొంది నాది, నేను అన్న భావంతో అఖిల భారత ప్రజానీకం స్వేచ్ఛా, స్వాతంత్ర్యాలతో జీవించాలన్నదే వారి మహత్తర ఆశయం. అటువంటి పూజనీయులైన పురుషులే కాక, భారత మహిళలు ఏ రంగంలోనూ, తీసిపోరని నిరూపించిన వీర మహిళలు మన దేశంలో చాలా మంది పుట్టారు. అటువంటి వారిలో సరోజినీ నాయుడు కూడా ఒకరు. సరోజిని నాయుడు మంచి రచయిత్రి. పద్య రచయిత. ఈమె క్రీ.శ. 1879 వ సంవత్సరం ఫిబ్రవరి నెల 13 వ తేదీన హైదరాబాద్లో జన్మించారు. వీరిది బెంగాలీ బ్రాహ్మణ కుటుంబం. ఈమె తండ్రి డా. అఘోరనాథ్ చటోపద్యాయ, తల్లి శ్రీమతి వరద సుందరి. అఘోరనాథ్ చటోపాధ్యాయగారు హైదరాబాదు కాలేజికి, (అనగా నేటి నిజాం కాలేజీ) మొట్టమొదటి ప్రధానోపాధ్యాయుడిగా పనిచేసారు. తల్లి వరదాదేవి చక్కని రచయిత్రి. చిన్నతనం నుంచీ ఆమె బెంగాలీ భాషలో చక్కని కావ్యాలు, కథలు వ్రాయడం జరిగింది. తండ్రి అఘోరనాథ్ చటోపాధ్యాయ ఎనిమిది భాషలలో పండితుడు. సంస్కృతం, బెంగాలీ, ఉర్దూ, గ్రీకు, జర్మనీ, హిబ్రూ, ఫ్రెంచ్, ఆంగ్లం మొదలైన భాషలు ఆయనకు అనర్గళంగా వచ్చు. వీరు ఎడింబరో విశ్వవిద్యాలయంలో డాక్టరు పట్టాను పొందటం జరిగింది. సరోజినీ నాయుడు సద్ వంశంలో జన్మించటం వలనా, తల్లి దండ్రులు విద్యాధికులవటం వలన, ఆమెలో చిన్నతనం నుంచే కార్యదీక్షా, పట్టుదలా, విద్యపై తిరుగులేని సదభిప్రాయాలు ఏర్పడటం జరిగింది.

తిరుమల చరితామృతం

శరణాగతి - ముగింపు

ఎంత దగ్గరగా చూశాం? ఎంత ఖర్చు పెట్టి చూశాం? ఎన్ని సేవలు చేశాం? ఇవన్నీ మన పరిమిత పరిజ్ఞానంతో తృప్తి పడడానికి పనికొచ్చే విషయాలు. తిరుమల యాత్రచేస్తామని సంకల్పం చేస్తే కూడా పుణ్యమే అన్న పురాణ వాక్యం మరవరాదు. శ్రద్ధాభక్తులతో స్వామి పుష్కరిణిలో స్నానంచేసి స్వామివారి మహిమలు, పురాణాల నుంచి చదివో లేక 'తిరుమల లీలామృతం' పారాయణ చేసో, స్వామివారి ధ్యాసలోనే గడిపి, సాయంత్రం సహస్ర దీపాలంకార సేవలు, స్వామివారి ఉయ్యాల వైభవం చూసి, స్వామితో నాలుగు మాడవీథులలో తిరువీధి ఉత్సవంలో పాల్గొని, ఈ మధ్యకాలంలో మొదలుపెట్టిన పుష్కరిణి హారతి (సరస్వతీహారతి) దర్శించితే.. నా ఉద్దేశ్యంలో...వారినీ వీరినీ ఆశ్రయించి, విఐపిగా దర్శనానికి వెళ్లివచ్చిన వారికంటే ఎక్కువ భగవదనుగ్రహం కలుగుతుంది. భక్తి చేయడం మన వంతు.. అనుగ్రహించడం భగవంతుని వంతు. ఏప్రిల్ నెల (2013) లో 'స్వాతి' సంపాదకులు బలరాంగారు చెప్పిన మాట - "అనుకోకుండా పాలకమండలి అధ్యక్షులు బాపిరాజుగారు నుండి గురువారం టెలిఫోను వచ్చింది. 'రేపు అభిషేకంలో వస్త్ర సేవ చేసే అవకాశం వుంది. వచ్చేయండి' అని. స్వామి పిలుపుగా భావించి వెళ్లి అభిషేకదర్శనం, వస్త్ర సమర్పణ చేసుకొ చ్చానండి" తాను తన 'స్వాతి' వారపత్రికలో తిరుమల లీలామృతం', 'తిరుమల చరితామృతం' ప్రచురించే సేవ చేస్తున్నందుకే స్వామి వారి నుండి అనుకోకుండా పిలుపు వచ్చిం దేమో! అలా ఈ స్వామి చరితామృతం ప్రచురిం చడం ద్వారా ఆయన ఎంత పుణ్యం సంపాదిం చారో? లక్షల మందికి చదివి తెలుసుకొనే అవకాశం కల్పించడమే స్వామివారికి ఎనలేని సేవ చేసిన పుణ్యం. ఈ చరిత్ర కొత్తగా నేను రాసినదేమీ లేదు. 'స్వాతి' ఆధ్యాత్మిక పత్రిక కాకపోయినా, అదివరకెన్నడూ ఏ శీర్షికా ఇంత కాలం ప్రచురించిన దాఖలా లేకపోయినా, రెండు



సంవత్సరాలు (108 వారాలు) ఈ శీర్షిక నడపడం, బలరాంగారు ఏజన్మలో చేసిన పుణ్యమో! తిరుమల తిరుపతి దేవస్థానాల కార్యనిర్వహణాధికారిగా నేను చవిచూసిన వింత అనుభవాల సమాహారం సర్వసంభవామ్' (నాహంకర్తా) ను, ఐఏఎస్ అధికారిగా వివిధ దశలలో నేను చూసిన రాజకీయ - పరిపాలన విశేషాల పుస్తకం 'అసలేం జరిగిందంటే'ను, పురాణాలలో శ్రీనివాసుని గాథల కూర్పు 'తిరుమల లీలామృతం'ను, ఈ యుగంలో తిరుమల ఆలయ చరిత్ర కథనాలు కూర్పు- 'తిరుమల చరితామృతం'ను తనదైన శైలిలో మెరుగులుదిద్ది, పఠనాసక్తి పెంచేలా చేసిన ఆత్మీయుడు, 'ఆంధ్రప్రదేశ్ పత్రిక సంపాదకుడు గుండు వల్లీశ్వర్కి ప్రత్యేక ధన్యవాదాలు. ఈ 'తిరుమల చరితామృతం' భక్తులకు అందజేసే భాగ్యం భగవంతుడు నాకు కల్పించాడు.

నేను చరిత్రకారుడిని కాదు. సొంతంగా రాసిన విషయాలు తక్కువ. ఇతరుల గ్రంథాల నుండి, శిలాశాసనాల నుండి, తిరుమల తిరుపతి దేవస్థానాల కార్యనిర్వహణా ధికారిగా నాలుగు సంవత్సరాలు, అటు తర్వాత పాతికేళ్లకు పదవీ విరమణ చేశాక, త్రిసభ్య కమిటీ (వెయ్యికాళ్ల మండపం) అధ్యక్షునిగా ఆరు నెలలు దేవస్థానాల సలహాదారుగా ఆరు సంవత్సరాలు, ధార్మిక కౌన్సిలు అధ్యక్షు డుగా మూడు సంవత్సరాలు, రెండు ధార్మిక సదస్సుల సమన్వయకర్తగా, ఎందరో మఠాధిపతుల, పీఠాధిపతుల నుండి, ఆలయ అధికారుల నుండి, అర్చకుల నుండి, ఆచార్య పురుషుల నుండి, ఆగమ సలహాదారులనుండి, పండితుల నుండి నేను తెలుసుకొన్న విషయాలు సామాన్య భక్తులకు అందుబాటులోకి తేవటానికి చేసిన ప్రయత్నం ఇది. ఇందులో తప్పులు నావి. విషయమంతా చరిత్రకారులది. అనుగ్రహం చేయడం మా గురువుల ద్వారా భగవంతునిది.

నాహం కర్తా హరిః కర్తా
తద్పూజా కర్మ చాఖిలమ్
తథాపి మత్కృతా పూజా
తత్ప్రసాదేన నా అన్యథా!
'శ్రీకృష్ణార్పణమస్తు'

సంచలన వార్తాపత్రిక
లీడర్
అనకాపల్లి
విశాఖపట్నం
మంగళవారం 13-2-2018

క్రికెట్ పోటీలు ప్రారంభం

మల్కాపురం జీవీఎంసి 45 వార్డు హిందుస్తాన్ షిప్‌యార్డ్ గ్రౌండ్‌లో వి.హెల్ప్ చారిటబుల్ ట్రస్ట్ ఆధ్వర్యంలో క్రికెట్ పోటీలు వి.హెల్ప్ చారిటబుల్ ట్రస్ట్ చైర్మన్ ఆదారి హరి ప్రారంభించారు. ఈ పోటీలలో నాలుగు టీమ్స్ పాల్గొన్నారు.
– న్యూస్‌లీడర్, మల్కాపురం



దోమల దండయాత్ర

గబ్బుకొడుతున్న విజయరామరాజుపేట



విజయరామరాజుపేటలో వ్యర్థాలతో నిండి ఉన్న మురికికాలువ

తుమ్మపాల (అనకాపల్లి), న్యూస్‌లీడర్: అధికారులు చూస్తేనేమో దోమలపై దండ యాత్ర పేరుతో నిరంతరం ఏవో కార్యాక్రమాలు చేపడుతు న్నారు. అయితే ఆయా కార్యాచరణలు ఆరంభ శూరత్వానికే పరిమిత మైపోవడంతో దోమల నివారణ జరగడం లేదు సరికదా దోమలే జనాలపై నిత్యం దండ యాత్రకు దిగుతున్నాయి. పట్టణంలోని విజయరామ రాజుపేటలో కాలువల్లోని మురుగు పారకపోవడంతో ప్రజలపై దోమలు దండయాత్ర చేస్తున్నాయి. ప్రజలకు కంటి మీద కునుకు లేకుండా పగలు, రాత్రి అనే తేడా లేకుండా ప్రజలపై దండయాత్ర చేయడంతో అవస్థలకు గురవుతున్నారు. ఎప్పుడు ఏ వ్యాధి సోకుతుందోనన్న భయంలో ఉన్నారు.



కాలువలను శుభ్రం చేయకపోవడంతో కాలువల్లో పేరుకుపోయినా చెత్తా చెదారాలతో పాటు పూడికలు కూడా పేరుకుపోవడంతో ఎక్కడ నీరు అక్కడ నిల్వ ఉండిపోయి దోమలు ఉత్పత్తి అవుతున్నాయి. దోమల నివారణ కోసం కాయిల్స్, లిక్విడ్స్ వినియోగించినా ఫలితం ఉండడం లేదు. పారిశుధ్య కార్మికులు ఏదో నామమాత్రంగా వచ్చి కాలువల్లో పేరుకుపోయిన చెత్తను కంటితుడుపుగా తీసి వెళ్లిపోతున్నారే తప్ప పూర్తిస్థాయిలో కాలువల్లో ఉన్న వ్యర్థాలను తీయక పోవడంతో ఎక్కడ నీరు అక్కడే నిల్వ ఉండిపోతుందని స్థానికులు వాపోతు న్నారు. అలాగే కాలువల్లో తీసిన వ్యర్థాలను సకాలంలో తరలించకపోవడం తో అవి తిరిగి కాల్వల్లోకి చేరిపోతున్నాయి. కొత్తగా నిర్మించే కాలువల్లో కూడా నీరు సక్రమంగా పారకపోవడం, అలాగే కాలువల్లోని వ్యర్థాలు కూడా సకాలంలో పారిశుధ్య కార్మికులు తీయకపోవడంతో అవి రోజురోజుకి పేరుకుపోవడంతో వాటి నుంచి వచ్చే దుర్గంధంతో పాటు దోమల బెడద పెరిగిపోతోందని స్థానికులు వాపోతున్నారు. ఇప్పటికైనా అధికారులు స్పందించి కాలువల్లో పేరుకుపోయిన వ్యర్థాలను, పూడికలను తొలగించి వ్యాధులు సోకకుండా చర్యలు తీసుకోవాలన్నారు.


సకాలంలో కాలువలు శుభ్రం చేయడం లేదు



మా వీధిలోని కాలువలు ఎప్పటికప్పుడు శుభ్రం చేయకపోవడం వలన దోమలు స్వైర విహారం చేస్తుంది. దీనివలన పగలు, రాత్రి అనే తేడా లేకుండా దోమలు దాడులు చేస్తున్నాయి. ఎక్కడ అంటురోగాలు భారినపడతామోనని భయంగా ఉంది. అధికారులు స్పందించి చర్యలు తీసుకోవాలి.

పొలమరశెట్టి అప్పలనర్సమ్మ, విజయరామరాజుపేట, స్థానికురాలు

దోమల నివారణకు చర్యలు చేపట్టాలి



కాలువలు సకాలంలో శుభ్రం చేయకపోవడంతో దోమలు ఉత్పత్తి అయి ప్రజలతో చెలగాటమా డుతున్నా యి. పరిసరాలు పరిశుభ్రతకు జీవీఎంసీ అధికారులు తగు చర్యలు తీసుకోవాలి. దోమల నియంత్రణకు ప్రభుత్వం చర్యలు చేపట్టాలని ఒక పక్క ఆదేశాలు ఇస్తున్నా జీవీఎంసీ అధికారులు తూతూ మంత్రంగా పనులు చేపడుతున్నారు. వీధుల్లో ఉన్న మురికికాలువల్లో ఉన్న వ్యర్థాలను తొలగించేందుకు అధికారులు స్పందించి తక్షణం చర్యలు తీసుకోవాలి.

భీమరశెట్టి శ్రీనివాసరావు, విజయరామరాజుపేట, స్థానికుడు

రోడ్డు ప్రమాదంలో ఉక్కు కార్మికుడు మృతి

గాజువాక : న్యూస్‌లీడర్

విశాఖ ఉక్కులో సీనియర్ ఫోర్ మెన్‌గా ఎస్ఎం ఎస్ -2లో విదులు నిర్వహిస్తున్న ఉక్కు ఉద్యోగి డి సత్యన్నారాయణ ఉక్కు ప్రధాన గేటువద్ద జరిగిన ప్రమాధంలో మృతి చెందిన సంఘటన వెలుగు చూసింది. వివరాలు ఇలా ఉన్నాయి. విశాఖ ఉక్కు కార్మాగారంలో విదులు నిర్వహించేందుకు మృతుడు సత్యన్నారాయణ రాత్రిడ్యూటీకి వెళ్ళాడు, ఉక్కు ప్రధాన గేటు వద్దకు వెళ్ళేసరికి ఐడెంటీ కార్డు లేని కారణంగా లోనికి పంపిచలేని కారణంగా తిరిగి సెక్టర్-5లో నివాసానికి చేరుకొని ఐడెంటీ కార్డుతో అతివేగంగా ద్వివక్రవాహానంపై వెలుతున్న క్రమంలో ప్రధాన గేటు వద్దకు వచ్చేసరికి ద్విచక్రవాహసం అదుపుతప్పి డివైడర్‌ను ఢీకొట్టడంతో ఉక్కు ఉద్యోగి డి సత్యనారాయణ తలకు భలమైన గాయం కావడంతో తీవ్ర రక్తశ్రావంతో ప్రాణాపాయస్థితిలో ఉన్న అతన్ని ఆసుపత్రికి తరలించారు. చికిత్స పొందుతూ మరణించినట్లు పోలీసులు తెలిపారు. జరిగిన ప్రమాదంపై స్టీల్ ప్లాంట్ పోలీసులు కేసునమోదు చేసి దర్యాప్తు చేస్తున్నారు. మరణించిన సత్యన్నారాయణ స్వస్థలం విజయనగరం జిల్లా కాగా అతనికి కుమార్తు, కుమార్తె ఉన్నాట్లు తెలియ వచ్చింది. జరిగిన సంఘటనపై కుటుంబ సభ్యులు భోరున విలపిస్తున్నారు. ఐడెంటీ కార్డు మర్చిపోయినందుకే కంగారుగా డ్యూటీకి వెల్లే క్రమంలో జరిగిన ప్రమాధం తమ కుటుంభాన్ని అందకారంలోకి నెట్టిందని మృతుడి భార్య భోరున విలపిస్తున్నారు.



రోడ్డు ప్రమాదంలో మృతిచెందిన సత్యన్నారాయణ

విశ్వేశ్వరాలయంలో మహా రుద్రాభిషేకం

గాజువాక, న్యూస్‌లీడర్: పెదగంట్యాడ మండలం వుదాకాలనీ వినాయక నగర్‌లో నెలకొని ఉన్న దేవాదాయ ధర్మాదాయశాఖ విశాలాక్షివిశ్వేర పంచాయతన దేవస్థానంలో మహాశివరాత్రి పర్వదినాన్ని పురస్కరించుకొని మంగళవారం తెల్లవారజామునుంచి నిర్వహించనున్న ప్రత్యేక పూజల్లో భాగంగా మహారుద్రాభిషేకం నిర్వహించనున్నట్లు ఆలయ మేనేజర్ కంకిపాటి పద్మావతి తెలిపారు. విశ్వేశ్వరస్వామి వారికి మంగళవారం తెల్లవారుజామునుంచి అభిషేకం, రాత్రికి లింగోధ్భవకాల మహాన్యాసపూర్వక మహా రుద్రాభిషేకం నిర్వహించనున్నట్లు చెప్పారు. ప్రత్యేక పూజల్లో పాల్గొనదలచిన భక్తులు దేవాలయం వద్ద రెండొందల రూపాయలు ముందుగా చెల్లించి రసీదు పొందాలన్నారు. దేవాలయం వారే పూజా సామాగ్రి ఉచితంగా సమకూర్చుతారన్నారు. ఉదయం 11గంటలనుంచి అన్నసమారాధన నిర్వహించనున్నట్లు చెప్పారు. అలాగే రాత్రి ఒంటిగంట నుంచి లలిత భక్త మండలిచే భక్తి పాటల కార్యాక్రమం నిర్వహించనున్నట్లు పద్మావతి వివరించారు. ప్రత్యేక పూజా కార్యక్రమంలో ప్రధాన అర్చకులు విల్లూరి సుబ్రహ్మణ్య శర్మ, అర్చకులు పూర్తి పాల్గొంటారని ఆమె చెప్పారు. ఈ కార్యక్రమంలో భక్తులు అధిక సంఖ్యలో పాల్గొనలని ఆమె కోరారు.

ఎన్టీఆర్ గృహం ప్రారంభం

గోపాలపట్నం, న్యూస్‌లీడర్:



68వ వార్డు ఇందిరానగర్‌లో ఎన్టీఆర్ హౌసింగ్ స్కీమ్ ద్వారా వచ్చిన గృహాలు పూర్తి చేశారు. అందులో పడిమిలక్ష్మి అప్పారావు దంపతుల నూతన గృహాన్ని ఎమ్మెల్యే గణబాబు ప్రారంభించారు. ఎమ్మెల్యే మాట్లాడుతూ పట్టణ ప్రాంతాల్లో పేద ప్రజలకు రెండున్నర లక్షల పూర్తి సబ్సీడీతో హౌసింగ్ రుణాలు ఇచ్చామన్నారు. పూరిళ్లు, రేకుల షెడ్లు లేని విధంగా సొంత స్థలముండి ఇల్లు కట్టుకున్నవారికి రెండున్నర లక్షలు అందజేస్తామన్నారు. ఈ కార్యక్రమంలో బొద్దేటి ఈశ్వరరావు, నానేపల్లి జయశంకర్, దుడ్డు రాము, పిల్లల మాణిక్యం, బంగారు తులసీరామ్, దన్నిన కృష్ణ పాల్గొన్నారు.

పేదలకు వరం.. చంద్రన్న పాలన



గోపాలపట్నం, న్యూస్‌లీడర్: చంద్రన్న పాలన పేదలకు వరమని పశ్చిమ ఎమ్మెల్యే గణబాబు అన్నారు. 66వ వార్డు ప్రాంతానికిచెందిన ఇద్దరు వ్యక్తులకు చంద్రన్న బీమా ద్వారా వచ్చిన 4 లక్షల ప్రొసీడింగ్ పత్రాలను ఎమ్మెల్య గణబాబు అందజేశారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుత ఇటీవల సాధారణంగా మరణించిన ధనాల రామకృష్ణ తల్లి సావిత్రికి అవనాపు బంగారయ్య భార్య లక్ష్మికి రూ. 2 లక్షలు అందజేశామన్నారు. చంద్రన్న పేదలకు పెద్ద వరమన్నారు. ఈ కార్యక్రమంలో అధ్యక్షుడు బొద్దేటి విజయకుమార్, నగర కార్యదర్శి దాడి వెంకటరమేష్, బీమా మిత్ర రాధ, టీడీపీ కార్యకర్తలు పాల్గొన్నారు.

పట్టణాభివృద్ధికి సహకరించాలి: ఎమ్మెల్యే పీలా

అనకాపల్లి టౌన్, న్యూస్‌లీడర్: అనకాపల్లి పట్టణ అభివృద్ధికి పట్టణ ప్రజలంతా సహకరించాలని ఎమ్మెల్యే పీలా గోవింద సత్యనారాయణ కోరారు. సోమవారం నూకాంబిక దేవస్థానంవద్ద జీవీఎంసీ టౌన్ ప్లానింగ్ అధికారులతో సమీక్షా సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ చింతావారివీధి విస్తరణకు అందరూ స్వచ్ఛందంగా ఒప్పుకున్నారు. ఇద్దరు కోర్టును ఆశ్రయించారని వారినికూడా ఒప్పించడం జరిగిందన్నారు. ఈ రోడ్డు విస్తరణ పనులు త్వరగా పూర్తి చేయాలని అధికారులకు సూచించారు. అలాగే స్టేషన్ రోడ్డు విస్తరణకు ఇక్కడగల షాపు యజమానుల అభిప్రాయాలు తీసుకొని విస్తరణకు సహకరించేలా చూడాలన్నారు. జీవీఎంసీ స్థలాలు గుర్తించి వాటి వివరాలు ఇవ్వాలన్నారు. వాటిలో కళ్యాణ మండపాలు, సంక్షేమ భవనాలు ఏర్పాటు చేస్తామన్నారు. అలాగే బైపాస్ జంక్షన్ నుంచి పూడిమడక రోడ్డు వరకు 70 అడుగుల రోడ్డు విస్తరణకు కూడా యజమానులతో చర్చించాలని, వారివద్ద నుంచి డ్యాక్యుమెంట్లు సేకరించాలని కోరారు. అనంతరం నూకాంబిక దేవస్థాన అభివృద్ధి కమిటీతో సమావేశమయ్యారు. ఈ సందర్భంగా పీలా మాట్లాడుతూ వచ్చే కొత్త అమావాస్య జాతరలో భాగంగా అమ్మవారి దర్శనానికి వచ్చే భక్తులకు ఎటువంటి ఇబ్బందులు కలగకుండా తగిన చర్యలు తీసుకోవాలని ఆదేశించారు. ముఖ్యంగా సామాన్య ప్రజలకు ఎక్కడా ఇబ్బందులు లేకుండా చూడాలన్నారు. ఈ సమావేశంలో సహాయ కమిషనర్ ఎన్.సుజాత, టౌన్ ప్లానింగ్ అధికారులు అమ్మాజీరావు, టీపీవో తిరుపతిరావు, అభివృద్ధి కమిటీ సభ్యులు బుద్ద నాగజగ దీశ్వరరావు, కొణతాల వెంకటరావు, మళ్ల సురేంద్ర, బీఎస్ఎంకే జోగినాయుడు, ఆదారి జగన్నాధరావు తదితరులు పాల్గొన్నారు.



టౌన్ ప్లానింగ్ అధికారులతో సమీక్ష నిర్వహిస్తున్న ఎమ్మెల్యే పీలా

విద్యార్థులకు పుస్తకాల పంపిణీ



ఎన్ఏడి, న్యూస్‌లీడర్: విద్యార్థులు బాగా చదువుకుని మంచి విజయాలు సాధించాలని వైసీపీ ఉత్తర నియోజకవర్గ సమన్వయకర్త సనపల చంద్రమౌళి పేర్కొన్నారు. స్థానిక జీవీఎంసీ 37 వార్డు పరిధి జగ్జీవన్‌నగర్‌లో గల సిహారి దిల్లన్ రింగడమ్ చర్చిలో పిల్లలకు పరీక్షలకు సంబంధించిన పుస్తకాలు, స్టేషనరీ పెన్నులు, అట్టలు, కొత్త ఇతర సామాన్లను పంపిణీ చేసారు. ఇటువంటి సేవా కార్యక్రమాలను నిర్వహిస్తున్న పాస్టర్ రమేష్ పాల్, సిస్టర్ లుధియా పాల్‌లను ఈ సందర్భంగా ఆయన అభినందించారు. ఈ కార్యక్రమంలో వైసీపీ పార్టీ నగర మహిళా అధ్యక్షురాలు గరికిన గౌరి, నేషనల్ క్రిస్టియన్ అసోసియేషన్ కార్యదర్శి పీలా వెంకటలక్ష్మి ,వార్డు వైసీపీ అధ్యక్షులు బొద్దేటి నాగు తదితరులు పాల్గొన్నారు.



శారదా గ్రంథాలయం అధ్యక్షుడు కోరుకొండ బుచ్చిరాజును ఆదివారం పట్టణానికి చెందిన బెల్లం వర్తకులు, వ్యాపారవేత్తలు, విద్యావేత్తలు ఘనంగా సన్మానించారు. కడప జ్ఞానమద్ది సాహితీపీఠం అవార్డు వచ్చినందుకు గాను బుచ్చిరాజును ఘనంగా సన్మానించారు. ఈ కార్యక్రమంలో ఓలేటి వీఎస్ రామావతారం, ఎస్పీ నూకరాజు, డాక్టర్ శేషుకుమార్, బుచ్చిరాజు మిత్రమండలి సభ్యులు తదితరులు పాల్గొన్నారు.
– (న్యూస్‌లీడర్– అనకాపల్లిటౌన్)

అపురూప కలయిక



బొజ్జన్నకొండ వద్ద ఎంజిహెచ్ స్కూల్ 1987-88 బ్యాచ్ విద్యార్థుల కలయిక

తుమ్మపాల (అనకాపల్లి), న్యూస్‌లీడర్: స్థానిక అనకాపల్లి బొజ్జన్నకొండ వద్ద 1987-88 ఎంజిహెచ్ స్కూల్ (చినహైస్కూల్) పూర్వ విద్యార్థులు 30 వసంతాల వేడుకలు జరుపుకున్నారు. ఆదివారం ఉదయం నుంచి ఆటలు, పాటలు, సాంస్కృతిక కార్యక్రమాలు జరిగాయి. గత స్మృతులు గుర్తుకు తెచ్చుకున్నారు. వారి పిల్లలు సాధించిన విజయాలకు బహుమతులు అందజేశారు. పూర్వ విద్యార్థులంతా వివిధ సేవా కార్యక్రమాలు చేయడానికి నిర్ణయించుకున్నారు. ఈ కార్యక్రమంలో దాడి జయవీర్ మాట్లాడుతూ ప్రతి ఏడాది ఈ విధంగా వేడుకలను నిర్వహించుకుందామన్నారు. 35 వసంతాల వేడుకలు మరింత ఘనంగా నిర్వహించుకుందామన్నారు. భవిష్య త్‌లో తమ బ్యాచ్ ద్వారా చేపట్టనున్న సేవా కార్యక్ర మాలను దాడి జయవీర్ చెప్పారు. ఈ కార్యక్రమంలో వేలం నూకరాజు, కర్రి మహేష్, కర్రి అప్పారావు, బొద్దేడ గణేష్, ఉదయ్‌కుమార్, ఆది కృష్ణారావు, మోటూరు నాగేశ్వరరావు, విల్లూరి అప్పలసత్యనారాయణ, రామచంద్రరావు, సుమారు 250 కుటుంబాలు ఈ వేడుకల్లో పాల్గొన్నారు.



కొత్తూరు కల్యాణగిరిపై కలుసుకున్న పెద హైస్కూల్ పూర్వ విద్యార్థులు

కొత్తూరులో... అనకాపల్లి పట్టణంలోని జీవీఎంసీ బాలుర హైస్కూల్ (పెదహైస్కూల్) 1974-75 పదో తరగతి బ్యాచ్ పూర్వ విద్యార్థుల కలయిక ఆదివారం సత్యనారాయణపురం కల్యాణగిరిపై. తమ కుటుంబ సభ్యులతో కలుసుకున్నారు. వీరంతా 40 సంవత్సరాల నాటి జ్ఞాపకాలను నెమరువేసుకున్నారు. తొలుతా అంతా ఆప్యాయంగా పలకరించుకున్నారు. మధ్యాహ్నం సహపంక్తి భోజనాలు చేసి సాయంత్రం వరకు ఆటపాటలతో సరదా గడిపారు. ఈ బ్యాచ్‌కు చెందిన వారిలో మునగపాక తహసీల్దార్ గవ్వా రాంబాబు, శ్రీకాకుళంలో అసిస్టెంట్ కమిషనర్‌గా పనిచేసిన నెట్టింపాడు ప్రసాద్, విశాఖపట్నంలో డిప్యూటీ ఎలక్ట్రికల్ ఇన్‌స్పెక్టర్‌గా పనిచేస్తున్న ఆళ్ల గోవిందరావు తదితరులున్నారు.

అన్న సమారాధన

ఎన్ఏడి, న్యూస్‌లీడర్: మాఘ మాసం చివరి రోజు సందర్భంగా మాధవస్వామి ఆలయంలో ఏర్పాటు చేసిన అన్నసంతర్పణ కు ఘనముగా నిర్వహించారు. భక్తులు అధిక సంఖ్యలో పాల్గొని అన్నప్రసాదాలను స్వీకరించారు. మాఘమాసం ప్రారంభం నుంచి నాలుగు ఆదివారాలు అన్నసమారాధన సంతర్పణ కార్యక్రమం నిర్వహించారు. ఈ కార్యక్రమాన్ని సనపల తిరుమల మాధవ్ దంపతులు ప్రారంభించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ ఈకార్యక్రమాన్ని దిగ్విజయంగా పూర్తి చేయడానికి స్థానిక ప్రజల సహకారాన్ని అందించారని ఈ సందర్భంగా పేర్కొ న్నారు. ఈ కార్యక్రమంలో అధిక సంఖ్యలో భక్తులు మహిళలు పాల్గొన్నారు.



పేదలకు ఆర్థిక సహాయం

ఎన్ఏడి, న్యూస్‌లీడర్: స్థానిక జీవీఎంసీ 39 వార్డ్ టెన్నిటీనగర్ ప్రాంతమునకు చెందిన బంగారమ్మ ఇటీవలి మృతి చెందడంతో ఆమే కుటుంబానికి రూ.3000 ఆర్థిక సహాయాన్ని వైసీపీ సమన్వయకర్త సనపల చంద్రమౌళి అందచేశారు. పేదల సమస్యలను ఎప్పటికప్పుడు నిర్విరామం చేసుకొని వాటిని ఎప్పటికప్పుడు పరిష్కారిస్తామని ఈ సందర్భంగా చంద్రమౌళి అన్నారు. ఈ కార్యక్రమంలో వైసీపీ నాయకులూ పైడి కృష్ణారావు, బొత్స మాధవ్, సీపాన రాము తదితరులు పాల్గొన్నారు.



ఆరోగ్యానికి హానికరంగా నులిపురుగులు

తుమ్మపాల (అనకాపల్లి), న్యూస్‌లీడర్: జాతీయ నులిపురుగుల నివారణ దినోత్సవంలో భాగంగా మండలంలోని తుమ్మపాల గ్రామంలో జిల్లా పరిషత్ హైస్కూల్‌లో మందులు పంపిణీ కార్యక్రమం సోమవారం జరిగింది. తుమ్మపాల ప్రాథమిక ఆరోగ్యకేంద్రం ఆధ్వర్యంలో జరిగిన ఈ కార్యక్రమంలో వైద్యాధికారిణి ఎస్.సుజాత పాల్గొని విద్యార్థులకు మందులు పంపిణీ చేశారు. అనంతరం ఆమె మాట్లాడుతూ పీహెచ్‌సీ పరిధిలో గల 40 పాఠశాలలోను, 40 అంగన్‌వాడీ కేంద్రాల్లోను ఈ కార్యక్రమాన్ని నిర్వహిస్తున్నామన్నారు. ఒకటి నుంచి 19 ఏళ్ల వయసు గల ఎవరైనా ఈ మందులను వేసుకోవచ్చునన్నారు. ఈ మందులు వాడటం వలన కడుపులోని నులిపురుగులు నశిస్తాయని అన్నారు. ఈ మందులు వాడటం వలన ఎటువంటి హానికరం ఉండదన్నారు. రోగ నిరోధకశక్తి తక్కువగా ఉన్న పిల్లలకు ఈ నులిపురుగులు అధికనష్టం కలిగిస్తుందన్నారు. దీనివలన పిల్లల ఎదుగుదలకు అవరోధం కలిగిస్తున్నందున దీనిని ప్రాథమిక దశలోనే అంతమొందించేందుకు ప్రభుత్వం ఈ మందులను పంపిణీ చేస్తుందన్నారు. ఈ అవకాశాన్ని విద్యార్థులు సద్వినియోగం చేసుకోవాలన్నారు. ఈ కార్యక్రమంలో ఆరోగ్య విస్తరణాధికారి సత్యనారాయణ, స్కూల్ ప్రధానోపాధ్యాయుడు ఎ. శ్రీనివాసరావు, ఎఎన్ఎంలు, ఉపాధ్యాయ సిబ్బంది పాల్గొన్నారు.


ఎన్టీఆర్, బాలకృష్ణ ఫ్యాన్స్ నూతన కార్యవర్గం

అనకాపల్లి, న్యూస్‌లీడర్: పట్టణ బాలకృష్ణ ఎన్టీఆర్ అభిమానుల సంఘాల నూతన కార్యవర్గం ఆదివారం ఎన్నిక జరిగింది. స్థానిక గవరపాలెం మరిడిమాంబ ఆలయం వద్ద ఈ ఎన్నిక జరిగింది. ఈ కార్యక్రమానికి ముఖ్యఅతిథిగా రూరల్ జిల్లా ప్రధానకార్యదర్శి, ఎన్టీఆర్ అభిమాని బుద్ద నాగజగదీశ్వరరావు పాల్గొని మాట్లాడుతూ పేద అభిమానులందరికీ గృహాలు మంజూరు చేయిస్తామన్నారు. ప్రతి నామినేటెడ్ పోస్టులో ఎన్టీఆర్ బాలకృష్ణ అభిమానులకు ఒక్కొక్కరికి అవకాశం కల్పిస్తామన్నారు. తెలుగుదేశంపార్టీకి బాలకృష్ణ ఎన్టీఆర్ ఫ్యాన్స్ అభిమానులే కీలకమన్నారు. సంఘం గౌరవాధ్యక్షుడుగా పొలిమేర నాయుడు, నూతన అధ్యక్ష, కార్యదర్శులుగా పెతకంశెట్టి శ్రీనివాసరావు, బుద్ద జగదీష్‌గాంధీ, ఉపాధ్యక్షులుగా పీలా శ్యామ్, బుద్ద ఈశ్వరరావు, సహాయ కార్యదర్శులుగా దేవర వెంకట అప్పారావు, కరక బాబురావు, కోశాధికారిగా మళ్ల గణేష్, సహాయ కోశాధికారిగా మొల్లి రమణ ఎన్నికయ్యారు.



నూతన కార్యవర్గంతో బుద్ద నాగజగదీశ్వరరావు

ప్రియదర్శిని కాలనీలో దళిత తేజం



మల్కాపురం, న్యూస్‌లీడర్: జీవీఎంసి 48 వార్డు ప్రకాశ్ నగర్‌లో ప్రభుత్వ విప్ గణబాబు ముందుగా ఏడు గుళ్ళ సెంటర్‌లో డాక్టర్ బిఆర్‌అంబేద్కర్, బాబు జగజ్జీవన్ రామ్ విగ్రహానికి పూలమాల వేసి ఘనంగా నివాళు అర్పించారు. అనంతరం అక్కడ నుండి భారీ ఊరేగింపుతో ప్రియదర్శిని కాలనీ, బాపుజీ కాలనీ దళితతేజం తెలుగుదేశం కార్యక్రమం ప్రారంభించారు. అనంతరం కాలనీలో దళితుల సమస్యలు అడిగి తెలుసుకున్నారు. ఆయన మాట్లాడుతూ దళితుల సమస్యలు కోసం ఏ ప్రభుత్వం చేయని అభివృద్ధి పనులు టీడీపీ చేపట్టారన్నారు. ఈ కార్యక్రమంలో టీడీపీ జిల్లా ఎస్సీ సెల్ అధ్యక్షుడు పుచ్చ విజయకుమార్, టీడీపీ జిల్లా కార్యదర్శి రాజబాబు, టీడీపీ ఎస్సీసెల్, దుర్గారావు, చైతన్య, రాజమణి, సుబ్బారావు, కన్నారావు, 48 వార్డు, టీడీపీ అధ్యక్షుడు కోరిబిల్లి రాము, పాల్గొన్నారు.

49 వార్డులో.. జీవీఎంసి 49 వార్డు మల్కాపురంలో 49 వార్డు తెలుగుదేశం పార్టీ అధ్యక్షుడు మజ్జి సోమేశ్ అదివారం ఎస్సీ వీధిలో ఇంటింటి వెళ్ళి దళితతేజం - తెలుగుదేశం కార్యక్రమంలో తెలుగుదేశం పార్టీ చేసిన అభివృద్ధి పనులు వివరించారు. ఈ కార్యక్ర మంలో కాకర రమణ, జోజి, ఆది, కామరాజు, పోలిరెడ్డి, శ్రీలక్ష్మి, ఎస్సీ నాయకులు పాల్గొన్నారు




వాకర్స్‌క్లబ్ సమావేశం



సమావేశంలో మాట్లాడుతున్న డాక్టర్ శ్రీధరాల శ్యామ్‌సుందర్

తుమ్మపాల (అనకాపల్లి), న్యూస్‌లీడర్: పాన్, గుట్కా, ఖైనీ వంటి వినియోగించడం వలన, పొగతాగటం, ఆల్కాహాల్ సేవించడం వలన నోటి వ్యాధులు, దంత సమస్యలు తలెత్తుతాయని దంత వైద్యులు డాక్టర్ శ్రీధరాల శ్యామ్‌సుందర్ తెలిపారు. ఆదివారం స్థానిక సత్యనారాయణపురం కల్యాణగిరిపై జరిగిన వాకర్స్‌క్లబ్ లాంగ్ వాక్‌లో కార్యక్రమానికి ఆయన ముఖ్యఅతిథిగా పాల్గొని క్లబ్ సభ్యులనుద్దేశించి మాట్లాడారు. ఆధునిక జీవనశైలిలో మారుతున్న ఆహార పదార్థాల తీరు, పిజ్జా, బర్గర్, చాకెట్‌లు, కూల్‌డ్రింక్స్ వంటివి వినియోగించడం వలన దంత వ్యాధులు వస్తున్నాయన్నారు. ఆధునిక వైద్యం ద్వారా ఎటువంటి దంత సమస్యలైనా చక్కగా వైద్యం చేసుకోవచ్చునన్నారు. ఈ కార్యక్రమంలో క్లబ్ అధ్యక్షుడు యల్లపు శివ, కార్యదర్శి దొడ్డి రమేష్, కోశాధికారి కుండల రామకృష్ణ, ఆళ్ల శ్రీనివాస్, ఎన్.దేముళ్లు తదితరులు పాల్గొన్నారు.

నాయీబ్రాహ్మణ సేవాసంఘ కార్యవర్గ సమావేశం



ఎన్ఏడి, న్యూస్‌లీడర్: నగర నాయిబ్రాహ్మణ సేవా సంఘం కార్యవర్గ సమావేశం సోమవారం పంజాబ్ హోటల్ జంక్షన్ కార్యాలయంలో జరిగింది. ఆంధ్రప్రదేశ్ వెనుకబడిన కులాల సమాఖ్య సంక్షేమ సంఘం ఆధ్వర్యంలో జరిగిన ఈ కార్యక్రమంలో ప్రభుత్వ సంక్షేమ పథకాల అవగాహన సదస్సు నిర్వహించారు. ఈ నెల 18 వ తారీఖున తారీఖు అంబేద్కర్ భవన్ వద్ద జరుగునని ఈ కార్యక్రమంలో నాయీ బ్రాహ్మణ సోదరులు భారీగా కదలి రావాలని రాష్ట్ర ప్రధాన కార్యదర్శి అధ్యక్షుడు నరవ పైడిరాజు పిలుపునిచ్చారు. అలాగే ఇప్పటివరకు వరకు చట్టసభల్లో ఎన్నిక కాని బీసీ కులాలకు రానున్న అసెంబ్లీ పార్లమెంటు, శాసనమండలి ఎన్నికల్లో తప్పనిసరిగా అవకాశం ఇప్పించాలని సందర్భంగా తెలిపారు. ఈ కార్యక్రమంలో రాష్ట్ర ప్రధాన కార్యదర్శి నరవ పైడిరాజు, అఖిల భారత యాదవ మహాసభ రాష్ట్ర ప్రధాన కార్యదర్శి పిన్నింటి ఆదిమూర్తి యాదవ్, నగర ప్రధాన కార్యదర్శి దేవగుప్త రమేష్, గౌరవ అధ్యక్షుడు సిహెచ్ అప్పలరాజు, నగర కోశాధికారి కోడూరి గణపతి, నగర మాజీ నగర అధ్యక్షులు కె వెంకటరావు తదితరులు పాల్గొన్నారు.

సంచలన వార్తాపత్రిక
లీడర్ ఉత్తరాంధ్ర జోన్
విశాఖపట్నం
మంగళవారం 13-2-2018

యాదవ కుల అభివృద్ధికి కృషి

టెక్కలి న్యూస్ లీడర్: శ్రీకాకుళం జిల్లా టెక్కలి నియోజకవర్గం కోట బొమ్మాళి మండలంలో యాదవుల కులానికి చెందిన పలువురు నాయకులు సభ్యులు సమావేశం అయ్యారు యాదవ కుల అభివృద్ధి కోసం సమిష్టిగా క ృషి చేయాలని నిర్ణయించారు కులంలో పేదవారికి చేయుత నివ్వ లాని నిర్మాయించారు. పలుసమస్యలు పై చర్చించారు. కులనాయుకులు బర్ల తవిటయ్య పాల్గొన్నారు.



ఉత్సాహంగా నేవీ క్రీడలు



విశాఖపట్నం, న్యూస్‌లీడర్ : తూర్పునావికా దళంలో సర్వీస్ సిబ్బందికి, సాధారణ ఉద్యోగులు(సివిలియన్స్)కు నిర్వహించిన స్పోర్ట్స్ ఒలింపియాడ్ ఉత్సాహంగా సాగింది. ఈస్ట్రన్ ఫ్లీట్ ఓవరాల్ చాంపియన్‌షిప్‌ను సాధించగా ప్రధాన కార్యాయాలనికి చెందిన అషోర్ జట్టు రన్నర్స్‌గా నిలించింది. ఈఎన్‌సీ కమాండ్ స్టేడియంలో 8క్రీడాంశాల్లో జరిగిన ఈ పోటీల్లో ఫ్లీట్, ఫ్లోటిల్లా, సబ్‌మెరైన్స్, అషోర్, సివిలియన్స్ జట్లతో పాటు డిఎఫ్‌సీ జట్లు పోటీపడ్డాయి. వాలీబాల్, టగ్ ఆఫ్ వార్, వాక్‌థాన్, జల్‌తరంగ్ పోటీలు నిర్వహించారు. పోటీల్లో గెలుపొందిన విజేతలకు ఈఎన్‌సీ కమాండింగ్ చీఫ్ వైస్ అడ్మిరల్ కరంబీర్ సింగ్ బహుమతులు అందజేసారు.

నేవీ బృందం సైకిల్ యాత్ర



సైకిల్ యాత్రలో పాల్గొన్న నేవీ సాహస బృందం

గాజువాక, న్యూస్‌లీడర్ : ఫ్రెండ్ సైక్లింగ్ క్లబ్ పేరిట ఈఎన్‌సీకి చెందిన నేవీ బృందం చేపట్టిన సైకిల్ యాత్ర ముగిసినట్టు నేవీ వర్గాలు తెలిపారు నేవీ దళంలో వివిధ సేవలు అందిస్తున్న 16మంది అధికారులు, ఒక నావికుడు, ముగ్గురు సివిలియన్ ఉద్యోగులు ఈ నెల 10వ తేదీ ఉదయం ఆర్కేబీచ్ నుంచి ఈ యాత్ర ప్రారంభించారు. 300కిలో మీటర్ల దూరాన్ని 20గంటల్లో పూర్తి చేసిన సాహస బృందాన్ని ఈఎన్‌సీ (హెచ్‌క్యూ) చీఫ్ ఆఫ్ నేవల్‌స్టాఫ్ ఎం.ఎస్.పవార్ అభినందించారు.

క్రికెట్ విజేత విశాఖ జట్టు



ట్రోఫీ అందుకుంటున్న విశాఖ జట్టు

విశాఖపట్నం, న్యూస్‌లీడర్ ఆంధ్ర ప్రదేశ్ కాలుష్య నియంత్రణ మండలి తమ ఉద్యోగులలో క్రీడా స్ఫూర్తిని, సోదర భావాన్ని, ఏకత్వాన్ని పెంపొందించదానికి క్రికెట్ టోర్నమెంట్‌ను నిర్వహించారు. విశాఖపట్నం, విజయవాడ , కర్నూలు జోన్లకు చెందిన, ఏపీ కాలుష్య నియంత్రణ మండలి ప్రధాన కార్యాలయపు ఉద్యోగులు ఈ పోటీల్లో పాల్గొన్నారు. ఈనెల 8వ తేదీ నుంచి నాలుగు రోజులుగా పోర్టు ట్రస్టు స్టేడియంలో ఈ పోటీలు జరిగాయి. ఈ పోటీల్లో విశాఖపట్నం, విజయవాడ టీమ్‌లు ఫైనల్లో తలప దగా ఫైనల్లో విశాఖపట్నం టీం విజేతగా నిలిచింది.

ఓటు హక్కు అందరూ వినియోగించుకోవాలి : వెలగపూడి



ఓటర్ నమోదు కార్యక్రమంలో పాల్గొన్న ఎమ్మెల్యే వెలగపూడి


విశాఖపట్నం, న్యూస్‌లీడర్ 17వ వార్డు తెలుగుదేశం పార్టీ అధ్యక్షుడు బైరెడ్డి పోతన్న రెడ్డి ఆధ్వర్యంలో ఓటర్ నమోదు కార్యక్రమాన్ని నిర్వహించారు, 18 సంవత్సరాల దాటినా యువతీ యువకులు ఓట్లు నమోదు చేశారు, ఈ కార్యక్రమాన్ని విశాఖ తూర్పు నియోజకవర్గ శాసనసభ్యుడు వెలగపూడి రామ కృష్ణబాబు ప్రారంభించారు, ఓటు ప్రతి మానవుడి హక్కు అని దాన్ని అందరూ ఉపయోగించుకోవాలని కోరారు. తమ ఓట్లు ఉన్నాయో లేదో ప్రతి ఒక్కరు చూసుకొని లేనిచో దరఖాస్తు చేసుకోవచ్చు అని చెప్పారు. సుమారు 200 మంది కొత్త ఓటర్లు గా చేరారు, ఈ కార్యక్రమంలో వార్డు నాయకులు బైరెడ్డి రాజ్యలక్ష్మి, చినిపిల్లి నరేంద్ర, పి.వాసు, కుమార్, గోపి, గోవిందా , దేవుదుబాబు, తదితరులు పాల్గొన్నారు

ముగిసిన రథసప్తమి ఉత్సవాలు



విశాఖపట్నం, న్యూస్‌లీడర్ : అల్లిపురం వెంకటేశ్వర మెట్ట శ్రీ అలమేలు మం గమ్మ దేవాలయ ప్రాంగణంలో వేం చేసియున్న సూర్యనారాయణస్వామి వారి దేవాలయంలో మాఘ మాసం సందర్భంగా నెల రోజుల పాటు నిర్వహించిన రథసప్తమి మహోత్సవాలు అత్యంత వైభవంగా ముగిశాయి. ఈ కార్యక్రమంలో ఆలయ అర్చకులు, ప్రముఖ ఆధ్యాత్మికవేత్త ఎం. వి.రా జశేఖర్, ఆలయ ధర్మకర్త యల్లపు హరికృష్ణ, ఆలయ ప్రతినిధి యల్లపు హేమంత్ తదితరులు పాల్గొన్నారు.

ఉత్తమ సేవా సంస్థగా నార్త్ ఈస్ట్ లయన్స్ క్లబ్



విశాఖపట్నం, న్యూస్‌లీడర్ :లయన్స్ క్లబ్‌ల ఆధ్వర్యంలో ప్రాంతీయ సదస్సు ఆంధ్ర విశ్వకళాపరిషత్తులో గల టి.ఎల్.ఎన్. సమావేశ మందిరంలో జరి గింది. ఈ ప్రాంతీయ సదస్సులో విశాఖ నగరానికి సంబంధించిన లయన్స్ క్లబ్ సంస్థలన్నీ పాల్గొన్నాయి. 2017-18కు గాను అత్యుత్తమ సేవా సం స్థగా లయన్స్‌క్లబ్ విశాఖపట్నం నార్త్ ఈస్ట్‌ను రీజనల్ ఛైర్మన్ దువ్వాడ రమేష్ ప్రకటించారు. అనంతరం క్లబ్ సభ్యులు నిర్వహించిన సేవా కార్యక్రమాలను ప్రశంసించి సంస్థకు అవార్డులను అందజేశారు. ఈ కార్యక్రమానికి ముఖ్య అతిథిగా ఎన్‌టిఆర్ ఆరోగ్య విశ్వ విద్యాలయం ఉప కులపతి ఆచార్య సి.వి.రావు, గౌరవ అతిథిగా డా॥ కూటికుప్పల సూర్యారావు పాల్గొన్నారు. కార్యక్రమంలో లయన్స్‌క్లబ్ నార్త్ ఈస్ట్ అధ్యక్షులు కడిమిశెట్టి గాంధీ, కోశాధికారి కె.రాధారాణి, అసోసియేట్ మెంబర్ ప్రముఖ ఆధ్యాత్మికవేత్త ఎం.వి.రాజశేఖర్, సంస్థ ప్రతినిధి ఎస్.సోమరాజు పాల్గొన్నారు.

ఓటరు సమోదుకు స్పెషల్ డ్రైవ్



విశాఖపట్నం, న్యూస్‌లీడర్ : పద్దెనిమిదేళ్ళు నిండిన ప్రతిఒక్కరూ ఓటు హక్కు పొందాలని జీవీఎంసీ ప్రాజెక్టుల అడిషనల్ కమిషనర్ టి.శేఖర్‌రెడ్డి అన్నారు. ఎన్నికల కమిషనర్ ఆదేశాల మేరకు జీవీఎంసీ అధికారులు దక్షిణం జోన్ పరిధిలోని అన్ని ప్రాంతాల్లో ఓటరు సమోదుపై ప్రత్యేక డ్రైవ్ కార్యక్రమాన్ని నిర్వహించారు. ఈ కార్యక్రమంలో ఓటరు కార్డులో మార్పులు, చేర్పులతో పాటు కొత్త ఓటరు సమోదు ప్రక్రియ కూడా చేపట్టారు. ఆయా చోట్ల బూత్‌లెవెల్ అధికారి ఓటరు నామోదు కార్యక్రమం నిర్వహించారు. ఈ సందర్భంగా శేఖర్‌రెడ్డి మాట్లాడుతూ ఓటరు సమోదు అవశ్యకతను వివరించారు. జోన్-3 దక్షిణ విభాగం, ఎలక్షన్ డిప్యూటీ తహసీల్దార్ డీఎస్ఎన్ జ్యోతి మాట్లాడుతూ ఓటరు సమోదుకు బూత్‌లెవెల్ అధికారులు ప్రతిఇంటికి సర్వేకు వస్తారన్నారు. అర్హులందరూ తప్పని సరిగా ఓటరు సమోదు చేసుకోవాలని 29వ వార్డులో ప్రజలకు ఆమె సూచించారు. ఈ కార్యక్రమంలో సుమారు 32మంది కొత్తగా తమ పేర్లను సమోదు చేసుకున్నారు. దొండపర్తి కేఎన్ఎం పాఠశాలలో నిర్వహించిన ఓటరు సమోదు కార్యక్రమంలో బూత్‌లెవల్ ఆఫీసర్లు వరలక్ష్మి, వెంకటే శ్వరరావు, ఎల్లాబాయి, దుర్గాప్రసాద్, వెంకటరమణ తదితరులు పాల్గొన్నారు.

పశుగ్రాస సమస్య పరిష్కారానికి కృషి

మంత్రి అచ్చెన్నాయుడు



రైతులకు ప్రసుగాసం చెక్కులు పంపిణీ చేస్తున్న మంత్రి అచ్చెన్నాయుడు

కోటబొమ్మాళి, న్యూస్‌లీడర్ : గడిచిన రెండేళ్ళుగా టెక్కలి నియోజకవర్గంలో ఉన్న నందిగాం, టెక్కలి, కోటబొమ్మాళి, సంతబొమ్మాళి మండలాల్లో ఆశించి నంతగా వానలు పడకపోవడం, పంటలు సాగు తగ్గి పోవడంతో రానున్న నెలల్లో పశుగ్రాసం కొరత తీవ్రంగా ఉంటుందని దీనిని రైతులు పరిష్కరించుకోవాలని రాష్ట్ర రవాణాశాఖామంత్రి కింజరాపు అచ్చెన్నాయుడు అన్నారు. నిమ్మాడ గ్రామం మంత్రి క్యాంపు కార్యాలయంలో సంతబొమ్మాళి మండలం అరికవలస, గోవిందపురం పంచాయతీల 23 మంది రైతులకు మొదటి విడతగా పశుగ్రాసం కింద రూ. 9వేలు ఒకొక్కొరికి చొప్పున్న చెక్కులను పంపిణీ చేశారు. ఈ సందర్భంగా మాట్లాడుతూ ఊరూరా పశుగ్రాసం క్షేత్రాల నిర్వాహణకు ఎకరాకు రూ. 18వేలు మంజూరు రాష్ట్ర ప్రభుత్వం మంజూరు చేస్తుందని అందులో భాగంగా మొదటి విడతగా ఒక్కొక్క రైతుకు రూ. 9వేలు అందజేశామన్నారు. దీంతో ప్రతి రైతు ఊరూర పశుగ్రాస క్షేత్రాలు నిర్వహించి ప్రభుత్వం అందిస్తున్న సహాయంతో పశుగ్రాస సమస్య తగ్గించాలన్నారు. ఈ కార్యక్రమంలో జిల్లా పశు సంక్షేమశాఖ జేడీ వెంకటేశ్వరరావు, డిడి మంజు కరుణాకర్, పశువైద్యాధికారులు, రైతులు తదితరులు పాల్గొన్నారు. అనంతరం కోటబొమ్మాళి మండలంలో సుబ్బరావుపేటలో జరుగుతున్న శ్రీ విజయవెంకటేశ్వర స్వామి 15వ వార్షికోత్సవ వేడుకల్లో పాల్గొన్నారు. ఆలయ ప్రదాన అర్చకులు మంత్రి అచ్చెన్నాయుడుతో ప్రత్యేక పూజలు నిర్వహించారు. అలాగే ఆలయంలో కుంకుమ పూజలు నిర్వహిస్తున్న భక్తులతో మాట్లాదారు. మంత్రి ఆలయాభివృద్ధి వివరాలు అడిగితెలు సుకున్నారు. ఈ కార్యక్రమంలో ఆయల కమిటీ సభ్యులు, భక్తులు పాల్గొన్నారు.

చురుగ్గా శివరాత్రి ఏర్పాట్లు



నెల్లిమర్ల, న్యూస్‌లీడర్ : మండలంలోని రామతీర్థం రామస్వామి దేవస్థానంలో శివరాత్రి ఉత్సవాలకు చురుగ్గా ఏర్పాట్లు చేస్తున్నట్లు ఆలయ సహాయ కమిషనర్ ఎస్ఎస్‌వీఎస్ఎస్ ప్రసాద్ తెలిపారు. శివరాత్రి ఉత్సవాలకు లక్షలాది మంది భక్తులు హాజరుకానున్నట్లు దీనికి సంబంధించి ఏర్పాట్లు చేస్తున్నామని చెప్పారు. స్వామివారి దర్శనానికి ఎటువంటి ఆటంకం కలగకుండా బారికేడ్లు ఏర్పాటు చేశారు. అలాగే ఉచిత దర్శనంతో పాటు రూ.10, రూ.25, రూ.50 దర్శనం కౌంటర్లు ఏర్పాటు చేశారు. ఎటువంటి అవాంఛనీయ సంఘటనలు జరగకుండా 150మంది కానిస్టేబుళ్ళు, సిఐలు,ఎస్‌ఐలతో బందోబస్తులు ఏర్పాటు చేయనున్నారు. రామకోనేరు లోతుగా ఉండడం వల్ల స్నానానికి వెళ్లే భక్తులకు ఎటువంటి ప్రమాదం జరగకుండా కంచె ఏర్పాటుతో పాటు గజ ఈతగాళ్ళను నియమిదారు. అలాగే స్నానం గదులు, మరుగుదొడ్లు ప్రత్యేకంగా ఏర్పాటు చేశారు. శివరాత్రి ఉత్సవాలకు హాజరవ్వదానికి విజయనగరం, శ్రీకాకుళం డిపోల నుంచి ప్రత్యేక ఆర్‌టిసి బస్సులు నడపడానికి ఏర్పాట్లు చేసుతన్నాయి. 13, 14 తేదీల్లో నిర్వహించనసున్న శివరాత్రి ఉత్సవాలకు మన రాష్ట్రం నుంచే కాకుండా తెలంగాణా, ఒడిషా రాష్ట్రాల నుంచి కూడా భక్తులు హాజరౌతారని ఆలయ ఇఒ వెల్లడించారు. గతేదాది కన్నా ఈ ఏదాది భక్తులు పెరిగే అవకాశముందని చెప్పారు.

చేపల బజారుకు విద్యుత్ సరఫరాను వెంటనే పునరుద్ధరించాలి : ఎమ్మెల్యే



సమస్యలు అడిగి తెలుసుకుంటున్న ఎమ్మెల్యే వాసుపల్లి

విశాఖపట్నం, న్యూస్‌లీడర్ 25వ వార్డు, చేపలబజారుకు. విద్యుత్ సరఫరాను వెంటనే పునరిద్ధరించాలని ఏఈ స్రవంతికి ఎమ్మెల్యే వాసుపల్లి గణేష్ కుమార్ ఆదేశించారు. ప్రేమసమాజంలో ఆశ్రయం పొందుతున్న వృద్ధులకు కళ్లద్దాలు, వీల్ చైర్లు అందించదానికి సిద్ధంగా వున్నామని జాబితా ఇవ్వాలని ఆయా వర్గాలను కోరారు. అదేవిధంగా ఎవరికైనా కొత్త దంతాలు అవసరమనుకుంటే తెలియజేయాలన్నారు. 21వ వార్డులో వెలగని వీధి దీపాలకు వెంటనే మరమ్మతులు చేపట్టాలన్నారు. పాడైన బోరింగుకు మరమ్మత్తు చేపట్టాలన్నారు. మనోరమ థియేటర్ వెనుక వీధిలో వున్న అంగన్ వాడీ ఆధునీకరణకు ప్రణాళికలు సిద్ధం చేయాలని ఆదేశించారు. జెడ్ సి సోమన్నారాయణ, వాసుపల్లి సత్యనారాయణ, ఏపిడి నాగమణి,

మహా శిరాత్రికి ముఖలింగం వద్ద పూర్తి స్థాయి ఏర్పాట్లు

ఎస్పీ త్రివిక్ర వర్మ

నరసన్నపేట,న్యూస్ లీడర్ : మహా శివ రాత్రి పర్వదినం సందర్భంగా వేలాదిమంది భక్తులు దర్శించుకొనే దేవాలయం శ్రీ ముఖలింగేశ్వర స్వామి వద్ద పూర్తి స్థాయిలో ఏర్పాట్లు చేసామని శ్రీకాకుళం ఎస్పి డా. సి.ఎం.త్రివిక్ర వర్మ అన్నారు. ఆయన జలుమూరు ముఖలింగేశ్వర స్వామి ఆలయం వద్ద ఏర్పాట్లును పర్యవేక్షించారు. ఈసందర్భంగా ఎస్పి త్రివిక్రమవర్మ మాట్లాడుతు కాశీ మొదటి దేవాలయం 2వ దేవాలయం మొఖలింగేశ్వర స్వామి రెండువ కాశీగా పేరుందని అందుకు ఇక్కడ వేలాదిమంది భక్తులు సందర్శంచుకుంగటారని ఆయన తెలిపారు. 13 నుండి 16వ తేది వరకు నిర్వహిస్తున్న భద్రతా ఏర్పాట్లు నిర్వహిస్తామని తెలిపారు. ఆయనతో పాటు డీఎస్పీ భీమారావు జిల్లా పంచాయితి అది కారి కోటేశ్వరరావు,ఆర్డీవో వెంకటేశ్వర్లు, నరసన ్నపేట సిఐ పైడపునాయుడు,జలుమూరు తహశీ ల్దార్ ప్రవళికప్రియ,ఎస్సై గోవిందరావు," ంవిస్యూ పరిశీలకలు త్యాగ రాజు, ఆలయ ఉత్సవ కమిటి సభ్యులు మొజ్జాడ శ్యామలరావు ఉన్నారు.

విద్యారంగంలో మార్పులు రావాలి



విలేకరుల సమావేశంలో మట్లాడుతున్న సుబ్బయ్య తదితరులు

విశాఖపట్నం, న్యూస్‌లీడర్ అఖిల భారతీయ విద్యార్థి పరిషత్ (ఏబీవీపీ) విశాఖపట్నం ఆధ్వర్యంలో స్థానిక దాబాగార్డెన్స్‌లో వీజేఎఫ్‌లో విలేఖరుల మావేశం నిర్వహించడం జరిగింది. ఈ సమావేశంలో ఏబీవీపీ జాతీయ అధ్యక్షులు డా॥ సుబ్బయ్య, జాతీయ ధ్రాన కార్యదర్శి ఆషిష్ చౌహాన్ పాల్గొన్నారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ జాతీయ విశ్వవిద్యాలయాలలో అభివృద్ధి పరిశోధనలకు ఎక్కువ ప్రాధాన్యతను కల్పిస్తు రాష్ట్ర విశ్వవిద్యాలయాల్లో మౌలిక వసతులు, పరిశోధనలకు ప్రాధాన్యతను పెంచాలని, విద్యార్థులలో నాయకత్వాన్ని పెంచి సమాజానికి సరైన నాయకత్వం అందించాలని అన్నారు, ఈ కార్యక్రమంలో జాతీయ కార్యదర్శి నిధి త్రిపాఠి, జాతీయ మీడియా కన్వీనర్ సాకేత భగవాన్, రాష్ట్ర కార్యదర్శి హరికృష్ణ, జాతీయ కార్యవర్గ సభ్యులు సత్యనారాయణ, జిల్లా సంఘటన కార్యదర్శి రాజు, నగర ఉపాధ్యక్షులు లోహిత్ పాల్గొన్నారు.

వైపీఎల్ ఆధర్యంలో 6వ టెన్నిస్, క్రికెట్ టోర్నీ

దివంగత నేత కింజరాపు యర్రంనాయుడు స్మారక దే అంద నైట్ టెన్నిస్ బాల్ క్రికెట్ టోర్నమెంట్ మహాశి వరాత్రి సందర్భంగా ప్రభుత్వ జూనియర్ కళాశాల మైదానంలో వైపిఎల్ 6 మ్యాచ్ వైఎంసిఎ ఆధ్వర్యంలో నిర్వహిస్తున్నామని వైఎంసిఎ సభ్యులు సర్పంచ్ గొద్దు చిట్టిబాబు తెలిపారు. ఈ మ్యాచ్‌లో పాల్గునుటకు ముందుగా పేర్లు నామోదు చేసికోవాలని ఆయన చెప్పారు.వైఎంసిఎ అధ్యక్షులు కె.లక్ష్మీకాంత్,వి.వి క్రిష్ణ వద్ద చేసుకోవాలని చిట్టిబాబు తెలిపారు.నరసన్నపేట గ్రామ ప్రురజనలుతో పాటు క్రికెట్ క్రీడకారులు పాల్గుని విజయంవతం చేయాలని కోరారు.అయితె ఈ కార్యక్రమానికి మంత్రి కింజరాపు అచ్చెన్నాయుడు,ఎంపి కింజరాపు. రామోహాన్ నాయుడు, ఎమ్మెల్యే బగ్గు రమణమూర్తి హాజరుకానున్నట్లు ఆయన తెలిపారు

ఎయిర్ పోర్ట్‌లో విదేశీ మారక సేవలు

విశాఖపట్నం, న్యూస్‌లీడర్: భారతదేశంలో ప్రముఖ ఫారెన్ ఎక్స్ఛేంజ్ కంపెనీ, సెంట్రమ్ గ్రూప్‌లో భాగమైన సెంట్రమ్ డైరెక్ట్ లిమిటెడ్, ఏపీ విశాఖపట్నం ఎయిర్‌పోర్ట్‌లో ఫారెన్ ఎక్స్ఛేంజ్ సేవలను విశాఖ ఎయిర్‌పోర్ట్ డైరెక్టర్ జి. ప్రకాష్‌రెడ్డి లాంఛనంగా ప్రారంభించారు. నగరంలోకి వచ్చిపోయే ప్రయాణీకులకు విదేశీ మారకాన్ని మెరుగైన రేట్లతో సెంట్రమ్ అందించనుందని వీటితో పాటు ట్రావలెర్స్ చెక్స్, మల్టీ-కరెన్సీ ప్రీ పెయిడ్ కార్డులు, ట్రావెల్ ఇన్సూరెన్స్ వంటి వివిధ సేవలను అందించనుంది. టీసీ గురుప్రాసద్, సీఈఓ అండ్ మేనేజింగ్ డైరెక్టర్, సెంట్రమ్ డైరెక్ట్ లిమిటెడ్ ఈ ప్రారంభంపై మాట్లాడుతూ, ఆంధ్రప్రదేశ్‌లో విశాఖపట్నం ఆర్థిక, పర్యాటక గమ్యస్థానంగా అత్యంత వేగంగా వృద్ధి చెందుతుంది. నగరంలోని అనేక దేవాలయాలు, మ్యూజియాలు పెద్ద సంఖ్యలో విదేశీ పార్యటకులను ఆకర్షిస్తున్నాయి. విశాఖపట్నంకు ఓడరేవు దగ్గరగా ఉన్న కారణంగా ఇది ఒక ప్రధాన వాణిజ్య కేంద్రంగా భాసిల్లుతుందని, ఇది భారదేశంలోనే రెండవ నగరానికి నేరుగా కనెక్టివిటీని అందిస్తున్నాయి. ఇది కూడా మా ఫారెక్స్, ట్రావెల్ సేవలను అందించదానికి ఒక వ్యూహాత్మక స్థానంగా ఎంచుకునేందుకు కారణమైందని తెలిపారు.

విశ్వశాంతి కోసం సంకీర్తన



విశాఖపట్నం, న్యూస్‌లీడర్ : హరే కృష్ణ మూమెంట అధ్వర్యంలో బీచ్ రోడులోని శ్రీమాన్ తాల్లపాక అన్నమా చార్యుల విగ్రహం వద్ద నిర్వహించారు ఈ కార్యక్రమంలో 300 మంది పాల్గొన్నారు.భక్తుల కోరిక మేరకు ఈ సంకీర్తన కార్యక్రమం ప్రతి నెల రెండొవ ఆదివారంశ్రీమాన్ తాల్లపాక అన్నమాచార్యుల విగ్రహం వద్ద నిర్వహించ సున్న ట్లు హరే కృష్ణ మూమెంట్ అధ్యక్షులు నిష్కించన భక్తదాస మాట్లాడుతూ విశ్వశాంతి కోసమే ఈ సంకీర్తన ప్రతినెల రెండవ ఆదివారం నిర్వహిస్తున్నామని తెలిపారు. భక్తులకు తెలియజేసినారు. ఆసక్తి కలిగిన వారు ప్రతి నెల రెండవ ఆదివారం జరిగే ఈసంకీర్తన కార్యక్రమంలో పాల్గొని జయప్రదం చేయలని ఆయన కోరారు

తీరనున్న రేషన్ సమస్య

పార్వతీపురం, న్యూస్‌లీడర్ : ఏజెన్సీలో ఈ-పాస్ సమస్యపై ప్రభుత్వం కొత్తగా ప్రత్యామ్నాయ ఏర్పాట్లు చేయనుంది. ఇదే జరిగితే ఏజెన్సీలో గిరిజనులకు రేషన్ సమస్యలు తీరుతాయి. రేషన్ డిపోల్లో అవినీతి అక్రమాల నివారణలో భాగంగా రాష్ట్ర ప్రభుత్వం ప్రవేశపెట్టిన ఈ-పాస్ విధానం గిరిజనులకు శాపంగా మారింది. మైదాన ప్రాంతాల్లో సరుకుల పంపిణీలో కొంత జాప్యమైనా ఏజెన్సీలో మాత్రం అస్సలు సరుకులు అందక రైతులు తీవ్ర అవస్థలు పడుతున్నారు. దీనిపై ఇప్పటికే అనేక రూపాల్లో గిరిజన, ప్రజాసంఘాల ఆధ్వర్యాన ఆందోళనలు చేశారు. త్వరలోనే ఈ సమస్యను పరిష్కరించేందేకు గాను ప్రత్యామ్నాయ ఏర్పాట్లు చేస్తున్నట్లు సంబంధిత అధికారులు చెబుతున్నారు.

మద్యం సీసాలు స్వాధీనం

కొమరాడ, న్యూస్‌లీడర్ : అక్రమంగా తరలిస్తున్న 48 మద్యం బాటిళ్లను పట్టుకున్నామని ఎస్‌ఐ పి.దినకర్ తెలిపారు. స్థానిక విలేకరులతో ఆయన మాట్లాదారు. మండల కేంద్రంలోని ఓ వ్యక్తి అక్రమంగా మద్యం విక్రయిస్తున్నట్లు వచ్చిన సమాచారం మేరకు సిబ్బందితో దాడులు నిర్వహించి అతని వద్ద 48 మద్యం బాటిళ్లు స్వాధీనం చేసుకున్నామన్నారు. వీటి విలువ రూ.5 వేలు ఉంటుందన్నారు. బెల్టుషాపుల నివారణకు ఇప్పటికే చర్యలు చేపడుతున్నామని, ఎవరైనా ప్రభుత్వ ఆదేశాలను అతిక్రమిస్తే చర్యలు తప్పవని హెచ్చరించారు.

ముగిసిన ఖోఖో శిక్షణ

విజయనగరం, న్యూస్‌లీడర్ : రాష్ట్రస్థాయి ఖోఖో పోటీల్లో పాల్గొనే క్రీడాకారులకు ఈనెల 2నుంచి నిర్వహించిన శిక్షణా తరగతులు ఆదివారంతో ముగిసినట్టు ఖోఖో అసోసియేషన్ జిల్లా కార్యదర్శి పి.రామకృష్ణ తెలిపారు. తూర్పు గోదావరి జిల్లా కిర్లంపూడిలో ఈనెల 13నుంచి 15వరకు రాష్ట్ర స్థాయి ఖోఖో పోటీలు జరగనునానయి. ఈ పోటీల్లో పాల్గొనే జిల్లా బాలుర, బాలికల జట్లుకు స్థానిక కస్పాస్కూల్లో శిక్షణ ఇద్చారు. ఈ మేరకు రామకృష్ణ మాట్లాడుతూ రాష్ట్రస్థాయి పోటీలకు క్రీడాకారులు సోమవారం కిర్లంపూడి బయలు దేరనున్నట్టు తెలిపారు. ఈ ఇరుజట్లుకు క్రీడా దుస్తులను వేలమూరి మెమోరియల్ చారిటబుల్‌ట్రస్ట్ అధ్యక్షులు వేలమూరి నాగేశ్వరరావు అందజేశారన్నారు. ఈ పోటీల్లో రెండు జట్లు ప్రథమ స్థానం పొందాలని అసోసియేషన్ జిల్లా చైర్మన్ పి.చిన్నంనాయుడు, అధ్యక్షులు పెనుమజ్జి విజయలక్ష్మి ఆకాంక్షించారు, కార్యక్రమంలో కె.గోపాలరావు, సిహెచ్.సత్యనారాయణ, మల్లికార్జునరావు, వరలక్ష్మి, కనకలక్ష్మి, ప్రసన్నకుమార్, బి.శ్రీనివాసరావు, హరీష్, సత్యప్రసాద్, ఇరుజట్ల క్రీడాకారులు, కోచ్‌లు పాల్గొన్నారు.

నులిపురుగు నివారణతో ఆరోగ్యానికి మేలు

ఎస్.కోట, న్యూస్‌లీడర్ : పిల్లల్లో పోషకాహార లోపం, రక్తహీనతకు నులిపురుగులు కారణమవుతాయి.. తద్వారా వారిలో శారీరక, మానసిక ఎదుగుదలను దెబ్బతీస్తాయి.. దీనివల్ల ఇతర సమస్యలు కూడా అధికమవుతాయి.. అవగాహనతోనే వీటికి అడ్డుకట్టపడతాయి.. ఈ దిశగా ఇటు తల్లిదండ్రులు, ఉపాధ్యాయులు, ప్రభుత్వం క ృషి చేస్తున్నాయి.. బాలలకు ఆరోగ్యవంతమైన జీవితాన్ని అందించడంలో భాగంగా ఏటా ఫిబ్రవరి 12వ తేదీన జాతీయ నులిపురుగుల నివారణా దినాన్ని నిర్వహించుకుంటున్నాం. ఈ సందర్భంగా అన్ని పాఠశాలల్లో, అంగన్‌వాడీ కేంద్రాల్లో విద్యార్థులకు అల్బెండజోల్ 400 మిల్లీగ్రాముల మాత్రలు ఒక మోతాదు మింగిస్తారు. ఇందుకు అన్నిచోట్ల ఈ మాత్రల పంపిణీకి ఏర్పాట్లు పూర్తి చేశారు. అవగాహనా కార్యక్రమాలను గ్రామాల్లో, పట్టణాల్లో నిర్వహించారు.

కల్యాణ మండపం ప్రారంభించిన మంత్రి



కోటబొమ్మాళి, న్యూస్‌లీడర్ : ప్రతి పేదవాడికి అందుబాటులో ఉన్న న్యూ హాపీ పేరడైజ్ కళ్యాణమండపం ప్రతి ఒక్కరు వినియోగించుకోవాలని రాష్ట్ర రవాణ, బీసీ సంక్షేమశాఖ మంత్రి కింజరాపు అచ్చెన్నాయుడు అన్నారు. మండలం పొడుగుపాడు జాతీయరహదారి పక్కన సనపల కోటేశ్వరరావుకు చెందిన న్యూ హ్యాపీ పేరడైజ్ కళ్యాణ మండపంను మంత్రి ప్రారంభించారు. ఈ కార్యక్రమంలో ఏఎంసీ చైర్మన్ వెలమల విజయలక్ష్మి, మండల టిడిపి అధ్యక్షుడు బోయిన రమేష్, ఎంపీటీసీ వెలమల కామేశ్వరరావు, స్థానిక సర్పంచ్ ఎండ జయలక్ష్మి బాస్కరరావు, హరిశ్చంద్రపురం సర్పంచ్ పూజారి శైలజాసత్యన్నారాయణ, రాష్ట్రజలవనరుల డైరెక్టర్ కర్రి అప్పారావు, మండల ఉపాధ్యాక్షుడు కల్లి నాగయ్యరెడ్డి, తెలుగుదేశం జిల్లా నాయుకుడు సాహుమంతు ఆనందరావు, గురువెల్లి రామినాయుడు పాల్గొన్నారు.


సంతల్లో తూనిక యంత్రం ఏర్పాటు



సీతంపేట, న్యూస్‌లీడర్ సీతంపేట గిరిజన సంతల్లో కొలతలు మోసం చేస్తున్నారని ఉద్దేశంతో ప్రతి సంతల్లో బరువు తూసే యంత్రాలు ఐటిడిఎ పిఓ ఎల్.శివశంకర్‌ఏర్పాటు చేశారు. సంతలోగిరిజనులను ప్రపంచంలో సరుకుల్లో బరువు వ్యత్యాసాలను తెలియక మోస పోయేవారు .పీఓదీనిని దృష్టిలో పెట్టుకుని అన్ని సంతల్లో బరువు తూచే యంత్రలనుఏర్పాటు చేశారు .దీనివలన దళారులు మోసం చేసే అవకాశం తక్కువ గిరిజనులు సంతోషం వ్యక్తం చేస్తున్నారు .

ఎస్వీఆర్‌కి ఏకలవ్య శిష్యుడిని, ఏకైక వారసుడిని





ఆనాటి చలన చిత్ర రంగంలో నిర్మాతగా డి.ఎల్. నారాయణగారికి మంచి పేరు వుండేది. ఎన్టీ రామారావు లాంటి కుర్రాడితో డి.ఎల్. నారాయణ 'సిపాయి కూతురు' అనే చిత్రం తీస్తున్నారనే వార్త.. చిత్రం విడుదలయ్యే వరకూ.. గొప్ప సంచలనం సృష్టించింది.

'ఏమిటీ.. మీరు నా పోలికలు వున్న కొత్త హీరోతో సిన్మా తీస్తున్నారా? ఏదీ... ఆ కుర్రాణ్ణి ఓసారి పంపండి' అని ఎన్.టి.రామా రావు డి.ఎల్‌ని అడిగారు. పిలి పించి చూశారు. అన్ని వివరాలూ అడిగి 'మా గుడివాడ తాలూకా కుర్రాడే! సినిమా రంగంలో పైకి రావాలంటే.. క్రమశిక్షణ ముఖ్యం! బాగా నటించి.. మంచి నటుడివి అనిపించుకో...' అంటూ ఎన్టీఆర్ దీవించి పంపిన కుర్రాడే కైకాల సత్యనారాయణ.



ఆనాడు 'సిపాయి కూతురు' చిత్రం విజయం సాధిస్తే.. సత్యనారాయణ హీరోల జాబితాలో చేరి పోయి.. ఈపాటికి వృద్ధ హీరోల జాబితాలో చేరి పోయేవాడు. కానీ.. సిపాయి కూతురు ఫెయిల్ కావడంతో.. హీరోగా వచ్చిన సత్యనారాయణ విలన్‌గా మారిపోయాడు. ఆ తర్వాత క్యారెక్టర్ ఆర్టిస్టు అయిపోయి పరిశ్రమలో విశ్వవిఖ్యాత నటసార్వభౌమగా గౌరవించబడ్డాడు.

నేను సినిమా రంగంలోకి రాకముందు.. నాటకాలు వేసేవాణ్ణి. నన్ను చాలామంది ఎన్.టి.రామారావులా వున్నావు అనేవారు. సినిమా రంగంలోకి వచ్చిన తర్వాత కూడా చాలాకాలం అలాగే అనేవారు. ఆ విధంగా ఎన్.టి.ఆర్ ద్విపాత్రాభినయం చేసే చిత్రాల్లో డూపుగా నటించే అవకాశం వచ్చింది. ఎన్.టి.రామారావుగారి మీద గౌరవంతో డూప్‌గా కూడా నటించాను. ఎందుకంటే.. ఆయన నన్ను తమ్ముడూ.. బ్రదర్ అనే పిలిచేవారు. అలాగే ప్రోత్సహించారు అన్నారు సత్యనారాయణ.

మీరు హీరోగా వచ్చారు! విలన్‌గా మారిపోయారు. దీనికి కారణం ఎవరు? మీరా? మీ నిర్మాతలా?

సిపాయి కుతురులో హీరోగా వచ్చినపుడు.. డి.ఎల్.గారు పదేళ్ళు ఎగ్రిమెంట్ తీసుకున్నారు. నెలనెలా జీతం ఇస్తాను అన్నారు. అలాగే అన్నాను. సిపాయి కూతురు చిత్రంలో నటిస్తుండగా.. చాలా అవకశాలు వచ్చాయి. డి.ఎల్.గారు సిపాయి కూతురు కంటే ముందుగా నేను నటించిన మరో చిత్రం విడుదలకు ఒప్పుకోలేదు. సిపాయి కూతరు ఫెయిల్ కావడంతో.. ఇక నాకు చాన్సు రాలేదు! హీరోగా తొలిచిత్రం ఫెయిల్ అయితే... ఎవరు పిలుస్తారు? ఇక లాభం లేదు - ఈ పరిశ్రమలో నిలబడే అదృష్టం నాకు లేదు అనుకున్నాను. తిరిగి మా వూరికి వెళ్ళిపోదాం అనుకుంటున్న తరుణంలో ఎస్.డి.లాల్ 'సహస్ర శిరచ్ఛేద అపూర్వ చింతామణి' చిత్రంలో ఓ రాకుమా రుడి వేషం ఇచ్చారు. ఆ తర్వాత విఠలాచార్య .. "పరి శ్రమలో హీరోల పోటీ బాగా వుంది. నువ్వు నిలబడి తట్టుకోలేవు. నువ్వు నా మాటవిని.. విలన్‌గా నటిం చు... విలన్‌గా తొలిఛాన్స్ నేను ఇస్తాను" అని చెప్పి.. కనకదుర్గ పూజామహిమ చిత్రంలో నాకు విలన్ వేషం ఇచ్చారు.. అంతే ఇక అన్నీ విలన్ వేషాలే.

ఎస్.వి. రంగారావు హఠాన్మరణం తర్వాత - ఆయన వేయాల్సిన పాత్రలు మీరు చాలా ధరించారు..

రంగరావు మహానటుడు! ఆయనలా డైలాగు చెప్పడం చాలా కష్టం!.. తొలిసారిగా ఆయనతో ఆటబొమ్మలు.. అనే చిత్రంలో కలసి నటించాను. నేను డైలాగులు చెప్తుంటే ఆయన వినుక్కున్నారు. నీకు డైలాగు చెప్పడం చేతకాదు అన్నట్లుగా చూశారు. అలా ప్రారంభం అయింది మా తొలి పరిచయం! బ్రహ్మాండంగా డైలాగులు చెప్పి.. ఆయన చేతనే శభాష్.. అనిపించుకోవాలనే పట్టుదల పెరిగింది!.. ఈ డైలాగు ఎలా చెప్పాలి.. అని ఆయన్నే అడిగి కష్టపడి.. కష్టపడి.. డైలాగులు చెప్పడం ప్రారంభించాను. ఓ రోజు నేను విక్రమ్ స్టూడియోలో.. సంసారం సాగరం చిత్రం షూటింగ్‌లో ఉన్నాను. రంగారావు గారు కారులో వచ్చారు. నన్ను పిలిచారు.. కంగ్రాచ్యు లేషన్స్!.. రాత్రి దేవుడుచేసిన మనుషులు ప్రీవ్యూ చూశాను. ఒక నటుడిగా నీకు అభినం దనలు చెప్పడానికి వచ్చాను అన్నారు! గబగబా వెళ్ళిపోయారు... నాకు ఆశ్చర్యం వేసింది! అంతటి గొప్ప నటుడు.. అపుడే పైకి వస్తున్న నన్ను అభినందించడానికి ప్రత్యేకంగా వచ్చారంటే.. అది నా గొప్ప కాదు!... రంగారావుగారి సంస్కారం.. అనుకున్నాను.. ఆయన చెప్పిన అభినందనలు.. ఆశీస్సులుగా భావించి మురిసిపోయాను! ఆ తర్వాత కొన్నాళ్ళకి మళ్ళీ రంగారావుగారు నన్ను అభినందించారు. జగపతివారి అందరూ దొంగలే చిత్రంలో నువ్వు చాలా బాగా నటించావు! డైలాగు, నటన.. చాలా ఇంప్రూవ్ చేశావు! నువ్వు.. పౌరాణిక చిత్రాల్లో నా నటన.. నా డైలాగ్ మాడ్యులేషన్ బాగా అభ్యాసం చెయ్యి! ఈ పరిశ్రమలో నీకు తిరుగు వుండదు! అన్నారు.. నా వారసుడు ఎవరూ అనుకున్నాను! నా నటనకు నువ్వే వారసుడివి.. అన్నారు! నా కళ్ళలో నీళ్ళు తిరిగాయి. అంతటి మహానటునికి నేను వారసుడినా? నిజంగా అంతవాణ్ణి కాగల నా.. అని బయపడ్డాను. కానీ- తాయారమ్మ బంగారయ్య శతదినోత్సవ సభలో శివాజీ గణేశన్ మాట్లాడుతూ - తెలుగులో ఇద్దరు మంచి నటులున్నారు. ఒకరు ఎస్వీఆర్! మరొకరు సత్యనారాయణ! ఎస్వీఆర్ ఈజ్.. ఓన్లీ ఎస్వీఆర్! సత్యనారాయణ ఈజ్ సత్యనారాయణ ప్లస్.. ఎస్వీఆర్ అని అభినందిచారు. అప్పుడు నాకు ధైర్యం వచ్చింది! ఎస్వీఆర్ పాత్రలు నేను చాలా ధరించాను. శభాష్ అనిపిం చుకున్నాను. ఇప్పటికీ

రంగరావు మహానటుడు! ఆయనలా డైలాగు చెప్పడం చాలా కష్టం!.. తొలిసారిగా ఆయనతో ఆటబొమ్మలు.. అనే చిత్రంలో కలసి నటించాను. నేను డైలాగులు చెప్తుంటే ఆయన వినుక్కున్నారు. నీకు డైలాగు చెప్పడం చేతకాదు అన్నట్లుగా చూశారు. అలా ప్రారంభం అయింది మా తొలి పరిచయం! బ్రహ్మాండంగా డైలాగులు చెప్పి.. ఆయన చేతనే శభాష్.. అనిపించుకోవాలనే పట్టుదల పెరిగింది!.. ఈ డైలాగు ఎలా చెప్పాలి.. అని ఆయన్నే అడిగి కష్టపడి.. కష్టపడి.. డైలాగులు చెప్పడం ప్రారంభించాను. ఓ రోజు నేను విక్రమ్ స్టూడియోలో.. సంసారం సాగరం చిత్రంలో నటిస్తున్నాను. రంగారావుగారు కారులో వచ్చారు. నన్ను పిలిచారు.. కంగ్రాచ్యులేషన్స్!.. రాత్రి దేవుడుచేసిన మనుషులు ప్రీవ్యూ చూశాను. ఒక నటుడిగా నీకు అభినందనలు చెప్పడానికి వచ్చాను అన్నారు! గబగబా వెళ్ళిపోయారు... నాకు ఆశ్చర్యం వేసింది!

చాలామంది అంటారు - ఎస్వీఆర్‌లేని లోటు తీర్చా రని! నేను వొప్పుకోను! ఆయన మహానటుడు! ఆయన లేని లోటు ఎవరూ తీర్చలేరు! కానీ.. ఆయనకి ఏకైక వారసుడుగా ఆయన ధరించిన పాత్రలు నాకు లభించడం.. నేను నటించగలగడం.. నా అదృష్టం!

మీరు హీరోగా నటిస్తే... 750 చిత్రాల్లో నటించేవారా?

తప్పదండీ! ఎన్ని పాత్రలు ధరించినా... ఎన్ని చిత్రాల్లో నటించినా... హీరో హీరోనే! కారెక్టర్ యాక్టర్ కారెక్టర్ యాక్టరే. నేను 750 చిత్రాల్లో నటించినా.. హీరోలాగ సంపాదించలేను కదా! పోనీ సంపాదన సంగతి వదిలేద్దాం. హీరోకి ఉన్న పేరు నాకు రాదుగా! హీరోలకి అభిమాన సంఘాలు, హీరోయిన్లు.... ఆ ఆనందమే వేరు. కాకపోతే ... మీరు చెప్పినట్టుగా 750 రకాల పాత్రలు ధరించడం అసాధ్యం. నేను కారెక్టర్ యాక్టర్‌గా నాలుగు తరాలను చూశాను. అదే హీరో అయితే ఈ పాటికి రిటైర్ అయ్యి ఉండేవాణ్ణి. ఇందులో తృప్తి ఉంది కాని.... ఎక్కడో బాధ ఉండిపోతుంది. అయ్యో! హీరో కాలేకపోయానే అని.

మీరు కారెక్టర్ యాక్టర్ కాబట్టి మీకు డైటింగ్, ఎక్సర్‌సైజ్ లాంటి బాధలు లేవనుకుంటాను. నిజమేనా?

అబ్బు.. కరెక్టగా చెప్పారు! కష్టపడి అర్జించుకుని.. కడుపునిండా తినకపోతే ఎలా చెప్పండి! నిజంగా.. ఆ హీరోలు అర్జించినా సుఖం లేదు! లావు కాకుండా వుండాలని.. గ్లామర్ తగ్గకుండా వుండాలని.. నానా అవస్థలు పడతారు! నాకు శోభన్‌బాబుతో బాగా చనువు వుండేది.. ఆయన టిఫిన్ తినేప్పుడు ఒక ఇడ్లీ తిని.. రెండో ఇడ్లీ తినడానికి భయపడేవాడు! మధ్యాహ్నం లంచ్ కూడా అంతే! ఎందుకయ్యా సంపాదన.. కడుపునిండా.. తినకుండా.. అనేవాణ్ని. నాగేశ్వరరావుగారూ అంతే! తూచుకొని.. కొలుచుకొని.. ఆకలంతా ఆపుకుని డైటింగ్ చేసేవారు. నాకు ఆ భయం లేదు! హాయి గా.. సుష్టు గా.. కావలసిన వన్ని తింటాను! ఆరోగ్యం దెబ్బతినకుండా.. రోగం రాకుండా జాగ్రత్త పడతాను. చిన్న చిన్న వ్యాయామం చేస్తాను... అంతే తప్ప.. నో డైటింగ్!

మరి ఆ రోజులకీ ఈ రోజులకీ మీరు గమనించిన మార్పు ఏమిటి?

నాటికీ.. నేటికీ.. పోలికే లేదు! అది ఒక రకంగా స్వర్ణయుగం అయితే.. ఇది స్పీడు యుగం! ఎవరు ఏమి తిట్టినా.. నిజం చెప్పేస్తున్నా.. ఆ క్వాలిటీ ఇవాళ లేదు! అనాటి మహోన్నత వ్యక్తులు.. క్వాలిటీ కోసం కృషి చేసేవారు! ఇవాళ ఎవరికీ టైం లేదు!.. గబగబా కథరాసి... గబగబా సినిమా తీసి... గబగబా అమ్మేసి.. గబగబా నాలుగు డబ్బులు జేబులో వేసుకోవాలి! ఈ స్పీడులో క్వాలి టీ రమ్మంటే ఎలా వస్తుంది? ఒక్కటి చెప్పాలి.. సాంకేతికంగా చాలా పెరిగి పోయాం.. కానీ.. క్రియేటివిటీ తగ్గిపోయింది! ఏదయినా ఆలోచించి చెయ్యడా నికి.. ఎవరికీ టైం వుండడం లేదు! ఆ రోజుల్లో సంవత్సరానికి 20, 25 చిత్రా లు వస్తే గొప్ప? ఇప్పుడు 200-250 చిత్రాలు వస్తున్నాయి. ఒక సీన్ ఒక టేక్ తీసుకుంటూ.. మరో టేకు తీసుకోడానికి టైం లేదు! ఆర్టిస్టులు బిజీ.. డైరక్టర్లు బిజీ.. ఈ పరిస్థితిలో మనకి స్పీడ్ తప్ప.. క్వాలిటీ రావాలంటే.. కష్టమే మరి!

-గీతా సుబ్బారావు

మహా శివరాత్రికి కోటి లింగాల ప్రతిష్ఠ

- 20 గంటల మహాకుంభాభిషేకం
- నటుడు కైకాలకు 'విశ్వనటసామ్రాట్' బిరుద ప్రదానం
- పాల్గొనున్న బాలకృష్ణ, మోహన్ బాబు, బ్రహ్మానందం

విశాఖపట్నం, న్యూస్‌లీడర్:

మహా శివరాత్రి పర్వ దినాన్ని పురస్కరించుకొని రాజ్యసభ సభ్యుడు టి సుబ్బిరామిరెడ్డి కోటి శివలింగాల ప్రతిష్ఠ కార్యక్రమాన్ని చేపడు తున్నారు. విశాఖ శారదా పీఠాధిపతి స్వరూపానందేంద్ర సరస్వతి స్వామి ఆశీస్సులతో ఆర్కే బీచ్‌లో శివరాత్రి రోజున కోటి లింగాలను ప్రతిష్ఠించి వాటికి అభిషేకం నిర్వహించనున్నారు. ఈ కార్యక్రమంలో ప్రముఖ టాలీవుడ్ సీనియర్ నటుడు కైకాల సత్యనారాయణ పాల్గొంటున్నారు. శివరాత్రి రోజు ఉదయం 10 గంటల నుంచి మరునటి రోజు ఉదయం 5 గంటల వరకు కుంభాభిషేకం జరుగుతుంది. మంగళవారం సాయంత్రం 6 గంటలకు జరిగే కార్యక్రమంలో ప్రముఖ సినీ హీరో, హిందుపూర్ శాసనసభ్యుడు బాలకృష్ణ, టాలీవుడ్ నటులు డాక్టర్ మోహన్‌బాబు, డాక్టర్ బ్రహ్మానందం, మీనా, గౌతమి తదితరుల చేతుల మీదుగా నటుడు డాక్టర్ సత్యనారాయణకు 'విశ్వ నటసామ్రాట్' బిరుదు ప్రదానం జరుగుతుంది. ఈ కార్యక్రమాలకు ముఖ్య అతిథిగా విద్యా శాఖ మంత్రి గంటా శ్రీనివాసరావు, ఎంపి ముత్తంశెట్టి శ్రీనివాసరావు, గౌరవ అతిథులుగా మాజీ మంత్రి కిల్లి కృపారాణి, మాజీ ఎమ్మెల్యే ద్రోణంరాజు శ్రీనివాసరావు హాజరుకానున్నారు. నగరంలోని వివిధ రాజకీయ పార్టీల నేతలు, వ్యాపార, పారిశ్రామిక వేత్తలు, నగర ప్రముఖులు పాల్గొంటారు. సాంస్కృతిక కార్యక్రమాల్లో భాగంగా డాక్టర్ శోభానాయుడు, శిష్యబృందం కూచిపూడి నృత్యం, గుమ్మడి గోపాలకృష్ణ, బృందం కృష్ణ రాయబారం నాటకం ప్రదర్శన జరుగుతుంది.

పెరుగుతున్న వైద్య పర్యాటకం

ఢిల్లీ:

దేశంలో వైద్య పర్యాటక రంగం నానాటికీ అభివృద్ధి చెందుతోంది. 2016లో రెండు లక్షలకు పైగా విదేశీయులు భారత్‌లో వైద్యసాయం పొందారు. అందులో 1,678 మంది పాకిస్థానీయులు, 296 మంది అమెరికన్లు ఉండటం గమనార్హం. కేంద్రం హోం మంత్రిత్వ శాఖ ప్రకారం 2016లో 54 దేశాల నుంచి 2,01,099 మంది మన దేశంలో చికిత్స చేయించుకున్నారు.



కేంద్ర ప్రభుత్వం 2014లో వీసా విధానాన్ని సరళీకరించింది. దీనికి తోడు అభివృద్ధి చెందిన దేశాలతో పోలిస్తే చాలా తక్కువ ఖర్చుకే వైద్యసాయం లభించడంతో వైద్య పర్యాటక రంగానికి భారత్ కీలక గమ్యస్థానంగా మారిందని ఓ బిజినెస్ ఛాంబర్ నిర్వహించిన అధ్యయనంలో తేలింది. భారత్‌లో ప్రస్తుతం ఉన్న 3 బిలియన్ డాలర్ల వైద్య పర్యాటకం 2020కి 7 నుంచి 8 బిలియన్ డాలర్లకు వృద్ధి చెందుతుందని పై సర్వే అంచనా వేసింది. 2016లో అత్యధికంగా వైద్య వీసాలను బంగ్లాదేశ్ వాసు లకు ఇచ్చారు.

99,799 మంది బంగ్లావాసులు దేశంలో వైద్యం చేయిం చుకున్నారు. ఆ తర్వాతి స్థానంలో అఫ్గానిస్థాన్ (33,955), ఇరాక్ (13,465), ఒమన్ (12,227), ఉజ్బెకిస్థాన్ (4,420), నైజీరియా (4,359) ఉన్నాయి. ఇక దాయాది దేశం పాక్ నుంచి 1,678 మంది, అమెరికా నుంచి 296 మంది, బ్రిటన్ నుంచి 370 మంది, రష్యా నుంచి 96 మంది, ఆస్ట్రేలియా నుంచి 75 మంది వైద్య వీసాలు పొందారు. ఈ-టూరిస్టు వీసా విధానంలోనే చాలా మంది వైద్య వీసాలకు దరఖాస్తు చేస్తున్నారు. ప్రస్తుతం 160 దేశాల వారు భారత వీసాను పొందవచ్చు.

భారత్ నుంచి వైద్య సేవలు పొందిన విదేశీ రోగుల సంఖ్య 2012లో 1,71,021, 2013లో 2,36,898, 2014లో 1,84,298, 2015లో 1.90 లక్షలుగా ఉంది.

జీహెచ్ఎంసీ ఖాతాలో మరో రికార్డ్

హైదరాబాద్ :

జీహెచ్ఎంసీ ఖాతాలో మరో రికార్డు నమోదైంది. నగరాన్ని పరిశు భ్రంగా ఉం చేందుకు జీహెచ్ఎంసీ ఆధ్వర్యంలో స్వచ్ఛ సర్వేక్షన్ కార్యక్రమం చేపట్టింది. ఇందులో భాగంగా బాగ్ లింగంపల్లిలో సోమవారం 15 వేల మందితో రోడ్లను ఊడ్చి, స్వచ్ఛతకై పది సూత్రాల ప్రతిజ్ఞ నిర్వహిం చారు. వేలాది మంది విద్యార్థులతో పాటు పలు స్వచ్ఛంద సంస్థలు, స్థాని కులు ఈ కార్యక్రమంలో పాల్గొన్నారు. స్వచ్ఛభారత్‌లో భాగంగా గుజరాత్ లోని వడోదర మున్సిపల్ కార్పొరేషన్ గత ఏడాది మే నెలలో 5,058 మంది విద్యార్థులతో రోడ్లను రికార్డు సృష్టించింది. ఇప్పుడు జీహెచ్ఎంసీ ఆ రికార్డు ను బ్రేక్‌చేసింది. ఈ కార్యక్రమంలో డిప్యూటీ సీఎం మహమూద్ అలీ, మంత్రులు నాయిని నర్సింహారెడ్డి, కేటీఆర్, తలసాని శ్రీనివాస్ యాదవ్, ప్రభుత్వ సల హాదారు వివేక్, కార్పొరేటర్ శ్రీనివాస్‌రెడ్డి, జీహెచ్ఎంసీ కమిషనర్ జనార్ధన్ రెడ్డితో పాటు పలువురు జీహెచ్ఎంసీ కార్మికులు కూడా భారీ సంఖ్యలో పాల్గొన్నారు. వివిధ కళాశాలల నుంచి వేలాదిగా విద్యార్థులు తరలివచ్చారు.

జూబ్లీహిల్స్‌లో భారీ పేలుడు

హైదరాబాద్:

భారీ పేలుడుతో జూబ్లీహిల్స్ ఒక్కసారిగా ఉలిక్కిపడింది. రోడ్ నంబర్ 48లో ఓ భవన నిర్మాణ స్థలంలో సోమవారం మధ్యాహ్నం పేలుడు సంభవించింది. ఓ బడా పారిశ్రామికవేత్తకు చెందిన ఈ స్థలంలో భవనం నిర్మిస్తున్నారు. బండరాళ్లను తొలగించేందుకు భారీస్థాయిలో జిలెటిన్ స్టిక్స్ వినియోగించారు. దీంతో భారీ శబ్దం చేసుకుంటూ పేలుడు సంభవించింది. ఏం జరుగుతుందో తెలీక స్థానికులు పరుగులు తీశారు. పేలుడు తీవ్రతకు సమీపంలోని ఓ ఇల్లు కుప్పకూలింది. సమాచారం అందుకున్న పోలీసులు

వాట్సాప్ కబుర్లు.. దిమ్మతిరిగిపోయే ఆఫర్

ప్రేమికుల రోజును పురస్కరించుకుని ఒక హోటల్ దిమ్మతిరిగిపోయే ఆఫర్ ప్రకటించింది. ఆ రోజున తమ హోటల్‌కు వచ్చే వారికి డిస్కౌంట్‌లను ప్రకటించిన ఆ హోటల్ యాజమాన్యం ఒక్కో తరహా రాకకు ఒక్కో శాతం మినహాయింపు ఇస్తున్నట్లు చెప్పింది. ఆ ప్రకారం ప్రేమికుల రోజున ప్రియురాలితో కలిసి వచ్చే వారికి 20శాతం డిస్కౌంట్ ఇచ్చింది. అదే భార్యతో కలిసి వెళ్తే 45శాతం రాయితీ కల్పించింది. ఎవరైనా ధీరుడు గనుక ఉండి ఉంటే భార్యను, ప్రియురాలిని ఇద్దరినీ ఒకే సమయంలో గనుక తీసుకెళ్తే వాళ్లకి ఫుల్ ఫ్రీ ఆఫర్‌ను ప్రకటించింది. అంతే దీనికి తోడు హోటల్ ముందు పెద్ద బోర్డు డిస్కౌంట్‌ల చార్ట్‌ను రాసి పెట్టింది. దీనికి సంబంధించిన చిత్రం ప్రస్తుతం వాట్సాప్‌లో హల్‌చల్ చేస్తోంది. నెటిజన్లు కూడా దీనిపై గణనీయంగా స్పందిస్తున్నారు.



మనది స్వాతంత్ర్య పోరాటం లాంటిదే: బాబు



అమరావతి:

స్వాతంత్ర్యం కోసం పోరాడటం గత చరిత్ర అయితే.. రాష్ట్రప్రయోజనాల కోసం పోరాడటం ప్రస్తుత చరిత్ర అని ముఖ్య మంత్రి చంద్రబాబు వ్యాఖ్యానించారు. నీరు-ప్రగతి, వ్యవసాయంపై ఆయన జిల్లా కలెక్టర్లు, వివిధ శాఖల ఉన్నతాధికారులతో టెలీ కాన్ఫ రెన్స్ నిర్వహించారు. మూడున్నరేళ్లుగా కేంద్రానికి అన్నివిధాలా సహకరించామని...., జీఎస్టీ, నోట్లరద్దు వంటి పరిణామాలు తలెత్తినప్పుడు కేంద్రానికి అండగా నిలిచిన విషయాలను సీఎం గుర్తు చేశారు. విభజన వల్ల తీవ్రంగా నష్టపోయిన ఏపీకి కేంద్రం మరింత సహ కారం అందించి... పొరుగు రాష్ట్రాలతో సమాన స్థాయికి వచ్చేవరకూ చేయూ తనివ్వాల్సిందేనని తేల్చిచెప్పారు. రాష్ట్ర ప్రయోజనాల కోసం పోరాడుతున్న ఎంపీలందరికీ అభినందనలు తెలిపారు. రాష్ట్ర ప్రభుత్వాన్ని ఇబ్బంది పెట్ట డం అంటే ప్రజలను ఇబ్బంది పెట్టడమేనని అన్నారు. ప్రతిపక్షం లేఖల ద్వారా అడుగడుగునా ఆటంకాలు కల్పిస్తోందని దుయ్యబట్టారు. తెలిసిచేసినా తెలి యక చేసినా రాష్ట్రప్రయోజనాలకు విరుద్ధంగా ఫిర్యాదులు పంపడం ప్రతిపక్షం అరాచకాలకు పరాకాష్ట అని మండిపడ్డారు. నేటినుంచి 116 రోజులు జల సంరక్షణ పనుల్లో అందరూ భాగస్వాములు కావాలని ఆయన పిలుపునిచ్చారు.

మే నాటికి రాష్ట్రవ్యాప్తంగా ఏసీబీకి సొంతభవనాలు

కేంద్రపౌరవిమానయానశాఖ మంత్రి పూసపాటి అశోక్‌గజపతిరాజు

విజయనగరం, న్యూస్‌లీడర్:

అవినీతినిరోధకశాఖ (ఏసిబి)కు మే నాటికి రాష్ట్రవ్యాప్తంగా సొంతభవనాలు నిర్మిస్తామని కేంద్ర పౌరవిమానయానశాఖ మంత్రి పూసపాటి అశోక్‌గజపతిరాజు తెలిపారు. స్థానిక కాలిగాట్ కాలనీలో ఏసిబి జిల్లాశాఖ నూతన భవనాన్నిసోమవారం ఆయన ప్రారంభించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ రాష్ట్ర ప్రభుత్వం పారదర్శకంగా పని చేస్తుందనేందుకు నిదర్శనంగా రాష్ట్రవ్యాప్తంగా ఏసిబిని పటిష్టవంతం చేస్తు న్నామన్నారు. అందులోభాగంగా వాటికి సొంత భవనాలు యుద్ధప్రాతిపదికన నిర్మిస్తున్నామని తెలిపారు. రాష్ట్రవిభజనకు ముందు మూడుసొంతభవనాలు ఉండగా, ప్రస్తుతం వాటి సంఖ్య ఐదింటికి చేరిందన్నారు. మే నాటికి సంపూ ర్ణమవుతుందని తెలిపారు. ఏసిబి పనితీరు ప్రస్తుతం బాగుందని, మరింత సమర్థవంతంగా పనిచేసి అవినీతిని రాష్ట్రంలో అరికట్టాలని ఆకాంక్షించారు. అప్పుడే ప్రజలకు ప్రభుత్వ పథకాలు సక్రమంగా అందుతాయని తెలిపారు. కార్యక్రమంలో జిల్లా మంత్రి సుజయకృష్ణరంగారావు, ఏసిబి డైరెక్టర్ ఠాగూర్, జెడ్పీ ఛైర్‌పర్సన్ శోభాస్వాతిరాణి, ఎమ్మెల్యేలు మీసాల గీత, పతివాడ నారాయణస్వామినాయుడు, కె.ఎ.నాయుడు, ఎమ్మెల్సీ గాదె శ్రీనివాసుల నాయుడు, జిల్లా కలెక్టర్ వివేక్‌యాదవ్, ఎస్పీ పాలరాజు, జేసి లక్ష్మర్ తదితరులు పాల్గొన్నారు.



సమావేశంలో మాట్లాడుతున్న మంత్రి అశోక్

ఏప్రిల్ 21న నవోదయ ప్రవేశానికి ఎంపిక పరీక్ష

కొమ్మాది, న్యూస్‌లీడర్:

కొమ్మాది, జవహర్ నవోదయ విద్యాలయంలో 2018వ సంవత్సరంలో ఆరవ తరగతిలో ప్రవేశానికై ఎంపిక పరీక్షను ఏప్రిల్ 21వ తేదీన నిర్వహించనున్నట్లు ప్రిన్సిపాల్ కె. సంజయ్ తెలిపారు. ఈ పరీక్ష ఫిబ్రవరి 10వ తేదీన నిర్వహించాల్సి ఉండగా పరిపాలనా కారణాలవలన వాయిదా పడ్డట్లు సంబంధిత అధికారులు తెలియజేశారని ఆయన అన్నారు. తల్లిదండ్రులు, అభ్యర్థులు ఈ విషయాన్ని గమనించాలని, హాల్‌టికెట్లను ఎప్పటినుండి డౌన్లోడ్ చేసుకోవచ్చో సమాచారం వచ్చిన తరువాత పత్రికల ద్వారా తెలియజేస్తామని ప్రిన్సిపాల్ ఒక ప్రకటనలో తెలిపారు.



సంచలన వార్తా పత్రిక
లీడర్
8
విశాఖపట్నం | మంగళవారం 13-2-2018

ఏప్రిల్ 27 ట్రయాంగిల్ వార్



ఈ రోజుల్లో స్టార్ హీరోల సినిమాలు మొదటి వారంలోనే అనుకున్న కలెక్షన్స్ ని రాబట్టడం చాలా కామన్ అని అందరికి తెలిసిన విషయమే. దీంతో దరిదాపుల్లో ఏ సినిమా రిలీజ్ అవుతుందని ఆలోచించి వారి సినిమాలను రిలీజ్ చేసుకుంటారు. కానీ వచ్చే సమ్మర్ లో ముగ్గురు టాప్ హీరోలు తీసుకున్న నిర్ణయం అందరిని షాక్ కి గురిచేస్తోంది. ఏ మాత్రం ఆలోచించకుండా ముగ్గురు స్టార్స్ బాక్స్ ఆఫీస్ యుద్ధానికి దిగారు. వారు ఎవరో కాదు. రజినీకాంత్ - అల్లు అర్జున్ - మహేష్. ఈ ముగ్గురు హీరోల సినిమాల రిలీజ్ డేట్ లపై గత కొంత కాలంగా అనేక వార్తలు వస్తోన్న సంగతి తెలిసిందే. అయితే రజినీకాంత్ కాలా డేట్ ఎప్పుడైతే ప్రకటించాడో అప్పుడే భరత్ అనే నేను - నా పేరు సూర్య సినిమాల నిర్మాతలు కూడా రిలీజ్ డేట్ లపై ఫైనల్ నిర్ణయాన్ని తీసేసుకున్నారు. కాలా వచ్చే ఏప్రిల్ 27నే వారిద్దరు కూడా రాబోతున్నట్లు తేలిపోయింది. అయితే ముందు నుంచి భరత్ అనే నేను చిత్ర యూనిట్ ఏప్రిల్ 27అని చెప్పుకుంటూ వస్తోంది. అదే తరహాలో నా పేరు సూర్య నిర్మాత కూడా షూటింగ్ మొదట్లోనే ఆ డేట్ కి రాబోతున్నట్లు చెప్పేశాడు. అయితే వీరి మధ్యలోకి ఇప్పుడు సడన్ గా రజినీకాంత్ ఎంట్రీ ఇచ్చాడు. మొదట2.0 తో భయపెట్టి ఫైనల్ గా కాలాతో షాక్ ఇచ్చాడు. అదే డేటును లాక్ చేసుకున్నాడు. ఈ సినిమాపై ప్రస్తుతం అంచనాలు బాగానే ఉన్నాయి. కోలీవుడ్ లో అయితే ఆ టైమ్ లో ఏ సినిమా రజినీతో పోటీ పడటానికి సాహసం చేయడం లేదు. కొన్ని సినిమాలు వాయిదా పడ్డాయి కూడా. కానీ మన హీరోలు మాత్రం తగ్గేది లేదు అంటున్నారు. బన్నీ సినిమాపై కూడా అంచనాలు బాగానే ఉన్నాయి. రీసెంట్ గా రిలీజ్ అయిన ఫస్ట్ ఇంపాక్ట్ కి అందరు ఫిదా అయ్యారు. ఇకపోతే సూపర్ స్టార్ మహేష్ బాబు కూడా సరికొత్తగా సీఎం పాత్రలో కనిపించడానికి రెడీ అవుతుండడంతో తెలుగు ప్రేక్షకుల్లో ఆసక్తి బాగా పెరిగింది. అందులోనూ కొరటాల తెరకెక్కిస్తుండడం చూస్తుంటే సినిమా బాక్స్ ఆఫీస్ బద్దలు కొట్టడం పక్కా అనిపిస్తోంది. మరి ఈ స్ట్రాంగ్ పోటీలో ఎవరు నెగ్గుతారో చూడాలి.

రూటు మార్చిన ఓంకార్



ఆట' అనే ఒక డాన్స్ రియాలిటీ షో ద్వారా ఛానల్ రేటింగ్స్ ని ఏ స్థాయికి తీసుకెళ్లవచ్చో నిరూపించిన యాంకర్ గా ఓంకార్ పేరు చాలా ప్రత్యేకంగా చెప్పుకోవచ్చు. దీన్ని ఒక విప్లవంగా మార్చిన ఘనత కూడా అతనికే దక్కుతుంది. నాటకీయత ఎక్కువయ్యేది అనే కామెంట్స్ విన్పించినప్పటికీ ఓంకార్ మాత్రం పెద్ద పేరే సంపాదించుకున్నాడు. ఆ ట్రెండ్ అలాగే కొనసాగింది కాని ఓంకార్ మాత్రం తన లైఫ్ టార్గెట్ అయిన సినిమాల వైపు వచ్చేసి దర్శకత్వం ద్వారా తన అసలు టాలెంట్ ను ప్రపంచానికి పరిచయం చేసే పనిలో పడ్డాడు. గత ఏడాది వచ్చిన రాజు గారి గది 2 మేకింగ్ పరంగా ఓంకార్ కు మంచి పేరు తీసుకొచ్చింది. మొదటి భాగం అంత మేజిక్ చేయలేకపోయినా తనలో మంచి టెక్నీషియన్ ఉన్నాడని మాత్రం ఓంకార్ మరోసారి ప్రూవ్ చేసాడు. దీని తర్వాత బెల్లంకొండ సాయి శ్రీనివాస్ హీరోగా స్పోర్ట్స్ బ్యాక్ డ్రాప్ లో ఓంకార్ ఒక మూవీ ప్లాన్ చేసినట్టు గతంలోనే వార్తలు వచ్చాయి. కాని అది ఇంకా కార్యరూపం దాల్చడానికి టైం పట్టే అవకాశాలు ఉండటంతో ఈ లోపు స్టార్ మా ఛానల్ కోసం ఓంకార్ త్వరలో ఒక రియాలిటీ షో చేయబోతున్నాడు అనే వార్తలు వస్తున్నాయి. ఇది అఫీషియల్ గా బయటికి వచ్చిన న్యూస్ కానప్పటికీ ఓంకార్ కున్న పేరు దృష్ట్యా ఈ షో మంచి సక్సెస్ అవుతుంది అనే అంచనాలో ఉందట సదరు ఛానల్. అది దేనికి సంబంధించింది అనే వివరాలు తెలియాల్సి ఉంది. ఈ రకంగా చూసుకుంటే ఓంకార్ తనకు లైఫ్ ఇచ్చిన బుల్లితెరకు కం బ్యాక్ ఎంట్రీ ఇచ్చినట్టే.

సాల్ట్ అండ్ స్వీట్‌గా
పాలక్ పల్వానీ



తెలుగులోకి కొత్త అమ్మాయిలు తెగ వచ్చేస్తుండడంతో.. ఇప్పటికే హీరోయిన్స్ గా ఉన్నవాళ తమ సత్తా చాటేందుకు గట్టిగానే ప్రయత్నిస్తున్నారు. గతంలో అందాల ప్రదర్శన విషయంలో ఆచితూచి వ్యవహరించిన వారు కూడా.. ఇప్పుడు కంచెలు తెంచేసుకుంటున్నారు. అబ్బాయితో అమ్మాయి మూవీలో నాగశౌర్యతో కలిసి నటించిన భామ పాలక్ లల్వాని. ఆ సినిమాలో అంతగా తనలోని గ్లామర్ యాంగిల్ ను ఈ వయ్యారి బయటకు తీయలేదు. కానీ ఇప్పుడు జువ్వ అంటూ రంజిత్ అనే కుర్రాడి పక్కన నటిస్తోంది. ఈ సినిమాకు సంబంధించి 'ఓ కలా' అంటూ సాగే పాటకు ప్రోమోను రిలీజ్ చేశారు. ఈ ప్రోమోలో తారాజువ్వల్లాంటి పాలక్ లల్వాని అందాలే ప్రధాన ఆకర్షణ అనడంలో ఆశ్చర్యమేమీ లేదు. అంతగా తన ట్యాలెంట్ చూపించేసింది ఈ భామ. డ్రెసింగ్ నుంచి ఎక్స్ పోజింగ్ వరకూ.. గ్లామర్ తో కుర్రాళ్లను రెచ్చగొట్టేందుకు అవసరమైన అన్ని ప్రయత్నాలను ఈ పిల్ల బాగానే చేసింది. ఎంఎం కీరవాణి మ్యూజిక్ కావడంతో.. జువ్వలో వినిపిస్తున్న సంగీతం కూడా అలరించేందిగానే ఉంది. హీరోతో కెమిస్ట్రీ పండిచేయడానికి కూడా అస్సలు మొహమాటాలు పెట్టుకోలేదు పాలక్ లల్వాని. మొత్తానికి టాలీవుడ్ లో గ్లామర్ హీరోయిన్ గా ఎదగాలంటే ఏం చేయాలనే సీక్రెట్ ను పసిగట్టేసి నట్లుగానే ఉంది పాలక్. మరి ఈ అందాలు ఆమెకు బ్రేక్ ఇస్తాయో లేదో చూడాలి.

ఎయిర్‌టెల్ పాప తెరంగేట్రం



టీవీ యాడ్స్ చూసే వాళ్ళకు బాగా పరిచయమున్న మొహం సాషా చెత్రిది. పేరు చెప్పగానే గుర్తుపట్టలేకపోవచ్చు కాని ఎయిర్ టెల్ కంపెనీ మొబైల్ నెట్వర్క్ ఛాలెంజ్ యాడ్ లో 4జి గురించి పదే పదే ఊదరగొట్టి పొట్టి జుట్టుతో కనిపించిన అమ్మాయి అంటే మాత్రం వెంటనే మైండ్ లో ఫ్లాష్ అయిపోతుంది. లుక్స్ లోనే కాకుండా చక్కని స్మైల్ తో యాక్టింగ్ తో ఆ యాడ్ రక్తి కట్టేలా బాగా నటించి సక్సెస్ అవ్వడంలో కీలక పాత్ర పోషించింది. ఇప్పుడు ఈ పాప సినిమాల వైపు అడుగులు వేస్తోంది. అది కూడా తన మొదటి సినిమా తెలుగు అయ్యే అవకాశాలు ఎక్కువగా ఉన్నాయి. గతంలో కేరింత అనే యూత్ ఫుల్ మూవీ తీసిన సాయి కిరణ్ అడవి దీనికి దర్శకత్వం వహించబోతున్నాడు. ఆడిషన్ కు వచ్చిన సాషా తన స్కిల్స్ తో దర్శకుడితో పాటు నిర్మాతను కూడా మెప్పించిందట. హీరో తదితర వివరాలు ఇంకా తెలియాల్సి ఉంది. సాషా చెత్రి నార్త్ ఇండియన్. ఉత్తరాఖండ్ లోని డెహ్రాడూన్ కు చెందిన సాషా ఉన్నత విద్యాభ్యాసం ముంబైలో జరిగింది. ఎయిర్ టెల్ యాడ్ చేయడానికి మందు కాపీ రైటర్ గా పని చేసిన సాషా ఆ యాడ్ తెచ్చిన పాపులారిటీతో కొత్త కెరీర్ వైపు దారులు వేసుకుంది . ఒక అక్కయ్య ఉన్న సాషా తల్లితండ్రులకు ఇద్దరే కూతుళ్ళు. బాగా విసిగించిన యాడ్ గా సాషా చేసిన ఎయిర్ టెల్ యాడ్ సోషల్ మీడియాలో పేరు తెచ్చుకుంది. అందులో తన తప్పు లేదు కాబట్టి అందరు కంపెనీనే నిందించారు. కేవలం ఇందులో నటించడం కోసమే తన పొడవాటి జుట్టును కత్తిరించుకుని బాబ్డ్ హెయిర్ లోకి మారింది సాషా.

పూజా తగ్గట్లేదు



అంతకు ముందు ఏమో కాని అల్లు అర్జున్ డిజే సినిమాలో ఒక్క బికినీ సీన్ తోనే స్టార్ అయిపోయిన పూజా హెగ్డేకు గోల్డెన్ టైం రన్ అవుతోంది. గతంలో పేరున్న దర్శకుల సినిమాల్లోనే చేసినా టైం కలిసి రాక అన్ని ఫ్లాప్ అయిన పూజా ఒక దశలో ఐరన్ లెగ్ అని ముద్ర కూడా వేయించుకుంది. ముకుందా - ఒక లైలా కోసం ఫలితం అలాంటిది మరి. హిందీలో హృతిక్ రోషన్ పక్కన లాగాన్ లాంటి మాస్టర్ క్లాసిక్ తీసిన అశుతోష్ గోవారికర్ దర్శకత్వంలో వచ్చిన మొహెంజోదారో సైతం అట్టర్ ఫ్లాప్ కావడంతో కొంత సైలెంట్ అయిన పూజా హెగ్డే ఇప్పుడు ఫుల్ స్వింగ్ లో ఉంది. బెల్లంకొండ సాయిశ్రీనివాస్ తో చేస్తున్న సాక్ష్యం ఫినిషింగ్ స్టేజిలో ఉండగా రంగస్థలంలో రామ్ చరణ్ సరసన ఒక ఐటెం సాంగ్ లో జిల్ జిగేల్ రాణిగా స్టెప్స్ కూడా వేసింది. ఇవి కాకుండా మహేష్ బాబు-వంశీ పైడిపల్లి కాంబోలో దిల్ రాజు - అశ్వినిదత్ సంయుక్తంగా నిర్మించబోయే సినిమాలో కూడా తననే హీరొయిన్ గా ఎంచుకున్నారు. ఇది తనకు ఖచ్చితంగా మేజర్ బ్రేక్ అవుతుంది అని నమ్ముతోంది పూజా. భరత్ అనే నేను షూటింగ్ పూర్తి కాగానే ఇది సెట్స్ పైకి వెళ్తుంది. తనకి మేజర్ అసెట్ అయిన బాడీ విషయంలో పూజా హెగ్డే చాలా కేర్ తీసుకుంటోంది అని చెప్పడానికి పైన ఫోటోలే నిదర్శనం. పదునైన నడుము ఒంపులతో వెనక నుంచి కళ్ళు తిప్పుకోలేని ఫిట్నెస్ తో పూజా తాను ఎంత కష్టపడుతోందో చెప్పకనే చెబుతోంది. డిమాండ్ పీక్స్ లో ఉన్న పూజా బాడీపై ఈ మాత్రం శ్రద్ధ తీసుకోవడం చాలా అవసరం.

సింగింగ్‌లో షాలిని పాండే



2017 ను ఎవ్వరు మర్చిపోయినా అర్జున్ రెడ్డి లో నటించిన నటీనటులు మాత్రం అస్సలు మరచిపోలేరు. ఒక్కసారిగా చిత్ర యూనిట్ తలరాతలను మార్చేసిన ఆ సినిమా టాలీవుడ్‌లో ట్రెండ్ సెట్ సినిమాగా నిలిచింది. యువ తకు బాగా కనెక్ట్ అయిన ఆ సినిమాపై ఇప్పటికి గ్రూప్ డిస్కర్షన్స్ జరుగుతున్నాయంటే ఏ రేంజ్ లో పాకిందో అర్థం చేసుకోవచ్చు. ఇక అసలు విషయానికి వస్తే.. ఆ సినిమాలో బేబీ అంటూ ప్రీతి పాత్రలో అందంగా కనిపించిన శాలిని పాండేకు స్పెషల్ ఇమేజ్ వచ్చింది. ప్రస్తుతం తెలుగు తమిళ్ లో వరుసగా ఆఫర్స్ ని అందుకుంటుంది. అయితే సినిమాలో బేబీ అంటూ హార్ట్ ని టచ్ చేసిన ఈ బ్యూటీ ఇప్పుడు కొత్త అవతారం ఎత్తింది. తనలోని సరికొత్త టాలెంట్ ని ప్రేక్షకులకు చూపించడానికి రెడీ అవుతోంది. షాలిని పాటలను చాలా బాగా పాడుతుందట. ముందుగా ఈ విషయం పెద్దగా ఎవరికి తెలియకపోయినప్పటికి రీసెంట్ గా రిలీజ్ చేసిన ఒక ప్రోమో ద్వారా క్లారిటీ వచ్చేసింది. అసలు పాడింది షాలినేనా అనే కామెంట్స్ వినిపిస్తున్నాయి. ప్రేమికుల రోజు కానుకగా నా ప్రాణమై అనే ప్రయివేట్ సాంగ్ తో షాలిని లవ్ టచ్ ని ఇవ్వబోతోంది. ఇండియన్ పాప్ రాక్ బ్యాండ్ లగొరి కంపోజ్ చేసిన మ్యూజిక్ కి షాలిని శ్రుతి కరెక్ట్ గా సెట్ అయ్యింది. పాడింది ఒక లైన్ అయినా చాలా స్వీట్ గా ఉందనే కామెంట్స్ వినిపిస్తున్నాయి. ఇక ఫుల్ సాంగ్ ని ఈ నెల 14న రిలీజ్ చేయబోతున్నారు. ప్రస్తుతం షాలిని కోలీవుడ్ లో 100% కాదల్ అనే సినిమాలో నటిస్తోంది. జీవి.ప్రకాష్ కుమార్ ఆ సినిమాలో హీరోగా నటిస్తున్నాడు.

Printed, Published and Owned by V.V.Ramana Murthy and Printed at LEADER PRESS, 58-14-109/5, Block No. 113 A, VUDA Layout, Marripalem, Visakhapatnam - 530009, A.P. and Published at 47-10-7/3, Diamond Park Junction, Visakhapatnam - 530016, A.P.
EDITOR - V.V. RAMANA MURTHY, RNI NO: 72163/99, Registered Postal Regd. No. - VSP/211/2015-17 E-MAIL andhraleader@gmail.com, Telephone Nos. 0891-6660599, 98488 49832

ఉపాధి పనులను సద్వినియోగం చేసుకోవాలి: ఎంపీపీ గౌరీలక్ష్మి

మునగపాక, న్యూస్‌లీడర్: జాతీయ గ్రామీణ ఉపాధి పనులను అందరూ సద్వినియోగం చేసుకోవాలని ఎంపీపీ దాసరి గౌరిలక్ష్మి కోరారు. మండలంలోని నాగవరంలో గ్రామంలో సోమవారం ఉపాధి పనులను గౌరిలక్ష్మి ప్రారంభించారు. ఉపాధి పనులు కూలీలకు ఎంతగానో ఉపయోగపడతాయన్నారు. అవసరమైన వారందరికీ ఈ పథకంద్వారా పనులు కల్పించడం జరుగుతుందన్నారు. ఈ కార్యక్రమంలో వైసీపీ నాయకుడు దాసరి అప్పారావు, ఎన్ఆర్‌జీఎస్ సిబ్బంది, కూలీలు పాల్గొన్నారు.

మహా శివరాత్రికి ముస్తాబైన శివాలయాలు


ముస్తాబవుతున్న సాధువుగుడి


శారదానది ఒడ్డునగల ధర్మలింగేశ్వస్వామి ఆలయం

అనకాపల్లి టౌన్, న్యూస్‌లీడర్:
పట్టణంలో శారదానది ఒడ్డునగల శ్రీ ఉమాసమేత రామలింగేశ్వరస్వామి దేవస్థానం మంగళవారం జరగనున్న మహాశివరాత్రి ఉత్సవాలకు ముస్తాబు అయింది. ఈ ఆలయంలో శివరాత్రి ఉత్సవాలను పురస్కరించుకొని ఉదయం 4 గంటల నుంచి పంచామృతాభిషేకాలతో శివునికి ప్రత్యేక పూజలు నిర్వహిస్తామని ఆలయ ప్రధాన అర్చకులు రఘు తెలిపారు. మంగళవారం రాత్రి 10 గంటలకు ఆలయ ప్రాంగణంలో దీపాలంకరణ, రాత్రి 11 గంటలకు మహాన్యాసక పూర్వక ఏకాదశ రుద్రాభిషేకములు తెలవారుజాము వరకు నిర్వహిస్తామన్నారు. కావున ఈ కార్యక్రమంలో పెద్ద ఎత్తున భక్తులు పాల్గొని స్వామివారి తీర్థ ప్రసాదాలు స్వీకరించాలని రఘు కోరారు. అలాగే సాధువుగుడివద్ద గల శివాలయంలో మహాశివ రాత్రి ఉత్సవాలను పురస్కరించుకొని ఆలయాన్ని ముస్తాబు చేశారు.


అర్చకులు రఘు

భక్తులకు ఎటువంటి అసౌకర్యం కలగకుండా ప్రత్యేక ఏర్పాట్లను నిర్వాహకులు చేపట్టారు. తెల్లవారుజాము నుంచి ప్రత్యేక పూజా కార్యక్రమాలు నిర్వహిస్తున్నట్లు ఆలయ నిర్వాహకులు తెలిపారు. అలాగే కన్యకా పరమేశ్వరి ఆలయంపక్కనగల శ్రీ సిద్ధి లింగేశ్వరస్వామి ముస్తాబు అయింది. శివరాత్రి వేడుకలను పురస్కరించుకొని ఆలయానికి వచ్చే భక్తుల రద్దీ దృష్ట్యా ఆలయ ఈవో పీఎల్ఎన్ రాజు తగిన చర్యలు చేపట్టారు. అలాగే వేల్పులవీధివద్దగల శ్రీ కాశీవిశ్వేశ్వర ఆలయం మహాశివరాత్రి ఉత్సవాలకు సర్వాంగ సుందరంగా ముస్తాబు అయింది. భక్తుల దర్శనానికి ఎటువంటి ఇబ్బందులు కలగకుండా క్యూ లైన్లను ఏర్పాటు చేశారు. అలాగే పట్టణలోగల పలు శివాలయాలవద్ద నిర్వాహకులు పలు ఏర్పాట్లు చేశారు. అలాగే సాధువుగుడివద్ద నిర్వహించే మహాశివరాత్రి వేడుకల బ్రోచర్‌ను టీడీపీ అర్బన్ జిల్లా ఉపాధ్యక్షులు మళ్ల సురేంద్ర, కొణతాల బాలసుబ్రహ్మణంలు సోమవారం ఆవిష్కరించారు. ఈ కార్యక్రమంలో బుద్ధ భూలోకనాయుడు, కాండ్రేగుల సత్యనారాయణ, యల్లపు శ్రీనివాసరావు, బొద్దేడ సత్యనారాయణ తదితరులు పాల్గొన్నారు.


ఉత్సవాల బ్రోచర్‌ను ఆవిష్కరిస్తున్న సురేంద్ర

ఉత్తరాంధ్ర అభివృద్ధి లక్ష్యంగా కేంద్రంపై పోరాటం

మాజీ మంత్రి కొణతాల

మాడుగుల, న్యూస్‌లీడర్:
వెనుకబడిన ఉత్తరాంధ్ర అభివృద్ధే లక్ష్యంగా కేంద్రంపై పోరాటం చేస్తున్నామని ఉత్తరాంధ్ర చర్చా వేదిక కన్వీనర్, మాజీ మంత్రి కొణతాల రామకృష్ణ అన్నారు. సోమవారం ఉదయం మాడుగుల జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాలలోను, మాడుగుల బస్టాండ్ ఆవరణలోనూ ఉత్తరాంధ్ర జనఘోష పేరుతో కార్యక్రమం నిర్వహించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ మూడు జిల్లాల్లోనే కాకుండా రాష్ట్ర వ్యాప్తంగా ఈ కార్యక్రమం నిర్వహిస్తున్నామన్నారు. రాష్ట్రానికి జరిగిన అన్యాయాన్ని విద్యార్థులకు వివరిస్తూ ప్రత్యేక హోదా ఏర్పాటు చేయాలని, విశాఖలో రైల్వేజోన్ ఏర్పాటు చేయాలని, పోలవరానికి నిధులు కేటాయించాలంటూ విద్యార్థులచే నినాదాలు చేయించారు. అనంతరం వారు మాట్లాడుతూ 2014లో రాష్ట్రం విడిపోయేటప్పుడు కేంద్రం కొన్ని హామీలు ఇచ్చిందని వాటిని అమలు చేయకుండా మోసం చేసిందన్నారు. పోలవరం ప్రాజెక్టు, విశాఖ రైల్వేజోన్, గిరిజన విశ్వవిద్యాలయం ఏర్పాటు చేసేవరకు కేంద్రంపై పోరాటం సాగిస్తామన్నారు. ఈ కార్యక్రమంలో చీడికాడ జెడ్పీటీసీ సభ్యురాలు


మాట్లాడుతున్న మాజీ మంత్రి కొణతాల

టి.సత్యవతి, వీపీజీ కుమార్, మాజీ సర్పంచ్ దంటేటి సూర్యారావు, భీమరశెట్టి పైడినాయుడు, కనిశెట్టి నగేష్, మలసాల కిషోర్, అదపా నర్సింహమూర్తి, పుట్టా మురళీకృష్ణ, సూరిశెట్టి అచ్చియ్యనాయుడు, మళ్ల కిషోర్, పుట్టా బలరాం, రాపేటి గోవింద తదితరులు పాల్గొన్నారు.

విద్యార్థులకు బయో టాయిలెట్ ఏర్పాటు



మాడుగుల, న్యూస్‌లీడర్: మాడుగుల జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాలలో డ్రెడ్జింగ్ కార్పొరేషన్ ఆఫ్ ఇండియా వారి సహకారంతో విద్యార్థులకు నాలుగు బయో టాయిలెట్లు ఏర్పాటు చేశారు. ఈ విషయమై ప్రధానోపాధ్యాయులు పి.జగన్నాథం మాట్లాడుతూ విద్యార్థులు పడుతున్న ఇబ్బందులను గమనించి డ్రెడ్జింగ్ కార్పొరేషన్ ఆఫ్ ఇండియా సుమారు 4 లక్షల రూపాయలతో ఇక్కడ బయో టాయిలెట్లు ఏర్పాటు చేసిందన్నారు. ప్రస్తుతం ఈ పాఠశాలలో 303 మంది విద్యార్థులున్నారని వారందరికీ ఇవి ఎంతగానో ఉపయోగపడతాయన్నారు. ఈ కార్యక్రమంలో ఉపాధ్యాయులు కోటి తదితరులు పాల్గొన్నారు.

25న పడమటమ్మ అమ్మవారి తీర్థ మహోత్సవం



కశింకోట, న్యూస్‌లీడర్:
ఈ నెల 25 తేదీన కశింకోటలో వెలిసియున్న శ్రీ పడమటమ్మ అమ్మవారి మొదటి తీర్థ మహోత్సవం అత్యంత వైభవంగా నిర్వహించేందుకు ఏర్పాట్లు చేస్తున్నామని ఉత్సవ కమిటీ సభ్యులు తెలిపారు. దీనిలో భాగంగా ఉదయం నుంచి అమ్మవారి ప్రత్యేక పూజలు నిర్వహిస్తామన్నారు. అలాగే మధ్యాహ్నం 12 గంటలకు అమ్మవారి ఆలయంవద్ద భారీ అన్నసమారాధన కార్యక్రమం నిర్వహిస్తున్నట్లు తెలిపారు. అలాగే సాయంత్రం 4 గంటల నుంచి చిడత భజనలు, కోలాటములు, తోడపెద్దు సేవలు, బాణా సంచా వెలుగులతో తీర్థం నిర్వహిస్తున్నట్లు తెలిపారు. రాత్రి 9 గంటలకు డ్యాన్స్ హంగామా-2018 అనే కార్యక్రమం నిర్వహిస్తున్నామని భక్తులు విచ్చేసి అమ్మవారి తీర్థ మహోత్సవంలో పాల్గొనాలని వారు కోరారు.

టీడీపీ ఆధ్వర్యంలో ఓటర్ల నమోదు కార్యక్రమం

మునగపాక, న్యూస్‌లీడర్:
తెలుగుదేశం పార్టీ ఆధ్వర్యంలో సోమవారం ఓటర్ల నమోదు కార్యక్రమం చేపట్టారు. మునగపాక మండల తెలుగుదేశం పార్టీ కార్యాలయంవద్ద ఏర్పాటు చేసిన ప్రత్యేక శిబిరంలో కొత్త ఓటర్ల నుంచి దరఖాస్తులు స్వీకరించారు. ఈ సందర్భంగా 18 ఏళ్ళు నిండిన వారంతా తప్పకుండా తమ ఓటును నమోదు చేసుకోవాలని టీడీపీ నాయకులు కోరారు. రూరల్ జిల్లా టీడీపీ అధ్యక్షులు, ఎలమంచిలి ఎమ్మెల్యే పంచకర్ల రమేష్‌బాబు ఆదేశాల మేరకు ఈ ఓటర్ల నమోదు కార్యక్రమం చేపట్టినట్లు తెలియజేశారు. ఈ కార్యక్రమలో మాజీ ఎంపీపీ ఆదారి మంజు, మండల టీడీపీ అధ్యక్షుడు దాడి ముసిలినాయుడు, మార్కెట్ కమిటీ వైస్ చైర్మన్ దొడ్డి శ్రీనివాసరావు, మండల టీడీపీ అధికార ప్రతినిధి ఆదారి కాశీబాబు, టీడీపీ నాయకులు యల్లపు వెంకటభాస్కరరావు, మళ్ల వరహానర్సింగరావు, మారిశెట్టి వెంకటరమణ, విల్లూరి నర్సింగరావు, బోదకుర్తి గణేష్, కాండ్రేగుల నాయుడు, రాజశేఖర్ తదితరులు పాల్గొన్నారు.


దరఖాస్తులు స్వీకరిస్తున్న దృశ్యం

ఘనంగా విద్యాధరి స్కూల్ వార్షికోత్సవ వేడుకలు


వేడుకలను ప్రారంభిస్తున్న ఎమ్మెల్యే పీలా, రత్నాకర్

అనకాపల్లి, న్యూస్‌లీడర్:
పట్టణంలోగల విద్యాధరి పబ్లిక్ స్కూల్ 13వ వార్షికోత్సవ వేడుకలు స్థానిక రావుగోపాలరావు కళాక్షేత్రంలో ఘనంగా నిర్వహించారు. ఈ వేడుకలను ఎమ్మెల్యే పీలా గోవింద సత్యనారాయణ, డైట్ కరస్పాండెంట్ దాడి రత్నాకర్‌లు ప్రారంభించారు. ఈ సందర్భంగా పీలా మాట్లాడుతూ విద్యార్థులు క్రమశిక్షణతో మెలగాలని, ఉన్నతస్థానాలకు ఎదగాలని ఆకాంక్షించారు. రత్నాకర్ మాట్లాడుతూ ఆడపిల్లలు ఉన్నత చదువులు చదివేందుకు వారి తల్లిదండ్రులు మంచి ప్రోత్సాహాన్ని అందించాలన్నారు. అనంతరం స్కూల్ విద్యార్థులు ప్రదర్శించిన పలు సాంస్కృతిక కార్యక్రమాలు అందరినీ విశేషంగా ఆకట్టుకున్నాయి. ఈ కార్యక్రమంలో స్కూల్ కరస్పాండెంట్ వై.శివరామకృష్ణ, ప్రిన్సిపల్ వై.మాలతి, ఉపాధ్యాయులు, విద్యార్థులు, విద్యార్థుల తల్లిదండ్రులు పాల్గొన్నారు.

ఘనంగా బత్తుల జన్మదిన వేడుకలు


రోగులకు పండ్లు పంపిణీ చేస్తున్న దృశ్యం

బుచ్చెయ్యపేట, న్యూస్‌లీడర్:
మండల తేదేపా నాయకుడు, మాజీ ఎంపీపీ బత్తుల తాతయ్యబాబు జన్మదిన వేడుకలు బుధవారం ఘనంగా నిర్వహించారు.వడ్డాదిలోని ఆయన అభిమానులు, పార్టీ కార్యకర్తలు, పంచాయితీ వార్డు సభ్యులు సంయుక్తంగా కేక్ కట్ చేసి పంపిణీ చేశారు. స్థానిక రామలింగేశ్వరాలయంలో తాతయ్యబాబు పేరిట పూజలు నిర్వహించారు. అనంతరం స్థానిక ప్రభుత్వ, ప్రవేటు ఆసుపత్రులలోని రోగులకు పండ్లు, బిస్కెట్లు, పాలపేకట్లు పంపిణీ చేశారు. కార్యక్రమంలో ఉపసర్పంచ్ సయ్యపురెడ్డి శ్రీనువాసరావు, వార్డు సభ్యులు దొండా గిరిబాబు, తదితరులు పాల్గొన్నారు.

ఇసుక తవ్వకాలు చేపడితే చర్యలు

బుచ్చెయ్యపేట, న్యూస్‌లీడర్: మండలంలో ఇసుక అక్రమ తవ్వకాలకు అడ్డుకట్ట వేస్తామని తహాశీల్దార్ కేవివి శివ అన్నారు. స్థానిక పోలీసు సిబ్బందితో కలిసి ఆదివారం సాయంత్రం పెదమదీన వెదుళ్లగెడ్డలో ఇసుక రీచ్‌లను పరిశీలించారు. ఇక్కడ ఇసుక తవ్వకాలు చేపట్టకుండా ఉండేందుకు ట్రెంచ్‌లు ఏర్పాటుచేయాలని సిబ్బందిని ఆదేశించారు.ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ ఇసుక తవ్వకాలు, అక్రమ రవాణా చేపడితే కఠిన చర్యలు తప్పవని హెచ్చరించారు. మండలంలోని అన్ని ఇసుక రీచ్‌లలోను కందకాలు తవ్విస్తామని తెలిపారు.


వెదుళ్లగెడ్డ పరిశీలన

నవరత్నాలపై విస్తృత ప్రచారం

రావికమతం, న్యూస్‌లీడర్
రాష్ట్రంలో నడుస్తున్న ప్రజావ్యతిరేక పాలనపై ప్రతిపక్ష నేత వైసిపి అధినేత ప్రవేశపెట్టిన నవరత్నాల పథకాలపై అవగాహన సదస్సులు నిర్వహిస్తామని మాజీ ఎమ్మెల్యే, పార్టీ అధికార ప్రతినిధి కరణం ధర్మశ్రీ తెలిపారు. సోమవారం ఆయన మండలంలో గల కొత్తకోటలో జరిగిన విలేకర్ల సమావేశంలో మాట్లాడుతూ చంద్రబాబునాయుడు ముఖ్య మంత్రిగా అధికారం చేపట్టక రాష్ట్రంలో అవినీతి రాజ్యమేలు తుందన్నారు. సంక్షేమ పథకాలు అమల్లో వివక్ష చూపుతున్నారన్నారు. జన్మభూమి కమిటీల ద్వారా ప్రజాధనాన్ని దిగమింగుతున్నారన్నారు. ఎన్నికల ముందు ఇచ్చిన హామీలు ముఖ్యంగా రుణమాఫీ, డ్వాక్రా రుణమాఫీ, ఇంటింటా ఉద్యోగం, నిరుద్యో భృతి వంటి హామీలు తుంగలో తొక్కారన్నారు. జగన్ ముఖ్యమంత్రి అయిన తర్వాత ఈ నవరత్నాలు ప్రతీ ఇంటికి చేరవేస్తారన్నారు. ముందుగా ఈ పథకాలపై విస్తృతంగా ప్రచారం నిర్వహిస్తామన్నారు. ఈ కార్యక్రమంలో డిసిఎంఎస్ చైర్మన్ ముక్కా మహాలక్ష్మినాయుడు, డిసిసిబి డైరెక్టర్ గుమ్ముడు సత్యదేవా, వైసిపి మండల అధ్యక్షులు కంచిపాటి జగ్గారావు, శీలం శంకరరావు, వెల్లంకి శ్రీనివాసరావు పాల్గొన్నారు.


మాట్లాడుతున్న ధర్మశ్రీ

ఎంతో మహిమాన్వితం బలిఘట్టం ఆలయం


బ్రహ్మలింగేశ్వరస్వామి ఆలయం

నర్సీపట్నం, న్యూస్‌లీడర్
మహాశివరాత్రి ఉత్సవాలకు బలిఘట్టం బ్రహ్మలింగేశ్వ రస్వామి ఆలయం సిద్ధమైంది. రాజరాజేశ్వరి సహిత బ్రహ్మలింగేశ్వరస్వామి ఆలయంలో మూడ్రోజుల పాటు ప్రత్యేక పూజలు, అభిషేకాలు నిర్వహిస్తారు. పూర్వం బలి చక్రవర్తి లోక కళ్యాణార్ధం యజ్ఞం చేస్తున్న సమయంలో శివరాధన అవశ్యకత ఏర్పడి బ్రహ్మదేవుని గురించి తపస్సు చేయగా బ్రహ్మ స్వయంగా ఒక శివలింగాన్ని ఇక్కడ ప్రతిష్ఠించారని చెబుతుంటారు. దీంతో బ్రహ్మలింగేశ్వరస్వామిగా పిలుస్తుంటారు. పరమేశ్వరునికి తపస్సు చేయగా విష్ణుమూర్తి వరాహ అవతారంలో వచ్చి నీరు తెచ్చాడని, దీంతో ఇక్కడ ఉన్న నదికి వరహానది అని పేరు వచ్చిందని పూర్వకులు చెబుతుంటారు, బలిఘట్టంవద్ద దీనిని రక్షణ కాశీగా పిలుస్తుంటారు. శివరాత్రి సందర్భంగా 13, 14, 15 తేదీల్లో ప్రత్యేక పూజలు, అభిషేకాలు జరుగుతాయని అర్చకులు కొత్తలంక ఈశ్వరరావు చెప్పారు. మంగళవారం తెల్లవారుజామున 3.30 గంటల నుంచి ప్రత్యేక పూజలు నిర్వహించి స్వామివారి దర్శనానికి అనుమతి ఇస్తామన్నారు. మధ్యాహ్నం 2 గంటలకు, సాయంత్రం 5 గంటలకు రుద్రాభిషేకాలు, రాత్రి 8 గంటల నుంచి మహాన్యాస రుద్రాభిషేకాలు జరుగుతా యని చెప్పారు. అయితే రాష్ట్ర రోడ్లు భవనాల శాఖామంత్రి చింతకాయల అయ్యన్నపాత్రుడు ప్రత్యేకమైన స్నానఘట్టాలను ఏర్పాటు చేశారు. అదే విధంగా శివరాత్రి జాగరం రోజున ప్రత్యేక అధ్యాత్మిక కార్యక్రమాలను ఏర్పాటు చేయడంపై పలువురు ఆనందం వ్యక్తం చేస్తున్నారు.

పన్నుల వసూలు వేగవంతం చేయాలి: ఆర్‌జేడీ ఆశాజ్యోతి


మాట్లాడుతున్న ఆర్‌జేడీ ఆశాజ్యోతి

ఎలమంచిలి, న్యూస్‌లీడర్:
ఎలమంచిలి మున్సిపాలిటీలో బకాయిపడ్డ ఇంట "పన్నులకు త్వరితగతిన వసూల చేయాలని మున్సిపల్ రీజినల్ డైరెక్టర్ ఆశాజ్యోతి అన్నారు. సోమవారం ఎలమంచిలి మున్సిపలిటీ కార్యాలయంలో కమిషనర్ వేగి సత్యనారాయణ, సిబ్బందితో ఏర్పాటు చేసిన సమావేశంలో ఆమె మాట్లాడుతూ ఎలమంచిలి మున్సిపాలిటీలో ఇప్పటి వరకు 85శాతం పన్నుల వసూలు అయ్యాయని మిగతా 15శాతం మార్చిలోగా పూర్తి చేయాలన్నారు. ఇప్పటి వరకు బకాయిలున్న వారంతా పెద్ద మొత్తంలో పన్నులు చెల్లించేవారే ఉండిపోయారని వారికి నోటీసులు జారీచేసి పన్నులపై వసూలుపై అధికారులు దృష్టి సారించాలని కోరారు. ఈ ఏడాది నూతన మున్సి పాలిటీల్లో పార్కుల నిర్మాణంపై దృష్టి సారించడం జరు గుతుందన్నారు. మనకి నిధులు తక్కువగా ఉండడంవల్ల ట్యాక్సులపై ఆధారపడి అభివృద్ధి కార్యక్రమాలు చేపట్టాల్సి వస్తుందన్నారు. ఈ విషయంపై అధికారులు దృష్టి సారించి ట్యాక్సులు వసూలుచేసి మున్సిపాలిటీ అభివృద్ధికి సహకరించాలని కోరారు. ఈ సమావేశంలో ఇంజనీర్ సురేష్, ఆర్‌వో పట్నాయక్, శానిటరీ ఇన్‌స్పెక్టర్ పల్లా శ్రీనివాసరావు, సిబ్బంది పాల్గొన్నారు.

ఉచిత కంటి వైద్య శిబిరం

చీడికాడ, న్యూస్‌లీడర్: మండలంలోని స్థానిక తులసీ కల్యాణమండపంలో 150మంది పేదలకు ఉచిత కంటి వైద్య పరీక్షలు నిర్వహించారు. ఆపరేషన్లు అవసరమైన రోగులకు ఇక్కడ నుంచి విశాఖడెయిరీ ఆస్పత్రికి తీసుకువెళ్లి ఉచితంగా చికిత్సలు చేసి మందులను పంపిణీ చేసి చీడికాడకు తీసుకువస్తారు. విశాఖ డెయిరీ వైద్యులు డాక్టర్ రమేష్‌కుమార్, విజయలక్ష్మి, డెయిరీ వైద్యసిబ్బంది పాల్గొన్నారు. స్థానిక విశాఖ డెయిరీ సూపర్‌వైజర్ కె. సత్యనారాయణ, బి.కోటేశ్వరరావు, ఎఎం అప్పారావు, జంకుల భాస్కరరావు ఈ కార్యక్రమంలో పాల్గొన్నారు.

గోవాడ క్రషింగ్‌కు అంతరాయం

చోడవరం, న్యూస్‌లీడర్:
గోవాడ క్రషింగ్‌కు సోమవారం ఉదయం నుంచి మధ్యాహ్నం వరకు క్రషింగ్‌కు అంతరాయం ఏర్పడింది. కేన్ క్యారేజ్‌లో సాంకేతిక లోపం తలెత్తడంతో ఉదయం తొమ్మిది నుంచి మధ్యాహ్నం రెండు గంటల వరకు క్రషింగ్ నిలిచిపోయింది. దీంతో దూర ప్రాంతాల నుంచి వచ్చిన రైతులు, చెరకు లోడుతో వచ్చిన లారీలు, ట్రాక్టర్లు,టీల్లర్లు ఇబ్బందులు పడాల్సి వచ్చింది. ఇప్పటి వరకు రెండు లక్షల 48 వేల 390టన్నులు క్రషింగ్ చేసి రెండు లక్షల 21వేల 509 పంచదారబస్తాలు దిగుబడి చేసి 9.10 రికవరీ నమోదు చేసుకుంది. అలాగే కో జనరేషన్ ద్వారా 70 లక్షల 28వేల 500 యూనిట్లు ఏపీ ట్రాన్స్‌కోకు విద్యుత్‌ను సరఫరా చేసింది. అయితే మధ్యాహ్నం కల్లా క్రషింగ్‌ను పునరుద్ధ రించగలమని కార్మికులు ఆశాభావం వ్యక్తం చేశారు.


చెరకులోడుతో వేచి ఉన్న లారీలు

మహా జాగరణకు సర్వం సిద్ధం

రావికమతం, న్యూస్‌లీడర్
మహాశివరాత్రిని పురస్కరించుకొని మంగళవారం రాత్రి మండలంలో గల కొత్తకోట జెడ్‌పిహెచ్ పాఠశాల ఆవరణలో జరిగే మహాజాగరన కార్యక్రమంలో భక్తులు పాల్గనాలని రాజన్న ఫౌండేషన్ అధిపతి పివిఎస్ఎన్. రాజు తెలిపారు. సోమవారం పత్రికా విలేకర్లతో మాట్లాడిన ఆయన ఉత్తరాంధ్ర జిల్లాల ఆరాధ్యదైవం శ్రీ కళ్యాణ పోతురాజుబాబు ఉత్సవం సందర్భంగా మంగళవారం రాత్రి ఈ కార్యక్రమం వేలాది మంది భక్తులు నడుమ జరుగుతుందన్నారు. ఇలాంటి కార్య క్రమాలు బహిరంగ ప్రదేశాల్లో అరుదుగా జరుగుతా యన్నారు. గ్రామీణ అధ్యాత్మిక భావంతో ఉండాలని ఆయా ప్రాంతాల ప్రాముఖ్యత చాటి చెప్పాల్సిన ముఖ్య ఉద్దేశ్యమన్నారు. మంగళవారం సాయంత్రం 6 గంటల నుంచి తెల్లవారు 4 గంటల వరకు జరిగే ఈ కార్యక్రమం పశ్చిమగోదావరి జిల్లా భీమవరం సోమేశ్వరస్వామి ఆలయ వేద పండితులు బ్రహ్మశ్రీ చేరుకుపల్లి సంతోష్‌కుమార్, వేపా రామకృష్ణశర్మ వార్ల ఆధ్వర్యంలో పలు కార్యక్రమాలు జరుగుతాయన్నారు. అలాగే శ్రీరామకృష్ణానంద గారిచే ఆధ్యాత్మిక ప్రవచ నాలు జరుగుతాయన్నారు. ఈ కార్యక్రమంలో సుమారు 3వేల శివలింగాల ప్రత్యేక పూజలు నిర్వహిస్తామన్నారు. ఈ కార్యక్రమానికి గౌరవ అతిథులుగా నియోజకవర్గ ఎమ్మెల్యే కెఎస్ఎన్ఎస్.రాజు, నర్సీపట్నం ఏఎస్పీ ఆరిఫ్‌హాఫీజ్, కొత్తకోట సిఐ కోటేశ్వరరావు తదితరులు విచ్చేస్తున్నారన్నారు. భక్తులందరూ ఈ మహాజాగరన కార్యక్రమంలో పాల్గొని తరించాలని ఆయన కోరారు.


మాట్లాడుతున్న పివిఎస్ఎన్.రాజు

నూకాంబికను దర్శించుకున్న

తహసీల్దార్ సత్యనారాయణ



అనకాపల్లి టౌన్, న్యూస్‌లీడర్:
ఉత్తరాంధ్ర ఇలవేల్పు శ్రీ నూకాంబిక అమ్మవారిని స్థానిక తహసీల్దార్ సత్యనారాయణ దంపతులు కుటుంబసభ్యుల సమేతంగా సోమవారం ఉదయం దర్శించుకొని ప్రత్యేక పూజలను నిర్వహించారు . ఆలయ అభివృద్ధి కమిటీ సభ్యులు మళ్ల సురేంద్ర తహసీల్దార్ దంపతులను సాదరంగా ఆహ్వానించి దగ్గరుండి పూజలు చేయించి కండువాతో సత్కరించి అమ్మవారి ప్రసాదాన్ని అందజేశారు. తహసీల్దార్ సత్యనారాయణ జన్మదినంతో పాటుగా వివాహ రోజు ఇదే కావడంతో అమ్మవారి ఆశీర్వచనలు తీసుకొని ప్రత్యేక పూజలు నిర్వహించారు. ఈ కార్యక్రమంలో శ్రీకాంత్ పాల్గొన్నారు.

భీశెట్టికి జనసేన అభినందన



విశాఖపట్నం, న్యూస్‌లీడర్:
ఉత్తరాంధ్ర సమస్యలు,విభజన హామీల అమలులో జరిగిన అన్యాయంపై కేంద్రంలోని నాయకులను కలిసి విన్నవించినందుకు గాను లోక్‌సత్తా రాష్ట్ర అధ్యక్షులు భీశెట్టి బాబ్జీని జనసేన నాయకులు త్యాడ రామకృష్ణారావు అభినందించారు. సోమవారం లోక్‌సత్తా జిల్లా కార్యాలయంలో బాబ్జీని కలిసిన ఆయన మాట్లాడుతూ ప్రజా సమస్యలపై ఎప్పటికప్పుడు స్పందిస్తున్నందుకు కృతజ్ఞతలు తెలిపారు. అనంతరం బాబ్జీ మాట్లాడుతూ రాష్ట్రానికి జరిగినఅన్యాయంపై కేంద్రాన్ని నిలదీసి, న్యాయం ఒనగూరే వరకు పోరాటం చేయడంలో మాజీ ఎంపీ ఉండవల్లి అరుణ్ కుమార్, లోక్‌సత్తా అధినేత జయప్రకాస్ నారాయణన్‌ను పవన్ కల్యాణ్ కలుపుకుని వెళ్లడం అభినందనీయమన్నారు. ఈ కార్యక్రమంలో జనసేన ప్రతినిధులు రవిరాజ్, అఖిలాష్, లోక్‌నాథ్ పట్నాయక్, రవితేజ, వెంకటరావు పాల్గొన్నారు.

టైలర్స్‌డే ను ఘనంగా నిర్వహించాలి

అతికినిశెట్టి సత్యనారాయణ

ఎలమంచిలి, న్యూస్‌లీడర్:
ది టైలర్స్ ఇండస్ట్రీయల్ కోపరేటివ్ సొసైటీ లిమిటెడ్ ఆధ్వర్యంలో ఎలమంచిలి మెయిన్‌రోడ్డు పీవీ కాంప్లెక్స్ మేడ మీద సమావేశం జరిగింది. ఈ కార్యక్రమానికి ముఖ్యఅతిథిగా విశాఖజిల్లా ప్రధానకార్యదర్శి అతికినిశెట్టి సత్యనారాయణ మాట్లాడుతూ ఈ నెల 28న ప్రపంచ టైలర్స్ డే కార్యక్రమాన్ని ఘనంగా నిర్వహించనున్నామన్నారు. రాష్ట్ర ప్రభుత్వం ప్రవేశపెడుతున్న ఆదరణ పథకంలో టైలర్స్‌కు ఆధునిక కుట్టుమిషన్‌లు వచ్చే విధంగా కృషి చేయాలన్నారు.సంఘం అధ్యక్షుడు వియ్యపు సత్తిబాబు మాట్లాడుతూ టైలర్స్ అందరూ పొదుపు సంఘాల్లో చేరి ప్రతి నెలా వంద రూపాయల జమ చేయాలన్నారు. స్థానికంగా టైలర్స్‌కు కమ్యూనిటీహోల్ నిర్మించాలని సొసైటీలో మెంబరుగా నమోదు కాని వారు 350 రూపాయలు అందజేసి సభ్యత్వం తీసుకోవాలన్నారు. ఈ కార్యక్రమంలో శేషుబాబు, పి.శివ, కె.భద్రరావు, వి.ఈశ్వరరావు, వై.భద్రరావు, బి.అప్పారావు, జి.గణపతి,సీహెచ్. చిట్టిబాబు, జె.మూర్తి, వి.సత్తిబాబు, పి.వెంకటరమణ తదితరులు పాల్గొన్నారు.